# డేంజర్ లేడీ

## పానుగంటి



ప్రథమ ముద్రణ : జూలై 1995

హక్కులు : రచయితవి

వెల : 12 రూ॥లు

పబ్లిషర్ : వి. పూర్ణచంద్రరావు

ఈ నవలలోని పాత్రలు సన్నివేశాలు అన్నియు
కేవలం కల్పితాలు. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినవి కా

ముద్రణ : ESSAY ART PRINTER
T.Nag
Madras -

# డేంజర్ లేడీ

హడావుడిగా తిరుగుతున్న పౌరులతో రష్‌గా వుంది ఆలీబాబా ఫ్రూట్ మార్కెట్. రకరకాల వాహనాలతో కలర్‌ఫుల్‌గా కనిపిస్తున్నాయి మార్కెట్‌లోని స్టాల్స్. సాయంత్రం కావటం వల్ల జోరుగా సాగుతోంది పళ్ల వ్యాపారం... స్టాల్స్ అన్నీ కస్టమర్స్‌తో కిటకిటలాడుతున్నాయి.

వచ్చీపోయే జనాన్ని గుచ్చి గుచ్చి చూస్తూ మార్కెట్ చివరిలో అబూసలామ్ బీడా బంక్ పక్కన నిలబడి వున్నాడు బుల్లెట్... అంతకుముందే వెలిగించిన సిగరెట్‌ను ఆఖరి దమ్ములాగి అవతలకి విసిరి ఆలస్యం చేయకుండా వెలిగించుకున్నాడు యింకో ఫ్రెష్ సిగరెట్‌ను గట్టిగా దమ్ము లాగి, పొగను గాలిలోకి వదులుతూ అలవాటు ప్రకారం మరోసారి చుట్టూ చూసాడు.

ఫాజిల్ అనబడే ఇంటర్‌పోల్ డిటెక్టివ్ ఒకతన్ని కలుసుకోవాలని వచ్చాడు అతను అక్కడికి. అరగంట నుండీ

అటూ యిటూ కదలకుండా ఆ బీడా బంక్‌నే అంటిపెట్టుకుని వుండి అతనికోసం ఎదురుచూస్తున్నాడు.

సరిగ్గా సాయంత్రం అయిదు గంటలకు అలీబాబా మార్కెట్‌లోని అబూసలామ్ బీడా బంక్ దగ్గర వెయిట్ చేయమనీ, ఫాజిల్ అనే ఇంటర్‌పోల్ డిటెక్టివ్ వచ్చి తనను కలుసుకుంటాడని చెప్పి హడావుడిగా అతన్ని అల్జీర్ పట్టణానికి తరిమేసారు ఇంటర్‌పోల్ డైరెక్టర్.

అనుకున్న సమయానికి ఫాజిల్ రాకపోతే బయలుదేరే ముందే తన సందేహాన్ని ఇంటర్‌పోల్ డైరెక్టర్ ముందు బయటపెట్టాడు బుల్లెట్ - మూటా ముల్లె సర్దుకుని వెంటనే వెనక్కి వచ్చెయ్ అంటారేమోనని ఆశించాడు.

అనవాయితీ ప్రకారం ఆశాభంగమే ఎదురయింది అతనికి.

సుత్తికొట్టుడు మాటలతో నెత్తిన బాధ్యతల్ని పెట్టి ముందుకు తరమటమే తప్ప.... వెనక్కి పిలిపించటం ఎప్పుడూ అలవాటు లేదు వాళ్ళకి. పని పూర్తి జేసేటంత వరకూ పలకరించాలన్న ఆలోచన కూడా వుండదు!

యిప్పుడూ అదే జరిగింది.

రాకపోతే? అన్న ప్రశ్నకు గంభీరమయిన చిరునవ్వులు పెదాల మీదకి తెచ్చుకున్నారు వాళ్ళు.

''డోన్ట్ వర్రీ అబౌట్ దట్! అబూసలామ్ బంక్ దగ్గర అనుకున్న టైంకి అటెండ్ కాకపోతే.... ఆ తరువాత ఎక్కడ



కలుసుకోవాలన్న దానిని గురించిన వివరాలను ఏదోవిధంగా ఫాజిల్ నీకు తెలియజేస్తాడు... ఎంత ఆలస్యం అయినా, ఎన్ని ఆటంకాలు ఎదురయినా నువ్వు తప్పనిసరిగా ఫాజిల్‌ని కలుసుకోవాలి... దట్ ఈజ్ వెరీ ఇంపార్టెంట్!'' అంటూ మరో ప్రశ్నకు అవకాశం యివ్వకుండా సమాధానం చెప్పి చేతులు దులుపుకున్నారు.

''బీడా కావాలా భాయ్ం... స్పెషల్ బీడా యివ్వమంటావా?''

బీడా బంక్‌లో కూర్చున్న వ్యక్తి పలకరించేసరికి ఆలోచనల నుండి బయటపడ్డాడు బుల్లెట్. చిన్నగా నవ్వుతూ బీడా అవసరం లేదన్నట్టు తల అడ్డంగా త్రిప్పి రిస్ట్ వాచ్‌లో టైం చూసుకున్నాడు.

అయిదుగంటల పది నిముషాలు అయింది టైం.

ఫాజిల్ వస్తానన్న టైం దాటి అదనంగా పది నిముషాలయింది.

యిక అతను రానట్టే?

మరి కబురు మాటేమిటి?

ఫాజిల్‌ని మరో చోట కల్సుకోవాలన్న సమాచారాన్ని ఎవరు అందిస్తారు?

అంతరంగాన్ని ఆక్రమించుకుంటున్న అసహనాన్ని బలవంతంగా అవతలకి నెట్టటానికి ప్రయత్నిస్తూ చుట్టూ చూసి అప్రయత్నంగా వులికిపడ్డాడు బుల్లెట్.

కాలుస్తున్న సిగరెట్‌ను అవతలకి విసిరి తన ఉలికిపాటుకి కారణమయిన దృశ్యాన్ని మరింత క్లియర్‌గా చూడాలన్న ఉద్దేశంతో మరో సిగరెట్‌ను పెదాల మధ్య పెట్టుకున్నాడు. అగ్గిపుల్లను గీచి సిగరెట్ వెలిగించుకుంటూ దృష్టిని ముందుకు సారించాడు.

అబూ సలామ్ బీదా బంక్‌కి అభిముఖంగా వందగజాల అవతల వున్నాయి రెండు పళ్ళ దుకాణాలు. ఒక దుకాణం వెనుక నిలబడి వున్నాడు ఎర్రగా, ఎత్తుగా వున్న ఆజానుబాహుడు ఒకతను...

కనురెప్పలు ఆడించటం కూడా మరిచిపోయినట్టు బుల్లెట్ మీదనే కేంద్రీకరించి వున్నాయి అతని చూపులు. బుల్లెట్ తన వైపు చూడటం గమనించి కలవరపడ్డాడు దుకాణం వెనక్కి తప్పుకున్నాడు.

అప్రయత్నంగా గుండుసూదుల్లా పైకి లేచాయి బుల్లెట్ మెడమీద రోమాలు. యిది అని చెప్పటానికి వీలుకాని ఆందోళన అతని అంతరంగాన్ని ఆక్రమించుకుంది. ఆలోచనలు అతని మస్తిష్కాన్ని ఆక్రమించుకుని శరవేగంతో పరుగులు దీయటం ప్రారంభించాయి.

సందేహం లేదు!

అతను తననే వాచ్ చేస్తున్నాడు!

ఎందుకని?



ఫాజిల్ తనను కలుసుకోబోతున్నట్టు అతనికి తెలిసిపోయిందా?

అదే నిజమయితే ఫాజిల్ తనను ఎందుకు కలుసుకోబోతున్నాడో కూడా అతనికి తెలిసివుండాలి?

నో... తను యిక అక్కడ వుండకూడదు... ఆ సమయంలో ఫాజిల్‌ని కలుసుకోవటం అంతమంచిది కాదు అనుకున్నాడు బుల్లెట్.

అనుకుంటూనే... సగం కూడా కాల్చని సిగరెట్‌ను అవతలకి విసిరి నిలుచున్న చోటునుండి పక్కకి గబగబా నాలుగు అడుగులు ముందుకు వేశాడు. అయిదో అడుగు వేయబోతుంగా బుల్‌డోజర్‌లాంటి ఒకతను వచ్చి అతన్ని భుజాన్ని ఢీకొట్టాడు.

అదిరిపోయింది బుల్లెట్ భుజం. వెనక్కి తూలిపోయి నిలద్రొక్కుకుంటూ తలఎత్తి అతనికోసం చూసాడు.

అక్కడ లేదు ఆ వ్యక్తి.

అతని భుజాన్ని ఢీకొట్టిన తరువాత ఆగకుండా ముందుకు వెళ్ళిపోయాడు. రెండు పళ్ళదుకాణాల మధ్య నుండి వేగంగా అడుగులు వేస్తూ కనిపించాడు.

ఒళ్ళు మండిపోయింది బుల్లెట్‌కి.

తిరగబడి తనను ఢీ కొట్టింది చాలక చేసిన తప్పుకు క్షమాపణ చెప్పాలన్న ఇంగిత జ్ఞానం లేని ఆ వ్యక్తిని వెంటనే

ఆపాలని అనిపించింది... ఈ చెంపా ఆ చెంపా వాయించి అక్కడిక్కడే బుద్ధి చెప్పాలని కూడా అనిపించింది.

అనుకున్న దాన్ని బుల్లెట్ ఆచరణలో పెట్టకముందే అదృశ్యం అయ్యాడు ఆ వ్యక్తి. మార్కెట్‌లో తిరుగుతున్న జనం మధ్య కలిసి కనిపించకుండా పోయాడు.

భారంగా నిట్టూర్చాడు బుల్లెట్.

అల్జీర్‌లో అడుగుపెట్టగానే ముందుగా చూసిన ముఖం ఎవరిదో గుర్తుచేసుకోటానికి ప్రయత్నిస్తూ దిమ్మెక్కి పోయినట్టున్న భుజాన్ని చేత్తో అదుముకుంటూ ముందుకు కదిలాడు.

రెండు అడుగులు కూడా వేయకముందే వచ్చింది అతనికి ఒక అనుమానం... దిమ్మెక్కిన భుజం వైపున వున్న షర్టు జేబు బరువెక్కినట్టు అనిపించింది.

అనిపించటమే కాదు - చూసిన మరుక్షణంలో ఎత్తుగా కనిపించింది జేబు.

కనుబొమలు ఆశ్చర్యంగా ముడివేస్తూ జేబులో చేయిపెట్టాడు బుల్లెట్. గట్టిగా తగిలిన వస్తువును వెంటనే బయటకి తీసాడు జేబులోనుండి.

వస్తువుకాదది...!

కాగితం చుట్టబడిన గాజు గోలీలాంటి రాయి.

ఆశ్చర్యాన్ని అదుపు చేసుకుంటూ రాయికి చుట్టిన కాగితాన్ని విప్పాడు బుల్లెట్.



"రాత్రి ఏడున్నర గంటలకి .... రహమత్ బార్ అండ్ రెస్టారెంట్‌లోని రైట్ కార్నర్ టేబుల్ దగ్గర నాకోసం వెయిట్ చేయండి. ఆ టేబుల్ అస్రానీ అనే పేరుతో రిజర్వ్ చేయబడి వుంది!" రెండే రెండు లైన్‌లు నీట్‌గా వ్రాయబడి వున్నాయి ఇంగ్లీషు అక్షరాలు.

క్రింద ఎలాంటి సంతకమూ లేదు.

ఆ కాగితాన్ని ముక్కలు ముక్కలుగా చించి ఆ ముక్కల్ని ఫాంటు జేబులో వేసుకున్నాడు బుల్లెట్. తన భుజాన్ని ఢీ కొట్టిన వ్యక్తి పోలికల్ని గుర్తు చేసుకోటానికి ప్రయత్నిస్తూ వెనుతిరిగి పళ్ళ దుకాణాల వైపు దృష్టి సారించాడు.

అంతకు ముందు అతన్ని వాచ్ చేస్తున్న అజాను బాహుడు యిప్పుడు అక్కడ కనిపించలేదు. అక్కడేకాదు ఆ చుట్టుపక్కల ఎక్కడా కనిపించలేదు.

ఏదో ఆలోచన వచ్చి తనలో తానే నవ్వుకున్నాడు బుల్లెట్.

నీడను కూడా అనుమానించే వృత్తి తనది!

ముక్కూ ముఖం తెలియనివాళ్ళు ఒకటి రెండు సార్లు తనవైపు చూస్తే చాలు... సందేహపడాల్సిన ఉద్యోగం!

ఆ వ్యక్తి తనను వాచ్ చేయటం కాదు... తనే అనవసరంగా అనుమానించాడు... అని తనలో తానే అనుకుంటూ రిస్ట్ వాచ్ చూసుకున్నాడు బుల్లెట్.

అయిదున్నర గంటలయింది టైం.

ఫాజిల్‌ని కలుసుకోవటానికి మరో రెండు గంటల వ్యవధి వుంది.

సిగరెట్ వెలిగించి దమ్ము లాగుతూ నెమ్మదిగా అడుగులు వేస్తూ మార్కెట్ ఏరియాను దాటి మెయిన్ రోడ్ మీదకు వచ్చాడు బుల్లెట్... అటుగా పోతున్న వ్యక్తిని రహమత్ బార్ అడ్రసును గురించి అడిగి తెలుసుకుని... లెఫ్ట్ రైట్ ప్రారంభించాడు.

"ఈ ఎసైన్‌మెంట్‌కి సంబంధించిన వివరాలు ఫాజిల్ ఒక్కడికే తెలుసుగోపీ! అతన్ని కలుసుకోకుండా నువ్వు ఒక్క అడుగు ముందుకు వేయటానికి కూడా వీలు పడదు! తొందరపడి నీ అంతట నువ్వు ఎటువంటి నిర్ణయాలూ తీసుకోవద్దు!"

ఎయిర్‌పోర్ట్‌లో విమానం ఎక్కేముందు రావుగారు చెప్పిన మాటలు ఉన్నట్టుండి గుర్తుకు వచ్చాయి బుల్లెట్‌కి. అప్రయత్నంగా మూడు రోజుల క్రిందట జరిగిన సంఘటనల వైపుకి పరుగులు తీసాయి అతని ఆలోచనలు.

## 2

"స్పీడ్... స్పీడ్... స్పీడ్' సిటీలో ఎక్కడ చూసినా ఈ సినిమాను గురించే మాట్లాడుకుంటున్నారు సిస్టర్! నరాలు తెగిపోయేటంత టెన్షన్ కలుగుతుందని



చెప్పుకుంటూ చూసిన వాళ్ళే మళ్ళీ మళ్ళీ చూస్తున్నారు... మనం మాత్రం ఎందుకు చూడకూడదు...?"

వంట పనిలో వున్న రోజా పక్కన చేరి వసపిట్టలా వసపెట్టడం ప్రారంభించాడు అశోక్. చెప్పిందే పదిసార్లు చెప్పి ఆమెలో ఆసక్తిని రేకెత్తించటంలో సక్సెస్ అయ్యాడు.

"నేను రెడీ... వెళ్ళి ఆ పెద్ద మనిషికి సినిమా చూసే ఉద్దేశం ఉందో లేదో కనుక్కో!" అంది టీ కప్పుల్ని ట్రేలో పట్టుకుంటూ.

ఉలికిపడ్డాడు అశోక్.

ఆమె చెప్పిన పెద్ద మనిషి ఎవరో, ఎలాంటి వాడో, అతనికి బాగా తెలుసు... అతని అవసరాలు, అలవాట్లు ఎటువంటివో కూడా బాగా తెలుసు అతనికి.

ముంచుకు వస్తే దంచి పారేయటం... ఖాళీ దొరికితే ముసుగుతన్ని నిద్రపోవటం తప్ప ముచ్చటగా సినిమా చూడాలన్న ఆలోచన రానే రాదు అతనికి. అతన్ని బలవంతం చేసే ధైర్యం కూడా లేదు అతనికి.

"లాభం లేదు సిస్టర్! యింకో విషయంలో నయితే గురువుగారికి నచ్చచెప్పేవాణ్ని... పట్టినపట్టు వదలకుండా ఒప్పించేవాణ్ని.... ఈ సినిమా విషయాన్ని మాత్రం నువ్వే హేండిల్ చేయాలి! ఏదో ఒకటి చేసి గురువుగార్ని వెంటనే ప్రయాణం కట్టించాలి!" అంటూ తన నిస్సహాయతని వెల్లడించాడు.

చిన్నగా నవ్వుతూ తలపంకించింది రోజా టీ కప్పులు సర్దుకుని ట్రేని పట్టుకుని హాల్లోకి బయలుదేరింది. జీడిపప్పు డబ్బాలోని నాలుగు పలుకుల్ని నోట్లో వేసుకుని నములుతూ తోకలా ఆమె వెంట నడిచాడు అశోక్. హాల్లోకి రాగానే పేపర్‌నం ఒకదాన్ని తీసుకుని బుద్ధిమంతుడిలా కూర్చున్నాడు ఒక కుర్చీలో.

ఆ హాల్లో వున్న కుషన్ సోఫాలో పడుకుని వున్నాడు బుల్లెట్. ఎయిర్ కండిషన్ చల్లదనాన్ని భరించలేనట్టు దుప్పటినొకదాన్ని ముసుగుదన్ని నిద్రపోతున్నాడు.

''గంట అయిదుదాటింది.... వేళకాని వేళ యింకా ఏమిటి ఈ పాడు నిద్ర... లే గోపీ!'' అంది ట్రేని టీపాయ్ మీద వుంచుతూ.

సమాధానం రాలేదు.

కనీసం ఆవగింజంత కదలిక కూడా కదలిక కనిపించలేదు అతనిలో.

ఆమె పిలుపు వినిపించనట్టే కదలకుండా పడుకున్నాడు. ఆమె పిలిచిన తరువాత గాఢ నిద్రలో వున్నట్టు వెంటనే గురక ప్రారంభించాడు.

నడుం మీద చేతులు వుంచుకుని సీరియస్‌గా ముఖం పెట్టింది రోజా.

''నీ దొంగ వేషాలు నా దగ్గర సాగవు! వెళ్ళు మీ ముసలి దెయ్యం ముందు వెయ్యి అటువంటి వేషాలు. మర్యాదగా



లేస్తావా? చన్నీళ్ళు తీసుకొచ్చి కుమ్మరించమంటావా?'' అంటూ సీరియస్‌గా హెచ్చరించింది.

హెచ్చరించటంతో ఆగలేదు ఆమె.

అతనం ముసుగుదన్నిన దుప్పటి విసురుగా లాగిపారేసింది... అక్కడే వున్న జగ్‌లోని ఐస్ వాటర్‌ను అతని ముఖం మీద పోసేందుకు సిద్ధపడింది.

కనురెప్పల చాటునుండి ఆమె చర్యలను గమనిస్తూనే వున్నాడు బుల్లెట్. ఐస్ వాటర్ మీద పడకముందే పెద్దగా ఆవలిస్తూ లేచి కూర్చున్నాడు. బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ రోజాను చూసి చిన్నగా నవ్వేడు.

''బంగారంలాంటి కలను పాడు చేసావు డియర్! మన సిమ్లా విహారాన్ని చిటికలో మాయం చేసావు!'' అన్నాడు.

''సిమ్లా ఏమిటి?....'' అతని పక్కన కూర్చుని టీ కప్పు అందిస్తూ అడిగింది రోజా.

''మనం యిద్దరం సిమ్లా వెళ్లినట్టు కలకన్నాను!'' అన్నాడు బుల్లెట్ టీ కప్పు అందుకుంటూ.

''అదొక్కటే తక్కువ మనకి... సిమ్లా వద్దు కానీ... నన్ను అర్జంటుగా సినిమాకి తీసుకువెళ్ళు!'' అంటూ స్పీడ్ సినిమాను గురించి చెప్పింది రోజా.

టీ త్రాగటం ముగించి కప్పునం టీపాయ్ మీద వుంచుతూ - ''ఎంచక్కా యింట్లో కూర్చుని కబుర్లు చెప్పుకోకుండా సినిమాకి వెళ్ళాలన్న అయిడియాని ఎవరు

యిచ్చారు...?'' అన్నాడు ఎదురుగా కూర్చున్న అశోక్ వైపు చూస్తూ.

అతని చూపులు గమనించనట్లే నటిస్తూ పేపరు ముఖానికి అడ్డుపెట్టుకున్నాడు అశోక్.

''ఎవరిస్తే ఏమిటి? మనం సినిమాకి వెళుతున్నామో, లేదో వెంటనే తేల్చి చెప్పు!'' అంది రోజా.

సిగరెట్ వెలిగించుకున్నాడు బుల్లెట్. గట్టిగా దమ్ములాగి పొగను గాలిలోకి వదులుతూ తలవూపాడు.

''ఆల్‌రైట్! సినిమాకి రావటానికి నాకు అభ్యంతరం లేదు...! ఆ సినిమా టిక్కెట్స్ దొరకటం లేదని విన్నాను...! కుర్రకుంకల్లా దొమ్మిలో దూరి టిక్కెట్లు సంపాదించటం నా వల్ల కాదు!'' అన్నాడు.

అతడు అనటమే ఆలస్యం అన్నట్టు ముఖానికి అడ్డుపెట్టుకున్న పేపర్‌ను అర్జంటుగా అవతలకి విసిరేసాడు అశోక్ - ''డోన్ట్ వర్రీ గురూ! నువ్వు యిబ్బంది పడకూడదని... థియేటర్ మేనేజర్‌ని దబాయించి నేనే సంపాదించాను నాలుగు టిక్కెట్లు!'' అంటూ జేబులోంచి టిక్కెట్లు తీసి రోజా చేతిలో వుంచాడు.

యిక బయలుదేరక తప్పలేదు బుల్లెట్‌కి!

అతను అవును అన్న తరువాత అరక్షణం కూడా ఆలస్యం చేయలేదు రోజా.



టీపాయ్ మీదున్న రిసీవరు తీసి పక్కన పెట్టేసింది... గబగబా డ్రెస్ చేసుకుని పది నిముషాలలో రెడీ అయింది.

తలుపులు లాక్ చేసి ముచ్చటగా ముగ్గురూ కారు ఎక్కబోతున్న సమయంలో ... మోటారు సైకిల్‌ను బయట ఆపి గేటు దాటి లోపలకి వచ్చాడు కిల్లింగ్ సొసైటీ సెక్యూరిటీ కమాండర్ బాలు. చిరునవ్వు నవ్వుతూ బుల్లెట్‌ని విష్ చేసాడు.

''హల్లో బాలూ! మేము ముగ్గురం సినిమాకి వెళుతున్నాం... నువ్వూ రాకూడదూ... కాస్త రిలీఫ్‌గా వుంటుంది!'' అన్నాడు అశోక్ హుషారుగా.

అతనికి సమాధానం చెప్పకుండా బుల్లెట్ ముఖంలోకి యిబ్బందిగా చూసాడు బాలు. అంతదూరం వచ్చిన తరువాత చెప్పటం తప్పదన్నట్టు... ''సారీ గోపీ! బాస్ నిన్ను అర్జంటుగా వెంట బెట్టుకుని రమ్మన్నారు! కిర్లోస్కర్‌గారూ, మరో ఇంటర్‌పోల్ డైరెక్టర్ నీకోసం ఎదురుచూస్తున్నారు!'' అని చెప్పి, రోజా ముఖంలోకి చూసే ధైర్యం లేదన్నట్టు చటుక్కున వెనుదిరిగి పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ బయటకి వెళ్ళిపోయాడు.

బద్దలవటానికి సిద్ధంగా వున్న అగ్నిపర్వతంలా మారిన రోజా ముఖంలోకి చూడటానికి యిబ్బంది పడ్డాడు బుల్లెట్... రాని చిరునవ్వును బలవంతంగా పెదవుల మీదకి తెచ్చుకుంటు ''ఏమయింది డియర్!

యిప్పుడేమయి పోయిందని అలా డీలా పడిపోతున్నావు! బాస్ రమ్మన్నారం. అంతేకదా! యిలా వెళ్ళి అలా వచ్చేస్తాను! నువ్వు, అశోక్ వెళ్ళి థియేటర్ దగ్గర నా కోసం వెయిట్ చేయండి! స్పీడ్... చాలామంచి సినిమా... తప్పకుండా చూడాలి!'' అంటూ ఆమె సమాధానం కోసం ఎదురుచూడకుండా గబగబా వెళ్ళి బాలూ మోటర్ సైకిల్ మీద కూర్చున్నాడు.

అలస్యం చేయకుండా మోటార్ సైకిల్ స్టార్ట్ చేసి ముందుకు పరుగులు దీయించాడు బాలు.

భారంగా నిట్టూర్చాడు అశోక్.

''అనుకున్నాను! నేను అనుకుంటూనే వున్నాను! ఆఖరి క్షణంలో ఆ ముసలాయన సైంధవుడిలా అడ్డుపడతాడని! వినేవాడు చెప్పేవాడికి లోకువ అని దీన్నే అంటారు! - దేనికయినా అదృష్టం వుండాలి! నువ్వేమీ ఫీలయిపోకు సిస్టర్! గురువుగారు రాకపోతే సినిమా ఆగిపోతుందా! ఎంచక్కా మన మిద్దరం వెళ్ళి చూద్దాం!'' అంటూ రోజా వైపు తిరిగి ఉలిక్కిపడ్డాడు.

ఎర్రబడిన కళ్ళతో గుర్రుగా చూసింది రోజా. టిక్కెట్లను ముక్కలు చేసి అవతలకు విసిరి లోపలకి వెళ్ళి పెద్ద శబ్దంతో మూసేసింది తలుపుల్ని.

''యిది మరీ బాగుంది.. మొగుడి మీద కోపం పిల్లల మీద చూపించినట్లు టిక్కెట్లు చింపేయటం దేనికి. నా



ఖాన కొడితే నేనే పోయి సినిమా చూసేవాడిని కదా!'' ంటూ తనలో తానే గొణుక్కున్నాడు అశోక్.

# 3

''మానవజాతిని సమూలంగా తుడిచి పెట్టటానికి ంకణం కట్టుకున్నారు కొందరు దుర్మార్గులు! మాయకుల ప్రాణాలను పొట్టన బెట్టుకోటానికి పెద్ద త్తున ప్రయత్నాలు ప్రారంభించారు! ఆ దుర్మార్గుల టను కట్టించాల్సిన అవసరం మన మీద ఉంది గోపీ! రి ప్రయత్నాలను సమూలంగా సమాధి చేయవలసిన మయం ఆసన్నమయింది!''

నందన్‌రావుగారి గదిలోకి అడుగుపెట్టి ఒక కుర్చీలో ూర్చున్న బుల్లెట్‌ను ఉద్దేశించి ఉపోద్ఘాతంగా అన్నారు రోస్కర్‌గారు.

చిన్నగా తలపంకించాడు బుల్లెట్.

సిగరెట్ వెలిగించుకుని దమ్ములాగుతూ కను చివరల నుండి నందనరావుగారి ముఖంలోకి చూసాడు బుల్లెట్.

అప్పుడే వెలిగించిన సిగార్ పొగను గుప్పు గుప్పుమని లుస్తూ వదులుతున్నారు నందన్‌రావుగారు. ఎదురు ప్రశ్నలు వేయకుండా శ్రద్ధగా వినమన్నట్లు కళ్ళతోనే హెచ్చరించారు.

నోటి నిండా పీల్చుకున్న సిగరెట్ పొగను గా వదులుతూ కుర్చీలో సర్దుకుని కూర్చున్నాడు బు కిర్లోస్కర్‌గారి ముఖంలోకి చూస్తూ ''వివరంగా చెప్ప సార్!'' అన్నాడు.

''అల్జీరియా దేశానికి సంబంధించిన విశేషా గురించి ఈ మధ్య వెలువడిన ఫారిన్ న్యూస్ పేప నువ్వు చదివివుంటావనుకుంటాను గోపీ!'' అన్నా కిర్లోస్కర్ గారు.

అసహనంగా నొసలు చిట్లించాడు బుల్లెట్. అ విషయం చెప్పకుండా తన జ్ఞాపకశక్తిని పరీక్షించే ప్రశ్న వేయటంతో ఎక్కడలేని విసుగు పుట్టుకువచ్చింది.

తన అసహనాన్ని తనలోనే దాచుకుంటూ శరవేగం ఆలోచించటం ప్రారంభించాడు బుల్లెట్.

ఒకటా రెండా?

ప్రతిరోజూ వివిధ దేశాలనుండి ఎన్నో న్యూస్ పేప వెలువడుతుంటాయి. అన్ని దేశాలకు సంబంధించిన ఎ విశేషాలు ప్రచురించబడుతుంటాయి. అల్జీరియా సంబంధించిన విశేషాల్ని గురించి కిర్లోస్కర్‌గా అడుగుతున్నారు?

ఆలోచిస్తూనే నందన్‌రావుగారి ముఖంలోకి చూసా బుల్లెట్.



ఆరిపోయిన సిగార్‌ను అలాగే పుచ్చుకుని గుర్రుగా చూస్తున్నారు నందన్‌రావుగారు ''యూ బ్లడీఫూల్... పేపర్లలో నెలల తరబడి వస్తున్న వార్తలను గురించి అడగటం లేదాయన? పదిహేను రోజుల క్రిందట అల్జీరియాలో అలజడులను సృష్టించిన వార్తలను గురించి చెప్పమంటున్నారు!'' అని విసుక్కున్నట్టు నటిస్తూ అసలు విషయాన్ని గురించి క్లూ అందించారు.

వెంటనే గుర్తు వచ్చేసింది బుల్లెట్‌కి.

అల్జీరియా దేశంలోకి పెద్ద ఎత్తున విడుదల అవుతున్నట్టున్నాయి డూప్లికేట్ మెడిసిన్స్. రోగులకు స్వస్థత చేకూర్చటానికి బదులు కొత్త కొత్త రోగాలను సృష్టిస్తూ ప్రాణాలను హరించి వేస్తున్నాయి. గడిచిన రెండు నెలలల్లోనూ సుమారు పాతికవేలమంది రోగులు డూప్లికేట్ మందుల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఎలాంటి అనారోగ్యం దాపురించినా హాస్పిటల్స్‌కి వెళ్ళటానికి, షాపుల్లో మందులు కొని ఉపయోగించటానికి విపరీతంగా భయపడుతున్నారు ప్రజలు.

బుల్లెట్ చెప్పింది వింటూనే చిరునవ్వు ప్రత్యక్షం అయింది కిర్లోస్కర్‌గారి పెదవుల మీద.

''యూ ఆర్ కరెక్ట్ గోపీ! ప్రస్తుతం చాలా భయంకర మయిన పరిస్థితిని ఎదుర్కొంటోంది అల్జీరియా ప్రభుత్వం! తమ ప్రభుత్వాన్ని నవ్వులపాలు చేసి ప్రజలలో

విష్యాన్ని రేకెత్తించటానికి ఎవరో కుట్రపన్నుతున్నారని వాపోతున్నారు అల్జీరియా ప్రభుత్వాధికారులు. ఆ కుట్రను భగ్నం చేయటానికీ... దేశద్రోహులను పట్టుపెట్టటానికి దేశం అంతటా వున్న కెమికల్ ఫ్యాక్టరీల మీద హఠాత్తుగా దాడులు నిర్వహించి.... ప్రతి అంగుళాన్ని చెక్ చేసి వదిలారు! కానీ ఎలాంటి ప్రయోజనం లభించలేదు వారికి. వివిధ మందులు తయారీకి లైసెన్స్‌లు పొందిన కెమికల్ ఫ్యాక్టరీలు తయారయ్యే డూప్లికేట్ మెడిసన్స్‌లో ఎటువంటి కల్తీ జరగటం లేదని, ఆయా ఫార్ములాలలను అనుసరించి అవి పెర్‌ఫెక్ట్‌గా చేయబడుతున్నాయని తేలింది...

అయినా డూప్లికేట్ మందులు మార్కెట్‌లోకి విడుదల కావటం మానలేదు. ఎందుకంటే..? షాపులలో లభించే ప్రతిచిన్న టాబ్లెట్‌ను పరీక్షించేందుకు వీలు పడదు... కనుక యివి తయారు చేయబడుతున్న స్థావరాన్ని నాశనం చెయ్యటం ఒక్కటే ఏకైక మార్గం.

ఈ విషయంలో అల్జీరియా ప్రభుత్వం అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని... ఫాజిల్ అనబడే మన డిటెక్టివ్ ఒకతన్ని అల్జీర్ పట్టణానికి పంపించారు మన డైరెక్టర్‌లు. పంపించిన పది రోజులకి ఫాజిల్ నుండి ఇంటర్‌పోల్ హెడ్ క్వార్టర్స్‌కి ఒక మెసేజ్ అందింది... శత్రువులకు సంబంధించిన కొన్ని ముఖ్యమయిన వివరాలనూ, రహస్యాలనూ తను తెలుసుకున్నాననీ... శత్రువులు తన కదలికలను పసిగట్టి తన వెంటపడి తరుముతున్నారనీ, అర్జంటుగా



సమర్థుడయిన మరో ఏజెంట్‌ను తనకు సహాయంగా పంపమనీ ఆ మెసేజ్‌లో ఫాజిల్ తెలియ జేశాడు.

ఎంతో సమర్థుడిగా పేరు పొందిన ఫాజిల్‌లాంటి వాడే సహాయాన్ని కోరుతున్నాడంటే... శత్రువులు చాలా భయంకరమయిన వాళ్ళని అంచనా వేయకతప్పు లేదు గోపీ! ఈ పరిస్థితులలో మరోక ఏజెంట్‌ను పంపి ప్రయోగాలు చేయటం మాకు ఎవరికీ యిష్టం లేదు! అందుకని బాగా ఆలోచించి నిన్ను అల్జీర్ పట్టణానికి పంపించాలని నిర్ణయించాం!'' అంటూ అల్జీర్ పట్టణంలో అతను ఫాజిల్‌ను కలుసుకోవాల్సిన ప్రదేశాన్ని, టైమ్‌ను వివరంగా తెలియజేశారు.

ఆ తరువాత మరికొద్ది నిముషాల పాటు ఆ విషయాల్ని గురించి మాట్లాడి అంతటితో తన బాధ్యత తీరిపోయినట్లు వెళ్ళిపోయారు.

కిర్లోస్కర్ గారు వెళ్ళిన తరువాత నందన్‌రావుగారు అసలు విషయం బయటపెట్టారు.

''ఈ వ్యవహారంలో కలగజేసుకుని తగిన సహాయాన్ని అందజేయాల్సిందని అల్జీర్ ఆరోగ్యశాఖా మంత్రీ, హోం మినిస్టర్‌గార్లు మన ప్రధానమంత్రిని పర్సనల్‌గా రిక్వెస్ట్ చేసారు గోపీ! ప్రధాని, నన్నూ హోం మినిస్టర్‌గార్ని పిలిపించి మాట్లాడారు! అప్పటికే ఫాజిల్‌ని ఇంటర్‌పోల్ రంగంలోకి దించినట్లు తెలిసింది నాకు. అందుకే... బాగా

ఆలోచించి నిన్ను పంపే ఏర్పాట్లు చేస్తానని ప్రధానిని కొంచెం వ్యవధి అడిగాను! యిప్పుడు కిర్లోస్కర్‌గారు పర్సనల్‌గా వచ్చారు కాబట్టి... నిన్ను అల్జీర్ పంపటానికి నిర్ణయించాను!'' అన్నారు.

''ఒ.కె. సర్! నేను ఎప్పుడు బయలుదేరాలి?'' పూర్తిగా కాలిన సిగరెట్‌ను యాష్‌ట్రేలో వేస్తూ అడిగాడు బుల్లెట్.

''నీ ప్రయాణానికి అవసరం అయిన ఏర్పాట్లన్నీ ఎప్పుడో పూర్తి చేయబడ్డాయి. పద... నేను కూడా ఎయిర్‌పోర్ట్‌కి వస్తాను!'' అంటూ లేచారు నందన్‌రావుగారు.

చిన్నగా నిట్టూరుస్తూ లేచి, ఆయనతో పాటుగా ఆ గదిలోంచి బయటకి నడిచాడు బుల్లెట్.

# 4

''గుడ్డిదానిని సాబ్! కంటి చూపుకు నోచుకోని దీనురాల్ని! దయచేసి రోడ్ దాటించి పుణ్యం కట్టుకోండి సాబ్! సహాయం చేసే అల్లా మిమ్మల్ని చల్లగా చూస్తాడు!''

ఆలోచనల నుండి బయటపడుతూ ఒక సందులోంచి అప్పుడే మెయిన్ రోడ్ మీదకి అడుగుపెట్టాడు బుల్లెట్. అటూ యిటూ చూసి రహమత్ బార్ అండ్ రెస్టారెంట్ దిశగా బయలుదేరబోతుండగా వున్నట్టుండి అతని ముందు



త్యక్షం అయింది అంధురాలయిన ఒక యువతి. అతనిని ిరిచూపవమంటూ దీనాతి దీనంగా వేడుకోవటం ారంభించింది.

యిరవై అయిదేళ్ళ వయసు వుంటుంది ఆ యువతికి. నలపురంగు చూపే అద్దాలు ధరించి వుంది. పల్చటి ్‌ను కప్పుకుని మెడ చుట్టు చుట్టుకుంది.

జాలితో నిండిపోయింది బుల్లెట్ అంతరంగం... కళ్ళు దరగొట్టే ఆ అరబ్బీ అందగత్తెను అంధురాలిని ిసినందుకు దేవుడి మీద కోపం వచ్చింది.

''ప్లీజ్ సాబ్.. ఎవరయినా రోడ్ దాటించండి సాబ్!'' తులతో తడుముకుంటూ మెల్లగా అడుగులు వేస్తూ స్లిప్ ియినట్టు ముందుకు తూలిపోయింది.

ఎదురుగా వున్నాడు బుల్లెట్... తూలిపోతున్న ఆ యువతి క్రిందపడకుండా పట్టుకున్నాడు.

''మన్నించండి సాబ్! కళ్ళు లేని దీనురాలిని నేను! ిరోలా అనుకోకండి!'' అంది.

''ఇట్సాల్‌రైట్ బేబీ! తెలిసి తప్పులు చేసేవాళ్ళు ాలామంది వున్నారు ఈ లోకంలో... తెలియక చేసిన ప్పుకు క్షమాపణ చెప్పనవసరం లేదు...! యింతకూ ువ్వు ఎక్కడికి వెళ్ళాలి!'' అన్నాడు చేతిని పుచ్చుకుంటూ.

సహాయం లభించిందన్న సంతోషంతో చిరునవ్వు ప్రత్యక్షం అయింది ఆమె పెదవుల మీద -

''సాబ్...! జలాల్‌భాయ్ బేకరీ యిక్కడకి దగ్గర
వుంది కదూ!'' ఆ యువతి అడిగింది.

ఆమె అడిగిన మరుక్షణం లోనే చుట్టూ చూసి
బుల్లెట్.

అతనున్న చోటుకి వందగజాల దూరంలో రో
అవతలిపక్కనున్న జలాల్ బేకరీ అతని దృ
ఆకర్షించింది.

''ఆ.... యిక్కడే వుంది జలాల్ బేకరీ..! న
అక్కడికి వెళ్ళాలా?'' అన్నాడు బుల్లెట్.

''అక్కడకాదు సాబ్! ఆ పక్కన పది అడు
దూరంలో వున్న సందులోంచి అవతలకి వెళితే వస్తు
వా యిల్లు... నన్ను సందుదగ్గరకి తీసుకుపో
వదిలిపెడితే చాలు!'' అంది ఆ యువతి.

ఆమె చెప్పిందాంట్లో అబద్ధం లేదు.

జలాల్ బేకరీకి పది అడుగుల దూరంలో వుంది
సందు.

చిన్నగా తలపంకిస్తూ రిస్ట్‌వాచ్ చూసుకున్నా
బుల్లెట్.

టైం ఆరుగంటల యిరవై అయిదు నిముషాలయి
చీకట్లు చిక్కగా అల్జీర్ పట్టణం మీద పరుచు కుం
న్నాయి. రోడ్ల మీద జనసంచారం ఎక్కువ అయిం



రోడ్ కిరువైపులా వున్న రకరకాల షాపులు రంగు రంగుల విద్యుత్ దీపాలంకరణతో మిలమిల మెరిసిపోతున్నాయి.

''కమాన్ బేబీ! నిన్ను ఆ సందు దగ్గర వదిలిపెడతాను పద!'' అంటూ ఆమె చేయి పుచ్చుకుని మెల్లగా ముందుకు కదిలాడు బుల్లెట్.... తడుముకుంటూ అతని వెంట నడిచింది ఆ యువతి.

అటూ యిటూ పరుగులు దీస్తున్న వాహనాలను తప్పించుకుంటూ ఆమెను రోడ్ దాటించాడు బుల్లెట్. శ్రమ అనుకోకుండా తీసుకుపోయి ఆమె చెప్పిన సందు మొదలుకి చేర్చాడు.

''నువ్వు చెప్పిన చోటు వచ్చేసింది బేబీ! జాగ్రత్తగా ఇల్లు చేరుకో!'' అన్నాడు బుల్లెట్.

యింకా పూర్తి కాలేదు అతను అనటం.

ఉన్నట్టుండి గొంతు చించుకుని అరవటం ప్రారంభించింది ఆ యువతి.

''రక్షించడం! కాపాడండి! ఈ దుర్మార్గుడు నన్ను బలాత్కారిస్తున్నాడు... బచావ్.. ముఝే బచావ్'' అంటూ అతను చూస్తుండగానే దుస్తులను పర్రున చింపుకుంది.

ఈడ్చి ముఖం మీద గుద్దినట్టు అదిరిపడ్డాడు బుల్లెట్....

అంతుపట్టని ఆమె అరుపులు వింటూ కొద్ది క్షణాల పాటు కన్‌ఫ్యూజన్‌లో పడిపోయాడు.

ఆందోళనగా పరుగులు దీయటం ప్రారంభించాయి అతని ఆలోచనలు.

ఆమె అందురాలు కాదని అర్థం అయింది అతనికి... తనను చిక్కుల్లో పెట్టడానికి ఆమె వేసిన టక్కరి ఎత్తని తెలిసిపోయింది.

యింతకూ ఎవరామె?

తనను అనవసరం అయిన ఇబ్బందులలో యిరికించటం వల్ల ఆమెకు వచ్చే లాభం ఏమిటి?

ఆ ప్రశ్నలకి సమాధానాన్ని గురించి ఆలోచించే అవకాశాన్ని గానీ, వ్యవధిని గానీ అతనికి యివ్వలేదా యువతి.

తన అరుపులుతో ఆరున్నొక్క రాగాలను మేళవించి రోడ్ మీద తిరుగుతున్న పౌరులను ఆకర్షించింది. నిజంగానే కొంపలు మునిగిపోతున్నాయేమో అన్నంత పకడ్బందీగా తన నటనా చాతుర్యాన్ని ప్రదర్శించింది.

యిక తను అక్కడ వుండటం మంచిది కాదని గ్రహించాడు బుల్లెట్... పౌరుల దృష్టిలో పడకముందే పరుగు అందుకోవటమే శ్రేయస్కరం అనుకుంటూ దివ్వున వెనుదిరిగాడు.

నో ఛాన్స్!

జరగవలసిన ఆలస్యం అప్పటికే జరిగిపోయింది.



ఆమె అరుపుల్ని విన్న పౌరులు అప్పటికే గుంపు కట్టేసారు అతని చుట్టూ. ఉరిమిచూస్తూ బుల్లెట్ ముఖం మీద బలంగా చరిచి క్రింద పడగొట్టేసాడు లావుగా బలంగా వున్న ఒక పౌరుడు.

అదిరిపోయింది బుల్లెట్ ముఖం. క్రిందపడిన మరుక్షణం కలుక్కుమంది నడుము.

"ఏం జరిగింది బహెన్! ఈ దుర్మార్గుడు నిన్నేం చేశాడు?" అని అడిగాడు ఆమెను ఒక పౌరుడు.

అతను అడుగుతుండగానే బావురుమంది ఆ యువతి... వెక్కిళ్ళు పెడుతూనే లేనిపోనివి కల్పించి చెప్పి తన మీద అత్యాచారం జరగబోయిందన్న నమ్మకాన్ని కలిగించింది వారికి.

విన్నవెంటనే ఆవేశంతో ఊగిపోయారు పౌరులు. అబలను ఆదుకోటానికే అవతరించిన వీరాధివీరుల్లా పిడికిళ్ళు బిగించి బుల్లెట్‌ను కమ్ముకున్నారు.

"వన్ మినిట్ బ్రదర్! జస్ట్ వన్ మినిట్! నేను చెప్పేది వినండి!" అంటూ వాళ్ళని వారించాలనుకున్నాడు బుల్లెట్. ఆ తరువాత వాళ్ళని మాటలలో పెట్టి అవకాశం చిక్కగానే అవతలికి జారుకోవాలనుకున్నాడు.

అట్టర్ ఫ్లాప్ అయింది అతని ఆలోచన.

బుల్లెట్ నోరు తెరిచిన మరుక్షణంలో అసభ్యకరమయిన అరబ్బీ పదజాలంతో అదేపనిగా అతన్ని

నిందించటం ప్రారంభించారు పౌరులు. అర నిము
కూడా అగడం యిష్టం లేనట్టు పిడికిళ్ళతో అతని శరీ
మీద యిష్టం వచ్చినట్టు కొట్టడం ప్రారంభించారు.

నాలుగు దెబ్బలు ఒంటి మీద పడేవరకు ఓపికపట్టా
బుల్లెట్. ఆ తరువాత ఓర్చుకోవటం తన వల్లకాదన్న
సడెన్‌గా ఎదురుతిరిగాడు.

అటువంటి సిట్యుయేషన్‌లో జనం ప్రదర్శిం
ఆగ్రహావేశాలను గురించి అతనికి బాగా తెలుసు!

మెత్తగా వున్నంతసేపు మొత్తుతూనే వుంటారు వాళ్
ఎదురుతిరిగిన మరుక్షణంలో వెనక్కి తిరిగి చూడకుం
పారిపోతారు.

అదే జరిగింది అక్కడ.

బుల్లెట్ గుద్దిన పిడిగుద్దుకు వెర్రిగా అరుస్తూ వెల్లకి
పడిపోయాడు ఒక పౌరుడు. అతడు తన్నిన తన్నుకు
అవతల పడి విలవిలలాడిపోయాడు మరో పౌరుడు.

మరో యిద్దర్ని పడగొడితే చాలు... డిస్ప
అయిపోయేవారు పౌరులు. ఆపద్బాంధవుడి పోజు
పక్కనపెట్టి అవతలకి పరుగుదీస్తారు...

బుల్లెట్ మరో యిద్దర్ని దెబ్బ తీయగలిగి వుం
నిజంగా అలాగే జరిగేది.

కానీ అదృష్టం మరోసారి అతన్ని వెక్కిరించింది.



మరో యిద్దర్ని పడగొట్టాలన్న ప్రయత్నం ప్రారంభం
కముందే ఎవరో చెప్పి పంపినట్టు వేగంగా వచ్చి అక్కడ
గింది ఒక పోలీస్ వేన్. చెదిరిపోతున్న పౌరులకు
త్సాహాన్ని కలిగించింది.

ఆగిన పోలీసు జీపులోంచి హడావుడిగా క్రిందకి
దూకాడు నలుగురు కానిస్టేబుల్స్‌తో పాటు ఒక అరబ్బీ
ఇన్‌స్పెక్టర్.

"ఎవడ్రా అది? రోడ్ మీద ఆడ పిల్లను అల్లరి చేస్తున్న
బద్మాష్ ఎవరు?" అని అడుగుతూ ముందుకు వచ్చాడు.

ఆలస్యం చేయకుండా బుల్లెట్‌ను చూపించారు పౌరు
లు... కల్లబొల్లి ఏడుపులు ఏడుస్తూ అతని మీద వేసిన
నిందనే ఆ ఇన్‌స్పెక్టర్ ఎదుట రిపీట్ చేసింది ఆ యువతి.

గంభీరంగా తలపంకిస్తూ బుల్లెట్ ముఖంలోకి
చూసాడు ఆ ఇన్‌స్పెక్టర్.

ఝల్లుమంది బుల్లెట్ శరీరం... అరబ్బీ వస్తాదులా
వున్న ఆ ఇన్‌స్పెక్టర్ పర్సనాలిటీనే గమనిస్తూనే వేగంగా
కొట్టుకోవటం ప్రారంభించింది.

అరబ్ కంట్రీస్‌కి సంబంధించిన చట్టాలు చాలా
దారుణంగా వుంటాయి.

దొంగతనం చేసిన వాళ్ళ హస్తాలు నరకటం,
వ్యభిచారులను రాళ్ళతో కొట్టించటం వాళ్ళు విధించే
శిక్షలలో కొన్ని...

తన మీద వేయబడిన నిందకు ఎలాంటి శి
విధించబడుతుందో బుల్లెట్‌కి తెలియదు. తెలుసుకోవాల
కోరిక కూడా లేదు.

అతనికి తెలిసిందీ, అతను ఆలోచిస్తున్నది ఒకటే.

వెంటనే ఏదో ఒకటి చేయాలి! పొజిషన్ ఛంద
మయిన స్టేజ్‌కి చేరకముందే అక్కడ్నుంచి అవతల
వెళ్ళిపోవాలి.

శరవేగంతో పరుగులు దీస్తున్నాయి అతని మస్తిష్కం
ఆలోచనలు.

# 5

''ఫట్ ... ఫట్...!'' మని శబ్దం చేస్తూ బుల్లె
భుజాన్ని బలంగా తాకింది ఆ యిన్స్‌పెక్టర్ చేతిలోని లా

జివ్వుమన్నాయి బుల్లెట్ నరాలు. భుజపుటెముక
విరిగిపోయినంత బాధ శరీరాన్ని ఆక్రమించుకుంటుంద
చెల్లాచెదరయిపోయాయి అతని ఆలోచనలు.

అదిరిపోయిన భుజాన్ని అరచేత్తో రుద్దుకుంటూ
యిన్స్‌పెక్టర్ ముఖంలోకి అమాయకంగా చూసాడు బుల్లె
అతన్ని కన్విన్స్ చేస్తూ ఏదో చెప్పాలనుకున్నాడు.

చెప్పే అవకాశాన్ని యివ్వలేదు ఆ యిన్స్‌పెక్టర్.

''యూ బ్లడీ యిడియట్! పబ్లిక్ ప్లేస్‌లో ఆడ
మీద అత్యాచారాన్ని తలపెడతావా?... అడ్డువచ్చిన పౌరు



మీద చేయి చేసుకుని గుండాయిజాన్ని ప్రదర్శిస్తావా?''
అంటూ లాఠీతో మరోసారి కొట్టాడు అతని భుజం మీద
బలంగా.

''చచ్చాను బాబోయ్!'' అంటూ నేల మీద చతికిల
బడియాడు బుల్లెట్.

''యిక్కడ కాదు! లాకప్‌లో వుంటుంది నీ చావు!
మక్కెలు విరగదీస్తే అప్పుడు తెలిసి వస్తుంది చేసిన తప్పు!
లే... లేచి... నిలబడు!'' అంటూ అతని షర్టు కాలరు
పుచ్చుకుని పైకి లేవనెత్తటానికి ప్రయత్నించాడు ఆ
యిన్స్‌పెక్టర్.

లాకప్ మాట వినగానే ఎండుకుపోయింది బుల్లెట్
గొంతు. అరెస్ట్ కావటం అంటూ జరిగితే ఆ తరువాత
జరిగే పరిణామాలను వూహించుకునే సరికి
మూర్ఛవచ్చినంత పనయింది అతనికి.

మూర్ఛ!?

మూర్ఛ వచ్చినంత పనయిందా?!

అలా అనుకుంటూనే నేల మీదకి జారిపోయాడు
బుల్లెట్. కాళ్ళు చేతులూ ఆడిస్తూ మూర్ఛ రోగిలాగా
కొట్టుకోవటం ప్రారంభించాడు.

ఉలికిపడ్డాడు ఆ యిన్స్‌పెక్టర్.

''మైగాడ్! యితనికి మూర్ఛ రోగం వున్నట్టుంది!
వెళ్ళండి! అందరూ దూరంగా వెళ్ళండి!'' అంటూ

జనాన్ని హెచ్చరించి నీళ్ళు తెమ్మని కానిస్టేబుల్స్‌కి సైగ చేశాడు.

అంతటితో ఆగలేదు ఆ యిన్‌స్పెక్టర్.

బెల్టుకు తగిలించుకున్న హాండ్ కప్స్‌ను తీసి బిగుసుకుపోతున్న బుల్లెట్ పిడికిలి బలవంతంగా విప్పి చేతిలో వుంచాడు.

కనురెప్పల చాటు నుండి అంతా గమనిస్తూనే వున్నాడు.

పౌరులు దూరంగా జరిగి నిలబడటం, కానిస్టేబుల్స్ నీళ్ళ కోసం పరుగులు తీయటం అంతా కనిపిస్తూనే వుంది అతనికి.

ప్రస్తుతం ఆ యిన్‌స్పెక్టర్ ఒక్కడే అతని ముందున్నాడు.

అంతకంటే మరో అవకాశం రాదు. వచ్చిన అవకాశాన్ని వదులుకోకూడదు.

అలా అనుకుంటూనే ఉన్నట్టుండి మెరుపులా కదిలాడు బుల్లెట్. చేతిలో వున్న హాండ్ కప్స్‌తో ఆ యిన్‌స్పెక్టర్ ముఖం మీద బలంగా బాది ముడిచి వదిలిన స్ప్రింగ్‌లా లేచి నిలుచున్నాడు.

''చచ్చాను బాబోయ్!'' అంటూ గొంతు చించుకుని అరిచాడు ఆ యిన్‌స్పెక్టర్.



రెండు చేతులతో ముఖాన్ని కప్పుకుని వెనక్కి విరుచుకు పడిపోయాడు.

అతని చావు బ్రతుకుల గురించి ఆవగింజంత కూడా ఆలోచించలేదు బుల్లెట్. అతడి అరుపుల్ని గురించి కొంచెం కూడా పట్టించుకోలేదు.

యిన్‌స్పెక్టర్ ముఖం మీద కొట్టిన మరుక్షణంలోనే పక్కకి తిరిగి పరుగు అందుకున్నాడు. ఎక్కుపెట్టిన బాణంలా ఆ సందులో నుండి అవతలకి దూసుకు పోయాడు.

ఊహించని విధంగా అమితవేగంతో జరిగిపోయింది ఆ సంఘటన.

బిత్తరపోయారు పౌరులు.

అందరికంటే ముందుగా తేరుకున్నాడు దెబ్బతిని పడిపోయిన యిన్‌స్పెక్టర్.

తేరుకుంటూనే ''పట్టుకోండి! ఆ బద్మాష్‌ని పట్టుకోండి! కాచ్ హిమ్!'' అంటూ గొంతు చించుకుని అరవటం ప్రారంభించాడు.

నీళ్ళకోసం వెళ్ళిన కానిస్టేబుల్స్ అప్పుడే తిరిగి వస్తున్నారు. యిన్‌స్పెక్టర్ అరుపులు వింటూనే సందులోకి జొరబడి ముందుకు పరుగుదీసారు. ఆలస్యం చేయకుండా వాళ్ళని అనుసరించారు పౌరులు.

''యిడియట్! రోగ్... బద్మాష్! నా మీ
చేయిచేసుకుంటాడా? వాడి అంతు చూస్తాను. రేప కే
ఎటెంప్టటు వర్డర్ కేసుకూడా బనాయించేస్తా
అర్జంటుగా కంప్లయింట్ వ్రాసి యివ్వు అమ్మాయ్
అంటూ లేచి ఆ యువతి వేపు తిరిగాడు ఆ యిన్స్పె

కనిపించటానికీ, కంప్లయింట్ వ్రాసి యివ్వట
అక్కడ వుంటే గదా ఆ యువతి. యిన్స్పెక్టర్ దెబ్బ
పడిపోయిన మరుక్షణంలో వెనుదిరిగింది. చడీ చప్పు
కాకుండా ఆ ప్రదేశం నుండి నిష్క్రమించింది.

బుల్లెట్‌ను పట్టిబంధించాలని పట్టుదలగా ఆ సంద
నుండి ముందుకుపోయిన కానిస్టేబుల్స్‌కీ అదే పరి
ఎదురయింది.

గొంతులు పగిలిపోయేలా అరుస్తూ ఆ సందు చి
చేరుకునే సరికి వారికంటికి కనిపించకుండా పోయ
బుల్లెట్.

చేసేది లేక ఎవరి దారిన వాళ్ళు వెళ్ళిపోయ
పౌరులు. కాళ్ళీడ్చుకుంటూ వెనుదిరగారు కానిస్టేబుల్

అక్కడ మొదలుపెట్టిన పరుగు అరగంట తర
ఆపాడు బుల్లెట్. ఎగదన్నుకు వస్తున్న ఆయాస
అదిమిపెట్టుకుంటూ చుట్టూ చూసాడు.

ఫ్రూట్స్ మార్కెట్‌లో ఎంక్వయిరీ చేసిన ఎ
ప్రకారం అక్కడికి దగ్గరలోనే వుంది రహమత్ బార్



రెస్టారెంట్. ఆ రోడ్ చివరికి విడిపోయి రెండు మలుపులు తిరిగితే కనిపిస్తుంది.

తెలియకుండా పరుగుదీసినా సరయిన చోటుకి వచ్చి చేరినందుకు సంతోషించాడు బుల్లెట్. సిగరెట్ వెలిగించుకుని దమ్ము లాగుతూ రహమత్ బార్ వైపు అడుగులు వేయటం ప్రారంభించాడు.

# 6

'రహమత్ బార్ అండ్ రెస్టారెంట్!'

రంగురంగుల విద్యుద్దీపాల కాంతులతో మిలమిల మెరిసిపోతున్నది బార్ ముందు భాగం... బార్ హోల్లో సందడిగా వుంది. విశాలమయిన ఆ హోలులో డిమ్‌లైట్స్ వెలుగుతున్నాయి.

దూరం దూరంగా వేయబడిన టేబుల్స్ ముందు కూర్చుని కుషీగా నిషాలో మునిగి తేలుతున్నారు కష్టమర్స్. స్వర్గం కళ్ళముందే వుందన్నట్టు ఫీలవుతున్నారు.

సరిగ్గా ఏడుగంటల యిరవై నిముషాలు అవుతుండగా బార్‌లోకి అడుగుపెట్టాడు బుల్లెట్. విశాలమయిన బార్ హోల్లో రైట్ కార్నర్‌లో వున్న టేబుల్ ముందు కూర్చున్నాడు.

వెంటనే అతని ముందు ప్రత్యక్షం అయ్యాడు ఒక బేరర్.

సిగరెట్ వెలిగించుకుని దమ్ము లాగుతూ దమ్ము అ
చేసాడు బుల్లెట్. నోటి నిండుగా పీల్చుకున్న పొగ
గాలిలోకి వదులుతూ ఎంట్రన్స్ వైపు కన్నువేసి వుంచా

సరిగ్గా ఏడుగంటల ముప్ఫై నిముషాలు అవుతుం
ఎంట్రన్స్‌లో ప్రత్యక్షం అయ్యాడు, ఎర్రగా పొడుగ్గా వు
ఒక వ్యక్తి. ఒక్క క్షణం ఎంట్రన్స్‌లో నిలబడి చుట్
చూసాడు రెండు నిముషాల పాటు.

ఆ తరువాత సూటిగా అడుగులు వేస్తూ వ
బుల్లెట్‌కి ఎదురుగా వున్న కుర్చీలో కూర్చున్నాడు.

"ఇక్కడ కల్తీ లేని మందు దొరుకుతుందని తె
కడుపునిండా తాగాలని వచ్చాను సార్! తీరా చూ
సరుకంతా డూప్లికేట్ సరుకులా కనిపిస్తోంది!" సూటి
బుల్లెట్ ముఖంలోకి చూస్తూ మెల్లగా అన్నాడు ఆ వ్యక్తి

చిన్నగా నవ్వాడు బుల్లెట్.

"ప్రాణాలు నిలబెట్టే మందులే కల్తీ జరుగుతున్నా
యిక ఆరోగ్యానికి అపాయకరమయిన ఈ మందులో
జరగటంలో ఆశ్చర్యమేముంది?" అన్నాడు.

ఇంటర్‌పోల్ ఏజెంట్‌లు ఒకరినొకరు కలు
కున్నప్పుడు... గుర్తించుకోవటానికి గాను సందర్భా
సారంగా ఉపయోగించుకునే కోడ్ వర్డ్స్ అవి. ఆ కో
వర్డ్స్‌ను అర్థం చేసుకోవటం దానికి అతికేట్టు సమాధా
చెప్పటం ఇంటర్‌పోల్ ఏజెంట్స్‌కి మాత్రమే సాధ్యం.



తను ఉపయోగించిన మాటలకు సరయిన
మాధానం లభించటంతో చిరునవ్వు ప్రత్యక్షం అయింది
వ్యక్తి పెదవుల మీద.

"గ్లాడ్ టు మీట్ యూ మిస్టర్ గోపీ! అయాం ఫాజిల్
... నీ గురించి విన్నాను! నీతో కలిసి పని చేయాలని
ంతో కాలంగా ఆశగా ఎదురుచూస్తున్నాను. నౌ అయాం
రీ లక్కీ!" అంటూ చేతిని ముందుకు సాచాడు.

అతని చేయి అందుకుని కరచాలనం చేసాడు బుల్లెట్.
బేరర్‌ని పిలిచి విస్కీ ఆర్డరు చేసాడు అతనికోసం.

రెండు నిముషాలపాటు మౌనంగా వున్నారు యిద్దరూ.

బేరర్ తెచ్చిన విస్కీ గ్లాసును అందుకుని కొద్దికొద్దిగా
ప్ చేస్తూ ఏదో చెప్పబోయాడు ఫాజిల్.

టేబుల్ క్రింద నుండి అతని కాలును మృదువుగా
దిమాడు బుల్లెట్ అతన్ని మాట్లడవద్దన్నట్టు కళ్ళతోనే
సైగ చేసాడు.

ఉన్నట్టుండీ యిదీ అని చెప్పటానికి వీలుకాని
అనుమానం ఒకటి చోటు చేసుకుంది బుల్లెట్ అంత
రంగంలో జరగకూడని దారుణం ఏదో జరగబోతోందన్న
ఆందోళన అతడి మస్తిష్కాన్ని పట్టి అదేపనిగా పీడించటం
ప్రారంభించింది.

బుల్లెట్ ముఖంలోని భావాలను పరిశీలనగా చూస్తూ
న్నటి చిరునవ్వును పెదవుల మీదకి తెచ్చుకున్నాడు

ఫాజిల్. గ్లాసులోని విస్కీని పూర్తిగా గొంతులో పోసుకు[ని]
గుటకలు వేశాడు.

"యిక్కడ మనకేమీ భయం లేదు మిస్టర్ బుల్లె[ట్!]
ఈ సమయంలో మనం కలుసుకోబోతున్నట్టు
భగవంతుడికి కూడా తెలియదు!" అన్నాడు ఫాజిల్.

సమాధానం చెప్పలేదు బుల్లెట్.

అతని మస్తిష్కాన్ని ఆక్రమించుకుని ఆందోళన
పరుగులు తీస్తున్నాయి ఆలోచనలు.

తమ రహస్య సమావేశాన్ని గురించి ఆ భగవంతుడి[కి]
కూడా తెలియకపోవచ్చు.

అందుకు అవసరం అయిన జాగ్రత్తలన్నీ ఫాజి[ల్]
తీసుకుని వుండవచ్చు!

కానీ, తనను యిబ్బందులలోకి నెట్టాల[ని]
ప్రయత్నించిన యువతి మాటేమిటి?

తను ఎవరో తెలియకుండా శత్రువులు ఆమెన[ు]
ఎందుకు ప్రయోగిస్తారు?

"ప్రతి చిన్న విషయాన్ని అనుమానించటం వృ[త్తి]
ధర్మమే! కాని లేని పోని అనుమానాలతో సతమత[ం]
అవటం మంచిది కాదు!" బుల్లెట్ ముఖంలోకి చూస్తు[ూ]
అసహనంగా అన్నాడు ఫాజిల్.

అప్పటికీ తొలగిపోలేదు బుల్లెట్ ఆందోళన.



ప్రమాదం పొంచి వుందన్న సిగ్నెల్స్‌ని డెలివరీ
చేయటం కొంచెం కూడా మానలేదు అతని సిక్స్‌త్ సెన్స్.

"కమాన్ మిస్టర్ ఫాజిల్! కమాన్ - లెటజ్ వెకేట్ దిస్
ప్లేస్ యిమిడియట్లీ!" అంటూ వంద రూపాయలు విలువ
చేసే అల్జీరియన్ కరెన్సీని టేబుల్ మీద పెట్టి అతని చేయి
పుచ్చుకుని ఎంట్రన్స్ వైపు కదిలాడు బుల్లెట్.

"అయాం సారీ టు సే మిస్టర్ బుల్లెట్! నువ్వు
అనవసరంగా ఆందోళన పడే మనిషివని నేను అనుకోలేదు!
యిలా అయినదానికీ కానిదానికీ కంగారుపడే నీకు స్పై
వరల్డ్‌లో అంత గొప్ప పేరు ఎలా వచ్చిందో నాకు అర్థం
కావటం లేదు!" అన్నాడు ఫాజిల్ అతనితో పాటే
ముందుకు అడుగులు వేస్తూ.

యింకా పూర్తికాలేదు ఫాజిల్ అనటం.

ఉన్నట్టుండి గాలిలో మొదలయిన వింత శబ్దాన్ని
యిట్టే రిసీవ్ చేసుకున్నాయి బుల్లెట్ కర్ణేంద్రియాలు.

ఆ మరుక్షణంలో మెరుపులా రియాక్ట్ అయ్యాడు
అతను. "కమాన్ ఫాజిల్! కమాన్... !" అంటూ అతని
చేతిని పుచ్చుకుని అమిత వేగంతో పక్కకి దూకాడు.

రెప్పపాటు కాలంలో తప్పిపోయింది ఆ యిద్దరికీ
ప్రమాదం.

బుల్లెట్‌కి దూసుకుంటూ అమిత వేగంగా
దూసుకువచ్చాయి రెండున్నర అంగుళాలు పొడవున్న

నల్లటి సూదులు. బుల్లెట్, ఫాజిల్ తలల మీదుగ దూసుకువచ్చి వారి వెనుక నిలబడిన యిద్దరు బేరర్ కంఠాలలో దూసుకుపోయాయి.

బాధగా పళ్ళు తెరిచారు ఆ బేరర్‌లు యిద్దరూ.

గొంతులు చించుకుని అరవాలని యింతలావు తెరిచిన నోళ్ళను తెరిచినట్టే వుంచి నులుచున్నచోట క్రిందపడిపోయారు. నేలను తాకుతుండగానే అనం వాయువులలో కలిసిపోయాయి వారి ప్రాణాలు.

"యా అల్లా...! క్యా హోగయా...!" ఏ జరిగింది... బేరర్‌లు ఎందుకిలా పడిపోయారు? ఎవరి వారే ఆందోళనగా ఎదుటివాళ్ళను ప్రశ్నిస్తూ విగత జీవులయిన బేరర్‌ల చుట్టూ గుంపుకట్టట ప్రారంభించారు కస్టమర్లు.

జరిగిందేమిటో గ్రహిస్తూనే ఎర్రబడిపోయింది ఫాజిల్ వదనం.. తన కారణంగా బేరర్ ప్రాణాలు పోగొట్టుకోవటంతో మండిపోయింది అతని గుండె.

ఆవేశంతో వూగిపోతూ క్షణకాలం వివేకాన్ని కోల్పోయాడు ఫాజిల్.

బుల్లెట్ చేతిని విదిలించుకుంటూ లేచి నిలబడి చటుక్కున బయటికి తీసాడు ఫాంటు జేబులోని రివాల్వర్‌ని.

ఉలికిపడ్డాడు బుల్లెట్.



ఆవేశానికి లోనై అతను తప్పటడుగు వేయబోతున్నాడని గ్రహించి "కూల్ డౌన్ ఫాజిల్! కూల్ డౌన్!" అంటూ నచ్చచెప్పబోయాడు.

వినిపించుకోలేదు ఫాజిల్.

వెనక్కి తిరిగి చూడలేదు.

"రేయ్! చాటునుండి అమాయకులను పొట్టన బెట్టుకోవటం కాదురా పిరికి పందల్లారా! దమ్ముంటే నా ముందుకు రండిరా! వచ్చి మీ సత్తా ఏమిటో చూపించండి!" అంటూ ఒక్క పరుగున ఎంట్రన్స్‌లోకి పోయాడు.

అప్రయత్నంగా జలదరించిపోయింది బుల్లెట్ శరీరం. అతని తొందరపాటుతనానికి ఆందోళనతో నిండిపోయింది అతని అంతరంగం.

"యూ బ్లడీ ఫూల్... గెట్ బేక్.. గెట్ బేక్...!" అని అరుస్తూ ముందుకు దూకాడు బుల్లెట్.

మాటలతో చెప్పకుండా బలప్రయోగంతో వెనక్కి లాక్కురావాలనుకున్నాడు.

నెరవేరలేదు అతని ప్రయత్నం.

బుల్లెట్ అతన్ని సమీపిస్తుండగానే గాలిలో గిరగిరా తిరుగుతూ వచ్చి ఫాజిల్ కాళ్ళ ముందు పడింది ఎర్రటి బంతిలా వున్న ఒక వస్తువు...

ఆఖరి క్షణంలో గమనించాడు ఆ బంతిని బుల్లెట్.

వేయబోతున్న అడుగను వేయబోతున్నట్టే వెనక్కి లాక్కుని అమిత వేగంతో పక్కకి దూకాడు...

'గెట్ బాక్ ఫాజిల్.. జంప్ అవుట్ ఫ్రం దేర్!'' అని హెచ్చరిస్తూ చాపచుట్టలా ఒక టేబుల్ క్రిందికి దొర్లిపోయాడు.

బుల్లెట్ హెచ్చరికల్ని ఫాజిల్ రిసీవ్ చేసుకునే సరికి పూర్తి అయింది పుణ్యకాలం. జరగవలసిన దారుణం జరిగిపోయింది.

అతని కళ్ళముందు పడిన పది సెకన్లకు దిక్కులు దద్దరిల్లేట్లు శబ్దం చేస్తూ ప్రేలిపోయింది ఆ బంతి. కనులు మిరిమిట్లు గొలిపే కాంతులనూ, ఎర్రటి మంటలనూ గాలిలోకి విరజిమ్మింది.

దట్టమయిన ధూళిని జత కలుపుకుని సుడులు తిరుగుతూ ఆ ప్రదేశాన్ని కమ్ముకోవటం ప్రారంభించాయి నల్లటి పొగలు.

అంతటితో అంతరించిపోయింది అక్కడి ప్రశాంతత. క్షణాల్లో ప్రత్యక్షం అయింది విపరీతమైన గందరగోళం.

బాంబు ప్రేలుళ్ళు విన్న మరుక్షణంలో బెదిరి పోయారు రెస్టారెంట్‌లో వున్న కస్టమర్స్. ఆందోళనగా అరుస్తూ సురక్షితమయిన ప్రదేశాలను వెదుక్కుంటూ ఎవరికి తోచిన దిక్కుగా వాళ్ళు పరుగులు తీయటం ప్రారంభించారు.



రహమత్ రెస్టారెంట్ ఎంట్రన్స్‌లో ప్రత్యక్షం అయిందిపెద్ద గొయ్యి. బాంబు అదురుకు బార్ ముందు భాగం తుక్కు తుక్కు అయిపోయింది.

అంతరంగాన్ని ఆక్రమించుకున్న ఆందోళనను బలవంతంగా అతవలికి నెట్టటానికి ప్రయత్నిస్తూ టేబుల్ క్రింద నుండి బయట పడ్డాడు బుల్లెట్... కీసరబాసరగా అరుస్తూ పరుగులు తీస్తున్న కస్టమర్స్‌ను తప్పించుకుంటూ ఫాజిల్ కోసం ఎంట్రన్స్ వైపు చూసాడు.

చూస్తూనే ఝల్లుమంది అతని శరీరం.

కత్తిపెట్టి పొడిచినట్టు వికలమైపోయింది అతని మనసు.

బాంబు తాకిడికి మోచిప్పల దాకా అదృశ్యం అయి పోయాయి అతని కాళ్ళు. ఎర్రటి రక్తాన్ని వెలువరిస్తూ వ్రేలాడుతున్నాయి మాంసపు పోగులు.

ఒక్క దూకులో అతన్ని సమీపించి అతని పక్కన మోకరించి కూర్చున్నాడు బుల్లెట్... అతని చెంపల్ని రెండు చేతులతో తడుతూ అతన్ని మాట్లాడించటానికి ప్రయత్నించాడు.

నో యూజ్!

మాట్లాడే స్టేజ్‌లో లేదు ఫాజిల్ పొజిషన్.

మృత్యువు యింకెంతో దూరంలో లేదన్నట్టు వెక్కిళ్ళు పెడుతూ తల ఎగరేస్తున్నాడు.

"ఫాజిల్..! ప్లీజ్... చెప్పు! నువ్వు చెప్పదలచుకున్నదేదయినా వుంటే వెంటనే చెప్పు!" అతని చెవి దగ్గర నోరుపెట్టి అడిగాడు బుల్లెట్.

ఆరిపోవటానికి సిద్ధంగా వున్న దీపం అద్భుతంగా వెలిగినట్టు.. కళ్ళు తెరిచాడు ఫాజిల్... "జిమ్మీ.... ఫోర్త్ స్ట్రీట్... రెహమాన్ పార్క్....! కలుసుకో...!" అంటూ అస్పష్టంగా గొణిగాడు.

ఆ మరుక్షణంలోనే పక్కకి వాలిపోయింది అతడి తల. అనంత వాయువులలో కలిసిపోయాయి ఫాజిల్ ప్రాణాలు.

ఆవేదనతో బరువెక్కింది బుల్లెట్ అంతరంగం.

అదే సమయంలో దూరం నుండి అటే దూసుకు వస్తున్న పోలీస్ సైరన్లు అస్పష్టంగా వినిపించటం ప్రారంభించాయి.

యిక తను అక్కడ వుండటం మంచిది కాదని గ్రహించాడు బుల్లెట్.

"సారీ బ్రదర్...! కన్నుమూసే ముందుకూడా కర్తవ్యాన్ని విస్మరించని నీ గొప్పదనానికి నా జోహార్లు! నిన్ను యిలా అనాధశవంలా వదిలివెళుతున్నందుకు మన్నించు!" అంటూ లేచి అటెన్షన్‌లో నిలబడి సెల్యూట్ చేసాడు.

ఆ తరువాత అరక్షణం కూడా ఆలస్యం చేయకుండా చటుక్కున పక్కకి తిరిగి సమీపంలో కనిపిస్తున్న ఒక సందుకేసి వేగంగా పరుగుదీసాడు.



క్షణకాలం బిత్తరపోయారు రహమత్ రెస్టారెంట్ ముందు గుంపుకట్టిన పౌరులు.

వేగంగా దూసుకువచ్చి ఆగిన పోలీస్ వేన్‌లోంచి దిగిన యిన్స్‌పెక్టర్‌ను గమనిస్తూనే ..." అటు... అటు... పోయాడు సార్ బాంబు విసిరిన మనిషి.. మీ రాకను పసిగట్టి యిప్పుడే ఆ సందులో దూరాడు!" అంటూ బుల్లెట్, బాంబు విసరటం కళ్ళారా చూసినట్టు చెప్పటం ప్రారంభించారు.

పౌరుల స్టేట్‌మెంట్ విని పోలీసులు ఆ సందులోంచి అవతలికి వెళ్ళేసరికి వాళ్ళకి అందనంత దూరం వెళ్ళిపోయాడు బుల్లెట్. తన పొజిషన్‌ను అంచనా వేసుకుంటూ తను బస చేసిన హోటల్ దారి పట్టాడు.

## 7

చీకట్లు అల్జీర్ పట్టణాన్ని చుట్టుముడుతున్న సమయంలో రెహమాన్ పార్క్‌ను అనుకొని వున్న ఫోర్త్ స్ట్రీట్‌లోకి అడుగుపెట్టాడు బుల్లెట్. ఫాజిల్ చెప్పిన జిమ్మీ ఆడా, మగా అని ఆలోచిస్తూ మెల్లగా అడుగులు ముందుకు వేయటం ప్రారంభించాడు.

- రెహమత్ బార్ అండ్ రెస్టారెంట్ దగ్గర నుండి పోలీసుల కంట పడకుండా తప్పించుకున్న తరువాత సరాసరి తను బస చేసిన హోటల్‌కి వెళ్ళాడు బుల్లెట్.

ఎంతగా మరిచిపోవాలని ప్రయత్నించినా ఫాజిల్ ప్రాణాలు పొగొట్టుకున్న సంఘటన వదలకుండా వెంటాడుతూనే వుంది అతన్ని... గుండు సూదులు పెట్టి గుచ్చుతున్నట్టు అతని హృదయాన్ని విలవిలాడిస్తూనే వుంది.

తొందరపడ్డాడు ఫాజిల్. క్షణికోద్రేకానికి గురి అయ్యాడు.

సీక్రెట్ ఏజెంట్ వృత్తిలో వున్న వాళ్ళు చేయకూడని పని అది. చేసినందుకు తన ప్రాణాలనే మూల్యంగా చెల్లించాడు. అయినా శత్రువుల్ని వట్టినే వదలిపెట్టడు తను. ఫాజిల్ చావుకి ప్రతీకారం చెల్లించకుండా వెనుదరగడు.

రూం బాయ్‌ని పిలిచి రమ్ము బాటిల్ తెమ్మని చెప్పాడు బుల్లెట్.

గుండెలలో బాధను చల్లార్చుకునే ప్రయత్నంలో బాటిల్‌ను ఖాళీ చేసి మత్తులో మునిగిపోయాడు.

ఉదయం పదిగంటలకు మెలకు వచ్చింది అతనికి. ఆ పగలంతా రూం లోనే గడిపి... అయిదు గంటల తరువాత బయలుదేరి రెహమాన్ పార్క్‌కి చేరుకున్నాడు -

విశాలంగా వున్న ఆ వీధిలో ముందుకు నడుస్తూ ఆలోచిస్తున్నాడు బుల్లెట్.

జిమ్మీ అన్న పేరునూ... వీధి పేరును మాత్రమే చెప్పాడు ఫాజిల్.



యింటిని గురించి ఖచ్చితమయిన అడ్రసు యివ్వలేదు.

ఎవరు జిమ్మీ? ఎక్కడ వుంటుంది? తనను తానే ప్రశ్నించుకున్నాడు బుల్లెట్.

వెంటనే గొంతువిప్పింది అంతవరకూ కామ్‌గా వుంటున్న అంతరాత్మ - "నోట్లో వ్రేలు పెడితే కొరకలేనివాడిలా ఏమిటా వెర్రి ప్రశ్నలు? ఖచ్చితమయిన అడ్రసు వుంటేనే గాని జిమ్మీ ఎవరో కనుక్కోలేవా? ఎవర్నయినా అడిగి తెలుసుకోవటం నామోషి అనుకుంటున్నావా?" అంటూ రుసరుసలాడింది.

"ఓ.కె. డియర్... ఓ.కె! నేను అదే చేయాలనుకుంటున్నాను! అనవసరంగా నువ్వు విసుక్కోకు!" అని అంతరాత్మను సమాధాన పరుస్తూ ఆ వీధి మధ్యలో వున్న ఒక టీ బంక్ ముందుకు పోయి అక్కడున్న బెంచీ మీద కూర్చుని ఛాయ్ ఆర్డర్ చేసాడు బుల్లెట్.

కుర్రాడు తెచ్చి యిచ్చిన ఛాయ్ త్రాగి సిగరెట్ వెలిగించుకుని దమ్ము లాగుతూ జేబులోంచి చిల్లర తీసి బంక్ యజమానికి యిస్తూ - "నేను అనాబా పట్టణం నుంచి వచ్చాను! ఈ వీధిలో వుంటున్న జిమ్మీని కలుసుకోవాలి! యింటి నెంబర్ మరిచిపోయాను!" అన్నాడు.

బంక్ యజమాని అదోలా చూసాడు బుల్లెట్ ముఖంలోకి - "చూడ్డానికి మర్యాదస్తుడిల్లా కనిపిస్తున్నారు. ఆ రౌడీ పిల్లతో మీకేం పని?" అన్నాడు.

జిమ్మీ అంటే ఆడపిల్ల అని అప్పుడు గ్రహించాడు బుల్లెట్. యింటి నెంబర్ చెప్పమంటే... కలుసుకోటానికి కారణం అడుగుతున్నాడు బంక్ యజమాని.

ఏం చెప్పాలి?

"యింటిపట్టున వుండటం అలవాటు లేదు జిమ్మీకి! ఎప్పుడు వస్తుందో ఎప్పుడు వెళుతుందో ఖచ్చితంగా చెప్పటం కష్టం! అదిగో... ఆ కనిపించే తాళం వేసి వున్న యిల్లే జిమ్మీది!" అంటూ టీ బంక్‌కి ఎదురుగా కొంచెం దూరంలో వున్న పెంకుటింటిని చూపించాడు బంక్ యజమాని.

అతనికి ఏం చెప్పాలా అని ఆలోచిస్తున్న బుల్లెట్ ఆ ప్రయత్నాన్ని విరమించుకుని అటువైపు చూసాడు.

ఓ మోస్తరు పెంకుటిల్లు అది.

దాని చుట్టూ కర్రలతో కట్టిన ఫెన్సింగ్ వుంది.

మధ్యనున్న ఆవరణలో ఏవో పూల మొక్కలు పెంచబడుతున్నాయి.

ఎంట్రన్స్‌ని కవర్ చేస్తున్న తలుపులకి పెద్ద సైజు తాళం కప్ప వ్రేలాడుతూ కనిపిస్తోంది. ముందున్న చెక్క గేటు మూయబడి వుంది.



సిగరెట్ దమ్ములాగుతూ ఆలోచించటం ప్రారంభించాడు బుల్లెట్.

ఎవరీ జిమ్మీ?

ఆమెకూ ఫాజిల్‌కూ సంబంధం ఏమిటి?

ఆఖరిక్షణాల్లో ఆమెను కలుసుకోమన్నట్టు తనకు ఎందుకు చెప్పాడు ఫాజిల్?

ఈ ఎసైన్‌మెంట్‌కి సంబంధించిన వివరాలు ఆమెకు తెలుసా?

నో...!

ప్రాణాలు పోయినా తమ సీక్రెట్‌ని యితరులకు చెప్పరు ఇంటర్‌పోల్ ఏజెంట్‌లు.... ఆ విషయంలో కన్నతల్లయినా, కట్టుకున్న భార్యనయినా ఒక్కలాగే చూస్తారు.

జిమ్మీని కలుసుకోమని ఫాజిల్ చెప్పటానికి యింకో కారణం ఏదయినా వుండి వుంటుంది?

పూర్తిగా కాలిన సిగరెట్‌ని అవతలికి విసిరి యింకో సిగరెట్ వెలిగించుకున్నాడు బుల్లెట్... గట్టిగా దమ్ములాగి పొగను గాలిలోకి వదులుతూ జిమ్మీ రాకకోసం వెయిట్ చేయటం ప్రారంభించాడు...

అర్ధరాత్రికావస్తున్నా జిమ్మీ అనబడే అమ్మడు వస్తున్న జాడలు కనిపించకపోవటంతో విపరీతమయిన అసహనం ఆక్రమించుకుంది బుల్లెట్ అంతరంగాన్ని.

జిమ్మీ వూళ్లోలేదేమో? తను అనవసరం
సమయాన్ని వృధా చేస్తున్నాడేమో అనుకున్నాడు అతను

యిందులో సమయాన్ని వృధా చేయటం ఏముం
ఎస్సైన్‌మెంట్‌కి సంబంధించిన వివరాలను తెలు
కోవాలంటే ఫాజిల్ చెప్పిన జిమ్మీని కలుసుకోవటం తప్ప
సరికదా! అని తనకు తానే నచ్చచెప్పుకున్నాడు అతను.

పన్నెండున్నర అవుతుండగా బుల్లెట్ దగ్గరకు వచ్చా
బంక్ యజమాని - ''ఆ జిమ్మీని నమ్ముకుంటే నట్టే
మునిగినట్టే! బంక్ మూసే వేళయింది వెళ్ళిరా!'' అన్నా

భారంగా నిట్టూరుస్తూ లేచి నిలుచున్నాడు బుల్లె
అంతకుముందు త్రాగిన అరడజను ఛాయ్‌లకి చిల్లర
చేసి ఫాంటు జేబులో చేతులు పెట్టుకుని ఒక దిశ
అడుగులు వేయటం ప్రారంభించాడు.

అతని మస్తిష్కాన్ని ఆక్రమించుకుని కందిరీగల్లా
భ్రమిస్తున్నాయి రకరకాల ఆలోచనలు... జిమ్మీని కలు
కునే విషయాన్ని పక్కన పెట్టి రహస్యంగా పెంకుటిం
లోకి పోయి పరిభాగాన్ని పరిశీలిస్తే ఎలా వుంటుంది అ
ఆలోచన ఒకటి చోటు చేసుకుంది అతని మస్తిష్కంలో

అలా చేయటంలో తప్పేముంది? అనుకుంటు
ముందుకు వెళ్ళే ప్రయత్నం విరమించుకుని వెనుదిరిగా
బుల్లెట్. వేగంగా అడుగులు వేస్తూ ఆ పెంకుటిం
సమీపించి అటూ యిటూ చూసాడు.



అప్పటికే ఆ యింటికి ఎదురుగా వున్న టీ బంక్
మూసివేయబడింది. జన సంచారం పూర్తిగా సర్దుకుంది.
తనను ఎవరూ గమనించటం లేదని నిశ్చయించుకున్నా
పెంకుటింటి ద్వారాన్ని సమీపించి తాళం కప్పని పరీశీ
లించాడు బుల్లెట్. షర్ట్ కాలర్ మడతల్లో వుంచిన డాగర్‌ను
ఒకదాన్ని బయటకి లాగి, తాళం తెరిచేందుకు
ఉపక్రమించాడు.

అతని ప్రయత్నం సఫలీకృతం కాబోతున్న
సమయంలో వెనకనుండి బరువుగా ఏదో భుజం మీద
పడినట్టు అనిపించింది బుల్లెట్‌కి.

ఉలికిపడుతూ వెనుదిరిగి చూసాడు.

చూసిన మరుక్షణంలో విపరీతమయిన నీరసం
ముంచుకువచ్చింది అతనికి.

అతనికి ఎదురుగా నిలబడి వున్నారు యిద్దరు నైట్
బీట్ కానిస్టేబుల్స్. చేతిలోని లాఠీలను వూపుతూ
అనుమానంగా చూస్తున్నారు అతని ముఖంలోకి.

''ఎవరు నువ్వు? ఈ వేళప్పుడు యిక్కడ ఏం
చేస్తున్నావు?'' గుర్రుగా చూస్తూ ప్రశ్నించాడు ఒక
కానిస్టేబుల్.

లేని చిరునవ్వును అర్జంటుగా పెదవుల మీదికి
తెచ్చుకున్నాడు బుల్లెట్ - ''యిది నా స్నేహితుడి యిల్లు
సాబ్! వ్యాపారానికి సంబంధించిన ముఖ్యమయిన

విషయాలు మాట్లాడటానికి కబురుపంపితే వచ్చాను!'' అన్నాడు.

ఆ సమాధానం తృప్తి కలిగించనట్టుంది కానిస్టేబుల్స్‌కి. వారి కళ్ళల్లో అనుమానం పెరిగి పెద్దది అయిపోయింది.

''స్నేహితుడ్ని కలుసుకోటానికి వచ్చిన వాడివి తాళం వేసివుండటం గమనించి వెనుదిరగాలి! యిక్కడే నిలబడి తాళం తెరిచే ప్రయత్నం ఎందుకు చేస్తావు? నిజం చెప్పు నువ్వు దొంగవు కదూ? యింట్లో ఎవరూ లేకపోవటం చూసి దోచుకోటానికి వచ్చావు కదా!'' అన్నాడు ఓ కానిస్టేబుల్ సీరియస్‌గా.

కలవరపడ్డాడు బుల్లెట్. తను అల్జీర్ పట్టణంలో అడుగుపెట్టిన వేళ ఖచ్చితంగా మంచిది కాదనుకున్నాడు.

లేకపోతే ఏమిటి?

మొదట రేప్ కేసు... యిప్పుడు దొంగతనం!

చేయని నేరాలు వరుసగా తన నెత్తిన ఎందుకు పడతాయి?

''నేను అబద్ధం చెప్పటం లేదు సాబ్! నా మాట నమ్మండి!'' అన్నాడు బుల్లెట్.

''నమ్మం... నువ్వు తాళం తెరవటానికి తంటాలు పడుతూ వుండటం కళ్ళారా చూసిన తరువాత కూడ ఎందుకు నమ్ముతాం! పద స్టేషన్‌కి..!'' అని దబాయిస్తూ లాఠీని పైకెత్తాడు కానిస్టేబుల్.



అంతటితో అంతరించిపోయింది బుల్లెట్ సహనం... మంచి మాటలతో పోలీసుల్ని నమ్మించటం సాధ్యం కాదన్న విషయం గుర్తుకు వస్తూనే మెరుపులా కదిలాడు.

పిడికిలి బిగించి రెండే రెండు గుద్దులు బలంగా గుద్దాడు వారి ముఖాల మీద.

వెర్రిగా అరిచారు ఆ కానిస్టేబుల్స్.

జారి క్రింద పడిపోయాయి వారి చేతులలోని లాఠీలు.

అదిరిపోయిన ముఖాలను రెండు చేతులతో కప్పుకుంటూ వెనక్కి తూలి పడిపోయారు..

తల విదిలించి తమను తాము కంట్రోల్ చేసుకుంటూనే ఆగ్రహోదగ్రులయినారు ఆ యిద్దరూ.

''రేయ్... మమ్మల్నే కొడతావా? నీ అంతం చూస్తాం..!'' అంటూ చటుక్కున నిలుచుని ముందుకు చూసారు.

కనిపించటానికి బుల్లెట్ అక్కడ వుంటేకదా?

ఆ యిద్దర్నీ పడగొట్టిన మరుక్షణంలోనే చివ్వున వెనుదిరిగి పిక్కబలం చూపించాడు... చుట్టూ చూసిన కానిస్టేబుల్స్‌కి ఆ వీధి మలుపు తిరుగుతూ కనిపించాడు.

''పట్టుకోండి... అతన్ని పట్టుకో...!'' అని గొంతులు చించుకుని అరుస్తూ ఒకరినొకరు హెచ్చరించుకుంటూ ముందుకు పరుగుదీసారు ఆ కానిస్టేబుల్స్.

పరుగుదీయటంతో సరిపెట్టుకోలేదు వాళ్ళు.

జేబుల్లోంచి విజిల్స్ తీసి గట్టిగా వూదుతూ ఆ చుట్టు పక్కల తిరుగుతున్న బీటు కానిస్టేబుల్స్‌కి సిగ్నల్స్ యివ్వటం ప్రారంభించారు.

# 8

''స్టాప్ దేర్! కదిలావంటే నిర్దాక్షిణ్యంగా కాల్చిపారేస్తాను!'' ఖంగ్‌మంటూ కమాండ్ చేసింది ఒక కంఠం.

ఓ చెట్టు క్రిందనున్న చీకటిలోంచి అప్పుడే అడుగు ముందుకు వేయబోతున్నాడు బుల్లెట్...

ఉన్నట్టుండి వినిపించిన ఆ హెచ్చరికను విని ఉలికిపడ్డాడు. ఎత్తిన పాదాన్ని ఎత్తినట్టే దించి విపరీతమయిన ఆశ్చర్యంతో ఎక్కడివాడు అక్కడే నిలబడిపోయాడు.

-- జీమ్మీ యింటి ముందు కానిస్టేబుల్స్ మీద చేయి చేసుకుని పరుగు దీయటం మొదలెట్టిన బుల్లెట్...వాళ్ళ దృష్టిపథం నుండి అంత ఈజీగా దూరం కాలేకపోయాడు. కానిస్టేబుల్ విజిల్స్ శబ్దం వింటూనే.... ఆ చుట్టు పక్కల తిరుగుతున్న కానిస్టేబుల్స్ నాలుగు వైపులకు పరుగు పరుగున వచ్చేసారు. విషయం తెలుసుకునే బుల్లెట్ వెంటపడ్డారు... కదలకుండా వెంటాడుతున్న వాళ్ళకు వదలించుకునే ప్రయత్నంలో ఒక వీధిలోకి చేరుకుంటూనే



కనిపించిన చెట్టు పైదికి ఎగబ్రాకాడు బుల్లెట్. గుబురుకొమ్మల చాటుకి చేరుకుని నక్కి కూర్చున్నాడు.... రెండు నిముషాల తరువాత ఆ చెట్టుక్రిందికి చేరి చుట్టూ చూసారు కానిస్టేబుల్స్ ఉన్నట్టుండి కనిపించకుండా పోయిన బుల్లెట్‌ని నోటికి వచ్చినట్టు తిట్టుకుంటూ ఒక దిశలో ముందుకు సాగిపోయారు. అయిదు నిముషాల సేపు ఆగి చెట్టు మీంచి క్రిందికి దూకాడు బుల్లెట్... అంగుళం కూడా ముందుకు కదలనని మిడిసి పడుతున్న అసైన్‌మెంట్‌ని ఏ విధంగా కంప్లీట్ చెయ్యాలా అని ఆలోచి స్తుండగా ఎదురయింది అతనికి మరో ప్రమాదం -

''చెప్పేదినీకే...! చేతులు పైకెత్తు!'' మరింత కటువుగా హెచ్చరించింది ఆ కంఠం.

అడుగు అడుగుకి తనకు ఆటంకాలు ఎదురు కావటం... యిలా తనను హెచ్చరిస్తున్నది ఒక ఆడ కంఠం కావటం విపరీతమయిన అసహనానికి గురి చేసాయి బుల్లెట్‌ని.

''ఎవరూ బేబీ! ఎవరు నువ్వు? నన్ను చూసి ఎవరనుకుంటున్నావు?'' అని అడిగాడు చేతులు పైకెత్తుతూ.

''షటప్! నువ్వెవరివో నాకు బాగా తెలుసు! కానీ నీ గురించి తెలుసుకోవాల్సిన విషయం ఒక్కటి మాత్రమే మిగిలి వుంది!'' అందా యువతి.

కలవరపడ్డాడు బుల్లెట్.

తను ఎవరో ఆమెకు తెలుసా?

అంటే...? ఆమె శత్రువుల మనిషా?

తనను గురించి ఆమెకు తెలియని ఆ ఒక విషయమూ ఏమిటి?

అదే ప్రశ్నను ఆమెను అడగాలనుకున్నాడు బుల్లెట్ అడిగే అవకాశాన్ని అతనికి ఇవ్వలేదు ఆమె.

''తలుచుకో మిస్టర్! నీ యిష్టదైవాన్ని తలుచుకో యింతవరకూ నువ్వు చేసిన పాపాలకు యిప్పుడయినా పశ్చాత్తాపాన్ని ప్రకటించు..!'' కటువుగా ధ్వనించింది ఆమె కంఠం.

అప్రయత్నంగా జలదరించింది బుల్లెట్ శరీరం.

తనను చంపాలన్న నిర్ణయం కొట్టొచ్చినట్లు ప్రతిధ్వనిస్తోంది ఆమె కంఠంలో.

నో డౌట్! తను ఏదో ఒకటి చేయకపోతే ఆమె అన్నంత పనీ చేస్తుంది. ఆ తరువాత తీరుబడిగా ఆలోచించటానికి తను మిగలడు.

అలా అనుకుంటూనే డెస్పరేట్‌గా వెనక్కి తిరిగి వీపుతో ఆమెను వెనక్కినెట్టాడు బుల్లెట్ -

ఎదురుచూడని ఆ తాకిడికి వెనక్కి తూలిపోయింది ఆ యువతి.



ఆమె తనను తాను నిలద్రొక్కుకునే లోపునే చివ్వున వెనుదిరిగాడు బుల్లెట్. మరింత వేగంగా కదలి ఈడ్చితన్నాడు రివాల్వర్ పుచ్చుకున్న ఆమె చేతి మీద.

కెవ్వుమంది ఆ యువతి.

ఎగిరి అవతల పడింది రివాల్వర్.

ఆమె గాభరా పడటం గమనించి చిన్నగా నవ్వేడు బుల్లెట్.

''రివాల్వర్ పుచ్చుకోగానే సరిపోలేదు బేబీ! దాన్ని ఎప్పుడు ఎలా ప్రయోగించాలో కూడా తెలియాలి!'' అన్నాడు.

ఉరిమిచూసింది ఆ యువతి....

''వెరీ నైస్....! కోపంలో కూడా చాలా అందంగా వున్నావు బేబీ నువ్వు! యిప్పుడు చెప్పు! ఎవరు నువ్వు! నన్ను చంపాలని ఎందుకనుకుంటున్నావు!'' అని అడిగాడు బుల్లెట్.

''చెప్పమంటావా?'' అంది ఆ యువతి.

అంటూనే మెరుపులా కదిలి దగ్గరగా షాట్ చేస్తూ బలంగా డెలివర్ చేసింది క్లోజ్ పంచ్‌ని.

అదిరిపోయింది బుల్లెట్ గెడ్డం.

వెనక్కితూలి... క్రిందపడబోతున్న ఆఖరి క్షణంలో తనను తాను నిలద్రొక్కుకున్నాడు.

ఎర్రగా కందిపోయింది అతని గెడ్డం.

ఆ ఒక్క దెబ్బతో అర్థం అయిపోయింది అతనికి ఆ యువతి సామాన్యురాలు కాదని. మార్షల్ ఆర్ట్స్‌లో ఎంతో పట్టుదలగా కృషి చేస్తేగాని అంత పెర్ఫెక్ట్‌గా క్లోజ్ పంచ్‌ను డెలివరీ చేయుటం సాధ్యం కాదు.

యింకా పూర్తికాలేదు బుల్లెట్ ఆలోచనలు.

కీచుగా అరుస్తూ గిర్రున తిరిగి సైడ్ కిక్ డెలివర్ చేసింది.

ఎగిరి పక్కకి దూకటానికి ప్రయత్నించి విఫలమయ్యాడు బుల్లెట్.

ఎత్తి విసిరేసిన యిసుక మూటలా ఎగిరి అవతల పడ్డాడు.

బిగ్గరగా షౌట్ చేస్తూ నిల్చుని నిలువుగా గాలిలో ఎగిరింది ఆ యువతి... రెండు కాళ్ళనూ ఒక్కటి చేసి సూటిగా బుల్లెట్ పొట్ట మీద దిగబోయింది.

దిగివుంటే ఖచ్చితంగా ఆ క్షణంలోనే క్లోజ్ అయివుండేది బుల్లెట్ ఛాప్టర్. పొట్ట పగిలి ప్రేగులన్నీ బయటపడి అనంత వాయువుల్లో కల్సిపోయేవి అతని ప్రాణాలు. ప్రమాదాన్ని పసిగడుతూనే మెరుపు వేగంతో ఎగిరి దొర్లాడు అతను. ఆమె పాదాలు నేలను తాకుతుండగానే ఆమె కాళ్ళ మీద అడ్డంగా తన్నాడు.

వెల్లకిలా పడిపోయింది ఆ యువతి... పడిన వెంటనే లేచి మరోసారి తన మీదకు దూకబోయింది.



ఈసారి ఆమెకు ఎలాంటి ఛాన్స్ యివ్వలేదు.

ఆమెతో పాటు లేచి నిలబడి ఈడ్చికొట్టాడు ఆమె చెంప మీద.

కెవ్వుమంటూ పక్కకి తూలిపోయింది ఆమె.... మరుక్షణమే ఆమె చేతిని పట్టుకుని బలంగా మెలిత్రిప్పాడు బుల్లెట్. వదిలించుకోటానికి ఆమె చేసిన ప్రయత్నాన్ని విఫలం చేసాడు.

భుజం విరిగిపోయినంత బాధతో విలవిలలాడిపోయింది ఆ యువతి.

"యిప్పుడయినా నిజం చెప్పు బేబీ! ఎవరు నువ్వు! నన్ను చంపమని నీకు ఎవరు చెప్పారు?" అని అడిగాడు.

"ఎవరూ చెప్పలేదు... నేనే చంపాలనుకున్నాను?"

"ఎందుకు?"

"నువ్వు దుర్మార్గుడివి... దయాదాక్షిణ్యాలు లేని రాక్షసుడివి... హంతకుడివి!" అంది కసిగా.

"వ్వాట్... నేను హంతకుడినా?"

"యస్...! నువ్వు హంతకుడివి... స్నేహితుడిలా నటించి మా అన్న ఫాజిల్‌ని చంపిన భయంకరమయిన హంతకుడివి!" అందామె.

ఉలిక్కి పడ్డాడు బుల్లెట్ ఆమె మాటలకు.

"ఫాజిల్ మీ అన్నా.... అయితే... అయితే నీ పేరు జిమ్మీ కదూ!" అంటూ ఆమెను వదిలేసాడు.

ఈసారి ఆశ్చర్యపడటం ఆమె వంతయింది.

''నా పేరు నీకెలా తెలుసు?'' అంది.

భారంగా నిట్టూరుస్తూ చెట్టుక్రింద చతికిల పడ్డాడు బుల్లెట్. ఫాజిల్‌ని కలుసుకున్న తరువాత జరిగిన సంఘటనలను ఒక్కటొక్కటిగా ఆమెకు వివరించాడు.

''ఓ మైగాడ్...! రహమత్ బార్ దగ్గర జనం మీ పోలికలు చెబితే మా అన్నయ్యను చంపింది మీరేనని ఈ రోజు ఉదయం నుంచీ మీ కోసం వూరంతా గాలిస్తున్నాను...అలసిపోయిన శరీరంతో యింటికి తిరిగివస్తుండగా మీరు కనిపించేసరికి ఆవేశాన్ని అదుపు చేసుకోలేక, కానిస్టేబుల్స్ కంట పడకుండా మీ వెంట పడ్డాను!'' అంది జిమ్మీ.

''అయాం సారీ జిమ్మీ! పక్కన వుండి కూడా మీ అన్నయ్యను రక్షించలేకపోయాను! కానీ యిప్పుడు కాకపోయినా అలస్యంగానయినా ప్రతీకారం చెల్లిస్తాను!'' అన్నాడు బుల్లెట్.

''అది సరే! మా అన్నయ్య మీకు నా అడ్రసూ, పేరూ ఎందుకు చెప్పినట్లు?'' అంది జిమ్మీ.

''లుక్ జిమ్మీ! చెప్పకూడనిదే అయినా, ఒక రహస్యాన్ని నీకు చెబుతున్నాను! మీ అన్నయ్య ఫాజిల్ ఒక సీక్రెట్ ఏజెంట్... డూప్లికేట్ మందులను తయారు చేస్తున్న వాళ్ళని బంధించడానికి ప్రయత్నిస్తూ ప్రాణాలు



పోగొట్టుకున్నాడు... కాబట్టి అతను శత్రువుల గురించి తెలుసుకున్న రహస్యాలను నీతో చెప్పి వుండాలి! అందుకే చనిపోయేముందు నీ పేరూ, అడ్రసూ చెప్పాడు!'' అన్నాడు బుల్లెట్.

కనుబొమలను ఆశ్చర్యంగా ముడివేస్తూ ఆలోచించటం ప్రారంభించింది జిమ్మీ!

ఆమె ఎంతసేపు ఆలోచించినా తన అన్న ఫాజిల్ ప్రత్యేకంగా తనతో ఏమీ చెప్పినట్లు గుర్తుకురాలేదు.

''ప్చ్...!'' అంటూ తల అడ్డంగా త్రిప్పింది జిమ్మీ.

''ప్లీజ్ జిమ్మీ! ఫాజిల్ ఏదో ఒకటి నీకు చెప్పి వుండాలి! లేకపోతే ఏదయినా వస్తువు నీకు యిచ్చి వుండాలి! గుర్తు చేసుకో!'' అన్నాడు.

అతను అంటుండగానే చిరునవ్వు ప్రత్యక్షం అయింది జిమ్మీ పెదవుల మీద.

''వచ్చింది! గుర్తు వచ్చింది! నాలుగు రోజుల క్రిందట అర్ధరాత్రి సమయంలో వచ్చి నన్ను కలుసుకున్నాడు మా అన్నయ్య... తనను కలుసుకోడానికి ఇండియా నుండి ఒక స్నేహితుడు వస్తున్నాడనీ, అనివార్య కారణాల వల్ల అతన్ని కలుసుకోవటానికి వీలు పడకపోతే అతనికి అంద చేయమంటూ మడతపెట్టిన ఒక తెల్ల కాగితాన్ని యిచ్చాడు! నాకు చాలా ఆశ్చర్యం వేసింది. ఆ తెల్లకాగితంలో ఏముందో నాకు అర్థం కాలేదు?...!'' అంది.

ఆ మాట వింటూనే ఎక్కడలేని ఉత్సాహం ముంచుకువచ్చింది బుల్లెట్‌కి... అంతవరకూ పడిన శ్రమ పూర్తిగా మరపుకి వస్తుండగా వేగంగా పరుగుదీయటం ప్రారంభించాయి అతని ఆలోచనలు. తనకు చావు ముంచుకురావచ్చని ముందుగానే వూహించి, తను సంపాదించిన ఆధారాలను తెల్లకాగితం రూపంలో జిమ్మీ దగ్గర భద్రపరచి వుంచాడు..

కంటికి కనిపించని కెమికల్ వస్తువులనుపయోగించి ఆ పేపర్ మీద మేటర్ వ్రాసి వుంటాడు.

"హేట్సాఫ్ యూ మిస్టర్ ఫాజిల్! యు ఆర్ గ్రేట్!" అంటూ మనసులోనే అభినందించాడు బుల్లెట్.

"ఏముంటుంది ఆ తెల్లకాగితంలో...!" మళ్ళీ అడిగింది జిమ్మీ.

"ఏముందో తరువాత చెబుతాను? యిప్పుడు ఆ కాగితం నీ దగ్గరుందా?" అని అడిగాడు ఆత్రంగా.

"లేదు గోపీ! తెల్లకాగితమే అయినా, అన్నయ్య అన్నిసార్లు జాగ్రత్తలు చెప్పటం వల్ల దానిని యింట్లోనే భద్రంగా దాచాను!" అంది జిమ్మీ.

వెంటనే లేచి నిలుచున్నాడు బుల్లెట్... "కమాన్ జిమ్మీ! ఆ వైట్ పేపర్ నాకు అర్జంటుగా కావాలి!" అంటూ చేయి అందించి ఆమెను లేవనెత్తాడు.



యిద్దరు వేగంగా అడుగులు వేస్తూ అడ్డదారుల వెంట జిమ్మీ పెంకుటిల్లు వున్న వీధిలోకి వచ్చారు.

ఆ వీధి మలుపు తిరుగుతూనే ముందుకు చూసి ఈడ్చి ముఖం మీద గుద్దినట్టు అదిరిపడ్డాడు బుల్లెట్. తన కళ్ళను తానే నమ్మలేనట్టు శిలావిగ్రహంలా బిగుసుకుపోయింది జిమ్మీ.

ఆమె పెంకుటింటిని ఆక్రమించి దగ్ధం చేస్తున్నాయి భయంకరమయిన మంటలు. నల్లటి పొగలు సుడులు తిరుగుతూ గాల్లోకి లేస్తున్నాయి. ఆ యింటి ముందు చేరి హాహాకారాలు చేస్తున్నారు చుట్టు పక్కల యిళ్ళల్లో నివసించే పౌరులు.

## 9

"వుందనుకుంటున్న ఆధారం మంటలపాలయింది! ఫాజిల్ పడిన శ్రమ బూడిదలో పోసిన పన్నీరయింది. యిప్పుడు కూడా ఈ ఎసైన్‌మెంట్‌ను కంప్లీట్ చేయాలనే అనుకుంటున్నావా మిస్టర్! ఫాజిల్ మరణానికి ప్రతీకారం చెల్లించగలననే భావిస్తున్నావా?

చెవి దగ్గర కందిరీగల్లా అదే పనిగా రొదపెడుతున్న అంతరాత్మకు నచ్చచెప్పటానికి ప్రయత్నిస్తూ సిగరెట్ వెలిగించుకున్నాడు బుల్లెట్. గట్టిగా దమ్ము లాగి పొగను గాలిలో వదులుతూ ఆలోచించటం ప్రారంభించాడు.

- జిమ్మీ వుంటున్న పెంకుటిల్లు మంటల్లో చిక్కుకుని బూడిదయిపోయిన తరువాత ఆమెతో పాటు తను బస చేసిన హోటల్‌కి వచ్చాడు బుల్లెట్. అలసిన శరీరంతో వెంటనే నిద్రపోయింది జిమ్మీ. బుల్లెట్ మాత్రం నిద్రపోకుండా తెల్లవార్లూ ఆలోచిస్తూనే వున్నాడు -

ఎంతకూ తెగటం లేదు అతని ఆలోచనలు.

ఫాజిల్‌ని పొట్టన పెట్టుకున్నారు శత్రువులు.

అతను సంపాదించిన ఆధారాలను తెలివిగా నాశనం చేశారు?

యిక తనకు ఏదీ దారి?

ఏ ఆధారమూ లేకుండా గుడ్డిగా ఎలా ముందుకు వెళ్ళటం?

అలా అనుకుంటూండగానే ఉన్నట్లుండి తళుక్కున మెరిసింది అతని మస్తిష్కంలో మెరుపులాంటి ఆలోచన ఒకటి.

'గుడ్డిగా' తన మనసులో అనుకున్న మాటల్ని మరోసారి రిపీట్ చేసుకున్నాడు.

యస్...! గుడ్డిదానిలా నటించి తనను పోలీసులకు పట్టించాలని ప్రయత్నించిన యువతిని పట్టుకోగలిగితే శత్రువుల ఉనికిని తెలుసుకోటానికి ప్రయత్నించవచ్చు.

అదొక్కటే దారి!



ట్ ఈజ్ ఓన్లీవే..!

నీ... కనీసం పేరు కూడా తెలియని ఆ యువతి వుంటుందో, ఏం చేస్తుందో ఎలా తెలుస్తుంది? గురించిన సమాచారం తనకు ఎవరు చెబుతారు?

ఆ ప్రశ్నకు సమాధానం లభించలేదు బుల్లెట్‌కి.

ఉదయం పదిగంటలు అవుతున్నా ఒక దారికి రాలేదు ఆలోచనలు. అప్పటికే నిద్రలేచింది జిమ్మీ. రూంలోకి వెళ్ళి స్నానం ముగించి వచ్చింది.

"యిప్పుడేం చేయదలచుకున్నావు జిమ్మీ! యింకో అద్దెకు తీసుకుంటావా?" మస్తిష్కాన్ని మించుకుని పరుగులు తీస్తున్న ఆలోచనలను లికంగా పక్కన పెట్టి అడిగాడు బుల్లెట్.

విరక్తిగా నవ్వింది జిమ్మీ.

"మా అన్నను చంపిన వాళ్ళ మీద పగతీర్చుకోటం ప్రస్తుతం మరో ఆలోచన ఏదీ లేదునాకు! రిదాన్ని! ఎక్కడ వున్నా, ఎక్కడ తిన్నా పట్టించుకునే వరున్నారు!" అంది.

భారంగా నిట్టూర్చాడు బుల్లెట్.

"పగదీర్చుకోటం నువ్వనుకున్నంత సులువుకాదు ! ఫాజిల్‌లాంటి సమర్థుడినే హతమార్చిన శత్రువులను వగా అంచనా వేయవద్దు!" అంటూ సిగరెట్ పేకట్ ం జేబులో చేయి పెట్టాడు.

జేబులు ఖాళీగా వుండేసరికి గుర్తువచ్చిం
ఖాళీ అయిన సిగరెట్ పేకట్‌ను అంతకుముందే
విసిరిన సంగతి... రాత్రంతా ఆలోచనలతో గడ
ఎక్కువగానే కాల్చాడు సిగరెట్‌లను.

కూర్చున్న చోటు నుండి లేచి.... రూం
పిలిచే వుద్దేశంతో కాలింగ్ బెల్ నొక్కాడు.

అయిదు నిముషాలు గడిచినా రూం బో
జాడ కనిపించలేదు.

కనుబొమలు అసహనంగా ముడివేసి
అయిదునిముషాలు వెయిట్ చేసి.. మరో రెం
కాలింగ్ బెల్ నొక్కాడు. "డర్టీ హోటల్... డర్టీ
అని విసుక్కుంటూ టెలీఫోన్ రిసీవర్ ఎత్తి
ఫిర్యాదు చేసాడు.

సరిగ్గా అయిదు నిముషాల తరువాత బయ
కేకలు వినిపించటం ప్రారంభించాయి.

తలుపులు తెరచుకుని జిమ్మీతో పాటు
వచ్చాడు బుల్లెట్.

కారిడర్‌లో కనిపించిన దృశ్యాన్ని గమ
అప్రయత్నంగా ప్రత్యక్షం అయింది బుల్లెట్ పెదా
సన్నటి చిరునవ్వు.

నల్లగా, లావుగా ఖడ్గమృగంలా వున్న రూం
నిలబెట్టి దులిపేస్తున్నాడు హోటల్‌కి సంబం



సూపర్‌వైజర్ ఒకతను. అతనికి సంజాయిషీ యిచ్చుకోలేక అవస్థపడుతూ ఏడుపుముఖం పెట్టాడు రూం బోయ్.

అతని అవస్థను గమనించి జాలిపడ్డాడు బుల్లెట్... వెంటనే వెళ్ళి కలగజేసుకున్నాడు.

"వాట్ హేపెండ్? ఎందుకతన్ని మందలిస్తున్నారు?" అని అడిగాడు కాజువల్‌గా.

"మందలించటం కాదు సాబ్! యిలాంటి మందబుద్ధుల్ని ఉద్యోగం ఊడబీకి బయటికి పంపాలి!" అన్నాడు సూపర్‌వైజర్.

"ఏం చేసాడు?" ఏమీ ఎరగనట్టు ప్రశ్నించాడు బుల్లెట్.

"యింకా ఏం చేయాలి సాబ్! కస్టమర్స్ కాలింగ్స్‌ను కూడా అటెండ్ చేయకుండా చెత్త చెత్త పుస్తకాలు చదువుతూ కాలక్షేపం చేస్తున్నాడు! బెల్ మ్రోతలు వినిపించి కూడా వినిపించనట్టే నటిస్తున్నాడు!" అన్నాడు ఆ సూపర్‌వైజర్.

అనటంతో సరిపెట్టుకోలేదు అతను.

రూం బోయ్ చేతిలో వున్న ఓ ఇంగ్లీషు నవలను తీసుకుని నేలకేసి కొట్టి "దిస్ ఈజ్ లాస్ట్ అండ్ ఫైనల్ వార్నింగ్! వెళ్ళు.... వెళ్ళి కస్టమర్స్‌కి ఏం కావాలో చూడు!" అని అరిచి హెచ్చరిస్తూ అక్కడ్నుంచి అవతలకి వెళ్ళిపోయాడు.

కళ్ళు నీళ్ళు పెట్టుకున్నాడు రూం బోయ్.

అతన్ని సమయదాయించే ప్రయత్నంలో ఏదో అనబోతూ అప్రయత్నంగా క్రిందికి చూసి వులికిపడ్డాడు బుల్లెట్.

సూపర్‌వైజర్ నేలకేసి కొట్టిన యింగ్లీషు పుస్తకం పేజీలు తెరుచుకుని బోర్లా పడివుంది. దాని పక్కనే పడి వుంది కార్డు సైజు ఫోటో ఒకటి.

ఎవరిదో కాదు ఆ ఫోటో!

బుల్లెట్ మీద లేనిపోని నిందలు వేసి అతన్ని రేప్ కేసులో యిరికించాలని ప్రయత్నించిన యువతిది!

కళ్ళు తుడుచుకుంటూ వంగి, పుస్తకాన్నీ ఫోటోను చేతులతో తీసుకోబోయాడు రూం బోయ్.

ఆశ్చర్యాన్ని అదుపు చేసుకుంటూ అతనికంటే ముందే వంగి ఆ యువతి ఫోటోను అందుకుని మరింత పరిశీలనగా చూసాడు బుల్లెట్.

నో డౌట్!

అంధురాలిగా నటించి తనను అవస్థల పాలు చెయ్యాలనుకున్నది ఆ అమ్మాయే!

సంతోషంతో ఎగిరి గంతులు వేయాలన్న కోరికను బలవంతంగా అదిమిపుంచుకుంటూ ఆ రూం బోయ్ వేపు చూసాడు బుల్లెట్... "ఎవరు బ్రదర్ ఈ బ్యూటీ? ఈమె పేరేమిటి?" అని అడిగాడు.



గాఢంగా నిట్టూర్చాడు రూం బోయ్.

"యింతసేపూ ఆ సూపర్‌వైజర్ చేతిలో ముఖం వాచేలా తిట్లు తినటానికి ఈ అమ్మాయే కారణం సార్! నా మనసులో తిష్టవేసి అనుక్షణం నా మతిని చెదరగొడుతున్న నా ప్రేయసి... నసీమా!" బుల్లెట్ చేతిలోని ఫోటోను తన చేతిలో తీసుకుంటూ అన్నాడు.

ఆశ్చర్యపడ్డాడు బుల్లెట్.

అందగత్తె అయిన నసీమా అనాకారి అయిన ఆ రూం బోయ్‌కి ప్రియురాలంటే నమ్మబుద్ధికాలేదు...

"మీ యిద్దరూ ప్రేమించుకున్నారా?" అని అడిగాడు.

తల అడ్డంగా త్రిప్పాడు రూం బోయ్.

"నాది వన్‌సైడ్ లవ్ సార్! ఎంత ప్రయత్నించినా నసీమా ప్రేమను పొందలేకపోతున్నాను! నేను దగ్గర అవ్వా లని ప్రయత్నం చేస్తున్నకొద్దీ ఆమె నన్ను అసహ్యించు కుంటూ దూరంగా వెళ్ళిపోతోంది! ఆమె జ్ఞాపకాలతో పిచ్చి వాణ్ని అయిపోతున్నాను... అనుక్షణం ఆమె కళ్ళముందు కదలాడుతుంటే... రూం బోయ్‌గా నా బాధ్యతల్ని సక్ర మంగా నిర్వర్తించలేపోతున్నాను!" అంటూ వాపోయాడు.

అసలు విషయం అప్పుడు అర్థం అయింది బుల్లెట్‌కి.

వికారంగా వున్న అతన్ని నసీమా తిరస్కరించటం న్యాయమే... అయినా మనిషిని కాకుండా మనసుకి

ప్రాధాన్యత యివ్వగలిగినే యిటువంటి ప్రియుడు వుండడు.

''చెప్పండి సాబ్! ఏం కావాలి మీకు!'' అన్నాడు ఆ రూం బోయ్ ఫోటోను పుస్తకంలో భద్రంగా దాచుకుంటూ.

శరవేగంతో ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాడు బుల్లెట్.

''నిన్ను చూస్తుంటే నాకు జాలి కలుగుతోంది బ్రదర్! ఎలాగయినా నీ ప్రేమ ఫలించేటట్టు చేయాలని అనిపిస్తోంది!'' అన్నాడు.

ఆశగా మెరిసిపోయాయి అతని కళ్ళు.

అంతలోనే నిరాశ నీలి నీడలు ప్రత్యక్షం అయ్యాయి అతని ముఖం మీద.

''లాభం లేదు సాబ్! నసీమా ఒట్టి గాడీ పిల్ల... ధనాశపరురాలు... ఎలాగయినా డబ్బు సంపాదించి, పై అంతస్థుకు ఎదగాలన్నది ఆమె కోరిక! అందుకు ఎలాంటి తప్పుడు పనులు చేయటానికయినా వెనుకాడదు!

అలా చేయవద్దనీ నేను కష్టపడి పోషిస్తాననీ... ఏలోటూ రాకుండా చూసుకుంటానని ఎన్నోసార్లు నచ్చచెప్పాను! చెప్పిన ప్రతిసారీ నన్ను చీదరించుకుందే తప్ప... నా మాట వినలేదు!'' అన్నాడు నిరుత్సాహంగా.



న్ట్ వర్రీ బ్రదర్! చెప్పేవిధంగా చెబితే ఎవరయినా ను! నేను ప్రయత్నిస్తాను! ఆమెను ఎలాగయినా ను! ఆమె అడ్రసు చెప్పు!'' అన్నాడు బుల్లెట్.

మీరు ఆమెను ఒప్పించగలిగితే ప్రతిరోజూ టే ముందుగా మిమ్మల్నే తలుచుకుంటాను... నేను వున్నంత కాలం మీ పేరు చెప్పుకుంటాను!''

నసీమా అడ్రసు చెప్పాడు రూం బోయ్.

రెట్‌లు తెచ్చిపెట్టమని ఓ కరెన్సీ నోటును అతనికి జిమ్మీతో పాటు లోపలికి వచ్చేసాడు బుల్లెట్.

ఏమిటి గోపీ! ఆ నసీమా విషయంలో ఎందుకంత చూపిస్తున్నావు? ఏమిటి కథ?'' అని అడిగింది

ఫజిల్‌ను చంపిన దుర్మార్గుల మీద పగతీర్చుకునే ం మనల్ని వెదుక్కుంటూ వచ్చింది జిమ్మీ!''

వివరంగా చెప్పాడు బుల్లెట్.

ంటూనే ఆవేశంగా బిగుసుకున్నాయి జిమ్మీ ళ్ళు.

## 10

ల్జీర్ పట్టణపు సరిహద్దులను ఆనుకొని వున్న ల ప్రాంతానికి కొంచెం యివతలగా వుంది ప్పుడే అభివృద్ధి చెందుతున్న ఏరియా.

చౌకగా వచ్చినందువల్ల రెండువేల చదరపు స్థలాన్ని కొని మధ్యలో చిన్న డాబా యిల్లును కట్టి నసీమా... చుట్టూ ముళ్ళ తీగల ఫెన్సింగ్‌ను చేయించి యింటిచుట్టూ వున్న ఆవరణలో అంద పూలతోటను ఏర్పాటు చేసే ఉద్దేశంతో చిన్న మొక్కలను నాటించింది.

ఆ ఏరియాలో అక్కడొకటి అక్కడొకటి విసి దూర దూరంగా నిర్మించబడి వున్నాయి యిళ్లు... పైగా యిళ్ళు యింకా నిర్మాణాన్ని పూర్తి చేసుకో

చీకటి పడిన తరువాత సాధారణంగా ఆ ఏరి అడుగుపెట్టడానికి ఎవ్వరూ యిష్టపడరు.

అక్కడ నివాసం వుంటున్నవాళ్ళు మాత్రం పడటానికి ముందే యిళ్ళకు చేరుకుంటారు!

రాత్రి పదిగంటలు దాటుతుండగా ఆ మొదట్లో వచ్చి ఆగింది ఒక టాక్సీ.

డోర్స్ తెరుచుకుని క్రిందికి దిగింది డ్రయివర్‌కి ఫేర్ చెల్లించి మగరాయుడిలా అడుగు తన డాబా యింటిని సమీపించి, తాళం తెరిచి అడుగుపెట్టి తలుపులు మూసి బోల్టు బిగించింది

సూటిగా బెడ్‌రూంలోకి పోయి హ్యాండ్ టేబుల్ మీదకి విసిరి గోడకు వున్న స్విచ్ ఆన్ చే

లైట్ వెలుతురు చోటు చేసుకుంది ఆ గది



ఆ వెలుతురులో బెడ్ వైపు అడుగులు వేయబోతూ ముందుకు చూసి ఉలిక్కిపడింది నసీమా.

బెడ్ మీద తలగడను అనుకుని వెల్లకిలా పడుకుని వున్న బుల్లెట్‌ను చూడగానే భయంతో వేగంగా కొట్టుకోవటం ప్రారంభించింది ఆమె గుండె.

"మైగాడ్... నువ్వా... నువ్వు... నువ్వు యిక్కడికి ఎలా వచ్చావు? వేసిన తాళం వేసినట్టే వుండగా నువ్వు లోపలికి ఎలా రాగలిగావు?" అంది ఆశ్చర్యాన్ని అదుపు చేసుకుంటూ.

చిన్నగా నవ్వుతూ లేచి కూర్చున్నాడు బుల్లెట్.

"అది వృత్తి రహస్యం బేబీ! చెప్పినా నీకు అర్థం కాదు! ఈ యింటికి రెండు ద్వారాలువున్నాయన్న సంగతి నువ్వు మరిచిపోకూడదు!" అన్నాడు.

అతను వెనుక ద్వారం నుండి లోపలికి ప్రవేశించాడని గ్రహించటానికి ఎంతోసేపు పట్టలేదు నసీమాకి.

అతను ఎందుకువచ్చాడన్నది ఆమెకు తెలుసు!

అయినా తెలియనట్టే అడిగింది "ఎందుకు వచ్చావు?" అని.

"అంధురాలిగా అద్భుతంగా నటించినందుకు నిన్ను అభినందించటానికి వచ్చాను! అలా ఎందుకు నటించవలసి వచ్చిందో... నటించమని నీతో చెప్పినవాళ్ళు ఎవరో తెలుసుకోవాలని వచ్చాను!" అన్నాడు బుల్లెట్.

"చెప్పకపోతే...?" అందామె మొండిగా.

చిన్నగా నవ్వేడు బుల్లెట్.

"చెప్పించటం ఎలాగో నాకు తెలుసు?" అన్నాడు.

ఆలోచిస్తూ అతని ముఖంలోకి చూసింది నసీమా.

అతను యిన్స్‌పెక్టర్‌నూ, పోరులను బోల్తాకొట్టించి ప్పించుకున్న సంఘటన గుర్తుకొచ్చింది ఆమెకి. ంధురాలిగా నటించమని చెప్పి పురమాయించిన వాళ్ళు ుందుగానే చెప్పారు అతన్ని గురించి.. అతని విషయంలో లా జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరించారు.

ఎంత మంచిగా కనిపిస్తాడో... అంత క్రూరమయిన డట అతను.

అవసరం అయితే ఎంతమందిని చంపటానికయినా నుకాడని రాక్షసుడట.

ఆ విషయం గుర్తుకురాగానే మెల్లగా పెరిగి పెద్దది వటం ప్రారంభించింది ఆమె మనసులోని భయం.

ఆ మరుక్షణంలోనే వున్నట్టుండి వెనుదిరిగింది సీమా... చటుక్కున గదిలోంచి బయటకి దూకి లుపుల్ని మూసి వేయాలని అనుకుంది.

అట్టర్ ఫ్లాప్ అయింది ఆమె ప్రయత్నం.

బయటకి దూకిన మరుక్షణం బలంగా తాకింది ఆమె ుఖాన ఒక పిడికిలి.



వ్వుమంది నసీమా.

ద్దువెంటనే గిరగిరా తిరుగుతూ వచ్చి పడింది.

ఆమె వెనుకనే లోపలికి వచ్చి తలుపులు మూసేసింది

"నీ అంచనా తప్పుకాలేదు గోపీ! జిత్తులమారితనంలో నే మించిపోయింది ఈ నసీమా!" అంది తన కిలిని తనే ముద్దుపెట్టుకుంటూ.

తగిలిన దెబ్బ నుండి అప్పుడే కోలుకుంది నసీమా.

తల ఎత్తి ఆ యిద్దరి వంకా భయంగా చూసింది.

"లుక్ బేబీ! నిన్ను హింసించడానికి రాలేదు మేము! ం డబ్బు కోసమే నువ్వు నన్ను ట్రాప్‌లో వేయటానికి త్నించావని నాకు తెలుసు! ఎదుటివాళ్ళు నీకు చ్చిన డబ్బుకంటే రెట్టింపు డబ్బు యిస్తాను! నిజం !" అన్నాడు బుల్లెట్.

అంటూనే కరెన్సీ నోట్లతో కిక్కిరిసివున్న వాలెట్‌ను టకి తీసి ఆమె మీదకి విసిరాడు.

బరువుగా మీద పడిన వాలెట్‌ను చూడగానే ఆశగా రిసాయి ఆమె కళ్ళు... దానిని అందుకుని లేచి బడింది నసీమా.

"మీరు చెప్పింది నిజమే.... డబ్బు కోసమే నేను ఆ చేసాను!" అంది మెల్లగా.

"ఎవరు చేయమన్నారు?"

చెప్పటానికి క్షణకాలం తటపటాయించింది న
''నిజం చెబితే... వాళ్ళు నన్ను చంపేస్తా
హెచ్చరించారు!'' అంది భయం నిండిన కళ్ళతో చు
చూస్తూ.

''డోన్ట్ వర్రీ నసీమా! యిక్కడ మేము యిద్దరం
యింకెవరూ లేరు...! నీ కొచ్చిన ప్రమాదం ఏమీ
చెప్పు! చెపితే యింతకు రెట్టింపు డబ్బు యిస్తాను
అన్నాడు బుల్లెట్.

డబ్బు మాట ఎత్తేసరికి తనకు రానున్న ప్రమా
గురించి మర్చిపోయింది నసీమా.

''అల్జీర్ పట్టణంలో అస్రావ్ ఖాన్‌ని గు
తెలియని వాళ్ళు ఎవరూ వుండరు! అల్జీరియా
ధనవంతులలో అతనిది మూడో స్థానం! అతని భవ
పనిచేసే ఒక వ్యక్తి ఆ మధ్య నన్ను కలుసుకున్నాడు..
పోలికలు చెప్పి మిమ్మల్ని ఎలాగయినా రేప్ కే
యిరికించమని చెప్పి... ఎదురుచూడనంత అమౌంట్

అంతవరకే చెప్పింది నసీమా.

మిగతా విషయాన్ని చెప్పబోతూ బెడ్ రూం
వున్న కిటికీ వైపు చూసి అదిరిపడి వె
దూకబోయింది. ఆమె ప్రయత్నం నెరవేరకముం
ధన్... ధన్.. మంటూ గర్జించింది రివాల్వర్. కిటికీ
దూసుకొచ్చి నసీమా పొట్ట మీద దిగబడింది రి



డు. బుల్లెట్ తల వెంట్రుకలను రాసుకుంటూ
తలకు దూసుకుపోయింది రెండోది. ఎగిరి ప్రక్కకి
కాడు బుల్లెట్. కెవ్వుమని అరుస్తూ
కుపడిపోయింది నసీమా.

ఆ పొట్టమీద రివాల్వర్ గుండు సృష్టించిన రంధ్రం
డి సుడులు తిరుగుతూ వెలుపలికి తన్నుకు రావటం
రంభించింది చిక్కటి రక్తం.

''జిమ్మీ... టేక్ కేర్ ఆఫ్ హర్...!'' అంటూ లేచి
డిగాలిలా బయటకి దూసుకు పోయాడు బుల్లెట్.

అతను డాబా యింటిలోంచి బయటపడి వెనక్కి
రుకునేసరికే... దూరంగా వున్న పొదల వెనక నుండి
ట్టణం దిశగా పరుగులు దీస్తూ కనిపించింది ఒక నల్లటి
రు.

అసహనంగా తల విదిలించాడు బుల్లెట్. రివాల్వర్
యోగించాలన్న ఆలోచనను ఆఖరిక్షణంలో
రమించుకుంటూ వెనుదిరిగి డాబా యింటిముందుకు
చ్చాడు.

అప్పటికే గాయపడిన నసీమాను భుజం మీదకి
త్తుకుని డాబా యింటి వెనక నుంచి బయటపడింది
మ్మీ.

''కమాన్ గోపీ! ఆలస్యం చేస్తే అన్యాయంగా ప్రాణాలు
గొట్టుకుంటుంది ఈ అభాగ్యురాలు.... ఈవెనను

వెంటనే హాస్పిటల్‌లో చేర్పించాలి! నాకు తెలిసిన
ఒకతను ఉన్నాడు! ఎలాంటి అభ్యంతరాలూ చెప్ప
నసీమాను అడ్మిట్ చేసుకుని ట్రీట్‌మెంట్ ఇస్తా
అంటూ అతని సమాధానంకోసం ఎదురుచూడ
వేగంగా పట్టణం కేసి బయలుదేరింది.

మస్తిష్కాన్ని ఆక్రమించుకుని గందరగోళంగా ప
దీస్తున్న ఆలోచనలను ఒకదారిన పెట్టటానికి ప్రయ
కామ్‌గా ఆమెను అనుసరించాడు బుల్లెట్.

# 11

"అస్రాన్‌ఖాన్‌కు ఆల్జీరియా ప్రభుత్వాధిక
విపరీతమయిన పలుకుబడి ఉంది... ఆర్మీ అధి
సయితం అతన్ని గౌరవిస్తారు....! ప్రభుత్వం తరపు
ఎలాంటి ఫంక్షన్‌లో నయినా అతను ముఖ్య అ
హాజరు అవుతుంటాడు. అంతులేని సంపద!
నలుమూలలా కామధేనువుల్లాంటి వ్యాపార సం
పదకొండువుంది అందగత్తెలయిన భా
విపరీతమయిన జీవితం... యిన్ని వుండగా డ
మందులను తయారు చేసి ప్రజలను చంపాల్సిన అ
అస్రాన్‌కు వుంటుందని నేను అనుకోనటం లేదు
అస్రాన్‌ఖాన్‌ని గురించి తనకు తెలిసిన వివ
తెలియజేసింది జిమ్మీ.



చిన్నగా నవ్వాడు బుల్లెట్.

"యిక్కడ నువ్వు ఒక విషయాన్ని మరిచిపోతున్నావు బేబీ! యిన్నివున్నా అస్రామ్‌ఖాన్‌కి లేనిది కూడా ఒకటి వుంది!" అన్నాడు.

జిమ్మీ ఆశ్చర్యంగా చూసింది అతని ముఖంలోకి.

"పదవి! అధికారం...! ఎంత సంపదవున్నా వాటన్నిటిని తలదన్నే పదవీ వ్యామోహం...! అధికార దాహం! వాటిని సొంతం చేసుకోవాలన్న కోరిక కలగాలే గాని, మనిషి ఎంతటి నీచానికయినా దిగజారతాడనటంలో ఆశ్చర్యపడవలసిందేమీ లేదు..." అన్నాడు బుల్లెట్.

అతను చెప్పిందాంట్లో ఆవగింజంత కూడా అతిశయోక్తి లేదనిపించింది జిమ్మీకి.

గాయపడిన నసీమాని ఆ రాత్రే తనకు బాగా పరిచయమున్న ఒక డాక్టర్ నడుపుతున్న ప్రయివేట్ హాస్పిటల్‌లో చేర్పించింది జిమ్మీ! ఆమె వైద్యానికి అయిన డబ్బును ఎరేంజ్ చేసి, రూం బోయ్‌ని నసీమాకి తోడుగా వుంచి, చెప్పవలసిన జాగ్రత్తలన్నీ చెప్పి... తెల్లవారిన తరువాత హోటల్ రూంకి చేరుకున్నారు యిద్దరూ -

"అయితే ఈ విషయాన్ని వెంటనే పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి తెలియజేయటం మంచిదేమో?" అంటూ తన అభిప్రాయాన్ని వెల్లడించింది జిమ్మీ.

తల అడ్డంగా తిప్పాడు బుల్లెట్.

''అందువల్ల ప్రయోజనం వుండదు డియర్! ఎలాంటి ఆధారాలు లేకుండా పోలీసులు మనం చెప్పింది నమ్మరు!'' అన్నాడు.

''మరి ఏం చేద్దాం!''

''చెయ్యాలి జిమ్మీ! ఏదో ఒకటి చెయ్యాలి! ఈ రాత్రే నేను అస్రామ్‌ఖాన్ ఎస్టేట్ భవంతిలోకి పోయి... విషయం ఏమిటో తెలుసుకోటానికి ప్రయత్నిస్తాను. నేను తిరిగి వచ్చేటంత వరకూ నువ్వు ఈ రూంలోనే ఉండు!'' అన్నాడు బుల్లెట్.

''నథింగ్! నేనూ నీవెంట వస్తాను!'' అంది జిమ్మీ.

''అస్రాన్‌ఖాన్ భవంతిలో ప్రవేశించి రహస్యం తెలుసుకోవటం అంటే ... నసీమాను కార్నర్ చేసినంత సులువుకాదు బేబీ! అది చాలా రిస్క్‌తో కూడుకున్న పని... అదృష్టం తల్లక్రిందులయితే అక్కడే సమాధి కావాల్సి వుంటుంది!'' అంటూ ఆమెకు నచ్చచెప్పాలని ప్రయత్నించాడు బుల్లెట్.

''చావంటే నాకు భయం లేదు...! మా అన్నయ్యను చంపిన వాళ్ళ అంతు చూడాల్సిన బాధ్యత నా తల మీద వుంది. ఆ ప్రయత్నంలో నేను ఏమయిపోయినా లెక్క చెయ్యను! నీకు యిష్టమయితే నీ వెంట వస్తాను! లేదంటే ఆ ప్రయత్నం నేను చేసుకుంటాను!'' అంటూ తన నిర్ణయాన్ని డిక్లేర్ చేసింది జిమ్మీ.



ఆమె నిర్ణయాన్ని మార్చటం తన వల్లకాదని గ్రహించి భారంగా నిట్టూర్చాడు బుల్లెట్.

''ఆల్‌రైట్ బేబీ! నువ్వు నా వెంట రావచ్చు! కానీ ఒక షరతు!'' అన్నాడు.

''ఏమిటా షరతు!''

''నేను చెప్పినట్టు వినాలి! మధ్యలో మొండికేసి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకూడదు!'' అన్నాడు.

''ఓ.కె. అగ్రీడ్! కానీ మరో ముఖ్యమయిన విషయం?''

''చెప్పు!''

''అస్రాన్ ఖాన్ ఎస్టేట్‌కి రాత్రిపూటకాదు... పగలు కూడా వెళ్ళవచ్చు!'' అంది జిమ్మీ.

''ఎలా?''

''అస్రాన్‌ఖాన్ ఎస్టేట్‌లో అందమయిన పూలతోట వుంది! ఆ తోటలో ప్రపంచంలోని అన్ని జాతుల పక్షులు పెంచబడుతున్నాయి. వాటిని చూడటానికి విదేశీ టూరిస్టు లను అనుమతిస్తుంటారు మేనేజర్లు! మనం ఏదో ఒక కంట్రీనుంచి వచ్చినట్టు లోపలికివెళ్ళవచ్చు!'' అంది జిమ్మీ.

''గుడ్ అయిడియా!'' అన్నాడు బుల్లెట్.

''అయిడియాలు మగవాళ్లకే కాదు! ఆడవాళ్లకి కూడా వస్తూంటాయి!'' అంది జిమ్మీ నవ్వుతూ.

తనకూడా నవ్వేడు బుల్లెట్.

# 12

సాయంత్రం నాలుగు గంటల సమయంలో అల్జీర్ పట్టణానికి ఉత్తర భాగంలో వున్న అస్రాన్ ఖాన్ ఎస్టేట్ పరిసరాలను సమీపించి ఆగింది ఒక టాక్సీ. ఖరీదయిన దుస్తులు ధరించిన బుల్లెట్, జిమ్మీతో టాక్సీలోంచి క్రిందకి దిగాడు.

టాక్సీ ఫేర్ చెల్లించి ఎస్టేట్ ఎంట్రన్స్‌ను సమీపించారు ఆ యిద్దరూ.

పురాతన కాలంనాటి రాజుల కోట గుమ్మంలా ఎత్తయిన ఎంట్రన్స్ ద్వారం. అందమయిన గ్రిల్స్‌తో తయారుచేయబడిన అయిరన్ గేటుని కవర్ చేస్తోంది ద్వారాన్ని.

చుట్టూ ఎంతదూరం వుందో తెలియని పన్నెండు అడుగుల ఎత్తున నిర్మించబడి వుంది బ్రహ్మాండమయిన కాంపౌండ్‌వాల్. గేటు ముందు నిలబడి వున్నారు నీలిరంగు యూనిఫారాలు ధరించిన గార్డులు.

అప్పటికే ఎస్టేట్ భవంతిలోనూ, అందమయిన ఫ్లవర్ గార్డెన్‌నూ చూడటానికి వచ్చిన సందర్శకులతో సందడిగా వుందా ప్రాంతం.

ఎటువంటి తడబాటు లేకుండా జిమ్మీ చేతులు పుచ్చుకుని హుందాగా అడుగలు వేస్తూ మెయిన్‌గేటును



దాటి విశాలమయిన ఎస్టేట్ ఆవరణలోకి అడుగుపెట్టాడు బుల్లెట్.

ఎంట్రన్స్‌లో వున్న గార్డులు తననూ, జిమ్మీని పట్టిపట్టి పరిశీలించి చూడటం కనుచివరల నుండి గమనించికూడా గమనించనట్టే నటించాడు బుల్లెట్.

ఆ ఆవరణలోకి అడుగుపెట్టిన మరుక్షణంలో విచిత్రమయిన అనుభూతికి గురి అయ్యాయి ఆ ఇరువురి అంతరంగాలు. కనులు చెదరగొట్టే కమనీయ దృశ్యాలు వారికంట పడ్డాయి. ఎటు చూసినా అందమయిన పూల మొక్కలు... ఫలవృక్షాలు... చిన్న చిన్న సరస్సులు... పక్షుల కిలకిలారావాలు... మనసు మైమరిపిస్తున్న రకరకాల పూల సుగంధాలు.

ప్రపంచంలో అటువంటి పూలతోట ఎక్కడా వుండదేమో అనిపించింది బుల్లెట్‌కి. అదీ అల్జీర్ పట్టణంలో వుండటం అతనికి ఆశ్చర్యాన్ని కలిగించింది.

ఒక్క మాటలో చెప్పాలంటే ఇంటర్నేషనల్ ఫ్లవర్స్ అండ్ బర్డ్స్ ఎగ్జిబిషన్ లావుంది అది.

ఆవరణలో అక్కడక్కడా చిన్న చిన్న కాంటీన్స్.... పూలకూ పక్షులకూ అందంగా స్టాల్స్ నిర్మించబడి వున్నాయి.

ముచ్చట పడిన వాళ్ళు రేటు విషయాన్ని పట్టించుకోకుండా పర్చేజ్ చేస్తున్నారు పక్షులనూ,

ఫ్లవర్స్‌నీ... ఆ పూల మొక్కలకి సంబంధించిన విత్తనాలనూ.

అందరితో పాటే వాటి అందచందాలను చూస్తూ జిమ్మీతో పాటు ఒక కాంటీన్ దగ్గరకి పోయాడు బుల్లెట్. రెండు ఛాయ్ ఆర్డర్ చేసి, ఆమెకు ఒక కప్పు యిచ్చి, తన కప్పులో ఛాయ్‌ని కొద్దికొద్దిగా సిప్ చేస్తూ చుట్టూ చూసాడు.

చూస్తూండగానే అతని దృష్టిని ఆకర్షించింది విశాలమయిన ఆవరణ వెనుక భాగన కొంతదూరంలో వున్న మరో అయిరన్ గేట్.

అక్కడ ఆవరణను రెండుగా విభజిస్తూ యినుప ముళ్లతో ఫెన్సింగ్ ఏర్పాటు చేయబడింది.... అవతల వున్న ఆవరణ చివరిలో సినిమా థియేటర్ మాదిరి ఎత్తుగా, వరుసగా కనిపిస్తున్నాయి పెద్ద పెద్ద గొడౌన్స్... వాటికి ఒక పక్కగా ఆగివున్నాయి కొన్ని లారీలు.

ఛాయ్ త్రాగటం ముగించి, జిమ్మీని ఉద్దేశించి ఏదో అడగబోతూ పక్కకి తిరిగాడు బుల్లెట్.

జిమ్మీ లేదక్కడ.

అటూ యిటూ చూసిన బుల్లెట్ కంటికి కనిపించింది ఆమె ఒక ఫ్లవర్ స్టాల్ దగ్గర నిలబడి.

తనలో తానే నవ్వుకుంటూ కప్పు పక్కన పెట్టి సిగరెట్ వెలిగించుకుంటూ ఆమె దగ్గరకి వెళ్ళాడు బుల్లెట్.



అతన్ని గమనిస్తూనే చిరునవ్వు నవ్వింది జిమ్మీ.

"లుక్ గోపీ! ఆ మార్జిక్‌బర్ ఫ్లవర్స్ అందంగా అద్భుతంగా వున్నాయి కదా! వెరీ బ్యూటీ ఫుల్!" అంటూ రకరకాల పూలతో తయారు చేయబడిన ఒక పూల గుత్తిని అందుకోబోయింది.

చటుక్కున ఆమె చేతిని పుచ్చుకుని పక్కకి లాక్కుపోయాడు బుల్లెట్. "ఎంతయినా ఆడదానివేనని నిరూపించుకున్నావు డియర్! మనం పూలుకొనటానికీ... పక్షుల పలుకులు వినటానికీ రాలేదు మనం యిక్కడికి... విజిటింగ్ అవర్స్ అయ్యే లోపున మనం యిక్కడే సెటిల్ అయిపోవాలి! ఎవరికంటా పడనిచోట దాక్కోవాలి! అండర్‌స్టాండ్!" అన్నాడు.

తలవూపింది జిమ్మీ.

"గుడ్! అటు చూడు! ఆ కనిపిస్తున్న గొడౌన్స్ గురించి నీకేమయినా తెలుసా?" అని అడిగాడు బుల్లెట్.

"అస్రావ్‌ఖాన్‌కి ఇంపోర్టెడ్ బిజినెస్‌లు చాలా వున్నాయి! వాటి స్టాక్‌కి సంబంధించిన గొడౌన్లు అయివుంటాయి అవి!" అంది.

ఆమె చెబుతుండగానే.... రాత్రి ఏడుగంటలకు విజిటింగ్ అవర్స్ పూర్తి అవుతాయని మైక్‌లో అనౌన్స్ చేయబడింది.

అప్పుడు ఆరుగంటలయింది టైం.

మరో గంటలో... ఎవరికంటా పడకుండా దాగు ప్రదేశం కోసం అన్వేషిస్తూ జిమ్మీతో పాటు అవ అంతటా తిరగటం ప్రారంభించాడు బుల్లెట్.

అరగంట తరువాత అతని దృష్టిని ఆకర్షించా ఆవరణలో ఒక మూలగా నిలబెట్టబడి వున్న పెద్ద వెదురు బుట్టలూ... ప్లాస్టిక్ డ్రమ్ములూ.

అక్కడ బొత్తిగా జనం లేరు.

ఫ్లవర్ గార్డెన్ సిబ్బంది కంట పడకుండా... అటు యిటూ తిరుగుతున్నట్టే తిరిగి, జిమ్మీతో పాటు ఆ ప్లా డ్రమ్ముల చాటుకి పోయి కూర్చున్నాడు బుల్లెట్.

## 13

ఏడుగంటలు సమయంలో నిలిపివేయబడిం సందర్శకుల ఎంట్రన్స్. మరో పది నిముషాలలో దగ్గర రిక్వెస్ట్ చేస్తూ స్ట్రిక్ట్‌గా సందర్శకులను బయటకి పం మెయిన్ గేటును క్లోజ్ చేసేసారు గార్డులు.

అంతవరకు ఎంతో సందడితో కళకళలాడిన ఆ ఆవరణ నిశ్శబ్దంలో మునిగిపోయింది.

"గాలి ఆడటం లేదు గోపీ! వూపిరి సలపటం లేదు యింకెంత సేపు యిక్కడ కూర్చోవాలి!" చెమటతో తడి పోయిన ముఖాన్ని లూజు షర్ట్‌తో తుడుచు కుంటూ అసహనంగా యిబ్బందిని బయటపెట్టింది జిమ్మీ.



ఆమె లాగా పైకి చెప్పకపోయినా యించుమించు అటువంటి అవస్థనే ఎదుర్కొంటున్నాడు బుల్లెట్... సిగరెట్ వెలిగించుకోవాలన్న కోరికను బలవంతంగా అదిమి పెట్టుకుంటూ... ధారలు కట్టి కారుతున్న చెమటను లెక్క చేయకుండా ఓపిగ్గా కూర్చున్నాడు.

అతని నుండి ఎలాంటి సమాధానం రాకపోవటంతో అసహనానికి గురి అయింది జిమ్మీ.

"అడిగిందానికి సమాధానం చెప్పవేం? అసలు ఏమిటి నీ ఉద్దేశం? నన్ను యిలా వుక్కలో వుంచి వుక్కిరి బిక్కిరి చేసి చంపాలనుకుంటున్నావా?" అంది సీరియస్‌గా.

ఉలికిపడ్డాడు బుల్లెట్.

"మూసెయ్ బేబీ! అర్జంటుగా నోరు మూయకపోతే మూతి పగులుద్ది!" అంటూ టపీమని ఆమె నెత్తిన ఒక మొట్టికాయ వేశాడు.

నిజంగానే మాడు అదిరినట్టు అనిపించింది జిమ్మీకి. కొద్దిగా పక్కకి జరిగి కిక్కురుమనకుండా కూర్చుంది. మొట్టికాయ పడిన ప్రదేశాన్ని అరచేత్తో రుద్దుకుంటూ.

అవరణంలోంచి వినవస్తున్న బూట్ల శబ్దాన్ని కేర్‌ఫుల్‌గా వింటూ గార్డ్‌ల వునికిని అంచనా వేయటం ప్రారంభించాడు బుల్లెట్.

సందర్శకులు నిష్క్రమించటంతో పాటే ఆ అవరణలోని చెట్లకూ, స్టాల్స్‌కూ అరేంజ్ చేయబడిన

లైటింగ్ ఆఫ్ చేయబడింది. ఎస్టేట్ భవంతిలో తప్ప ఆవరణలో పెద్ద వెలుతురు లేదు.

ఆ ఎస్టేట్‌కి కరెంట్ సప్లయ్ చేసేందుకు ఆవరణలో ఒక చోట ప్రత్యేకమయిన ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేయబడింది. ఆవరణలో తిరుగుతున్నప్పుడే ఆ విషయాన్ని గమనించాడు బుల్లెట్.

భవంతి వెలుపల వున్నంత కాపలా లోపల భాగంలో లేదు... డ్రమ్ములచాటునుండి ముందుకు తొంగిచూసిన బుల్లెట్‌కి కనిపించారు ట్రాన్స్‌ఫారం సమీపంలో నిలబడి వున్న యిద్దరు గార్డులు.. వాళ్ళు కాక గొడౌన్స్‌కి వెళ్ళే ఎంట్రన్స్‌లో మరో యిద్దరు వున్నారు.

''యిక నావల్ల కాదు! నేను యిక్కడ వుండలేను!'' రాత్రి పదిగంటలు దాటుతుండగా డిక్లేర్ చేసింది జిమ్మీ.

వెంటనే లేచి నిలబడబోయింది.

ఆమె బుజం మీద చేయవేసి అదుముతూ లేవకుండా చేసాడు బుల్లెట్.

''శత్రువుల స్థావరంలోకి ప్రవేశించటం అంటే శ్రమతో కూడుకున్న పని అని ముందే హెచ్చరించాను! ఆమాత్రం ఓపికలేని దానివి ప్రతీకారం చెల్లించుకుంటానని ప్రగల్భాలు ఎందుకు పలికావు!'' అన్నాడు మెల్లగా.

అతని దెప్పి పొడుపు మాటలకు చివుక్కుమంది జిమ్మీ మనసు... మాటకు మాట బదులు యివ్వాలని



వచ్చిన ఆవేశాన్ని బలవంతంగా అదుపుచేసుకుంటూ ఉక్రోషంగా చూసింది అతని ముఖంలోకి.

ఆమె భావలను పసిగట్టి చిన్నగా నవ్వాడు బుల్లెట్. రిస్ట్ వాచ్‌లో టైం చూసుకుంటూ ఓపిగ్గా మరో గంట గడిపాడు ఆ డ్రమ్ముల చాటున.

పదకొండు గంటలయింది టైం.

'గెట్ రెడీ జిమ్మీ! ఫైటింగ్‌లో ఆరితేరిన నీ చేతులకు పనికల్పించబోతున్నావు! శత్రువుల మీద పగతీర్చు కునేందుకు నాంది పలకబోతున్నావు!'' అంటూ సాక్స్‌లో అమర్చుకున్న డాగర్ బయటకి లాగి ప్లాస్టిక్ డ్రమ్ములు మీద పెద్దగా శబ్దాన్ని సృష్టించాడు.

అతని ఉద్దేశాన్ని అర్థం చేసుకుంటూనే మరింతగా ముడుచుకుని కూర్చుంది జిమ్మీ.

ఆ శబ్దం వింటూనే ఉలిక్కిపడ్డారు ట్రాన్స్‌ఫారం దగ్గరున్న గార్డులు... చేతుల్లోని మెషిన్ గన్స్ ఎత్తి పట్టుకుని చుట్టూ చూడటం ప్రారంభించారు.

డ్రమ్ముల మీద మరోసారి శబ్దం చేసాడు బుల్లెట్.

ఈసారి చివ్వున తలలు తిప్పి అటు చూసారు ఆ గార్డులు.

శబ్దం వినిపించిన చోటును గుర్తించే ప్రయత్నంలో వేగంగా అడుగులు వేస్తూ ముందుకు వచ్చేసారు.

పిడికిళ్ళు బిగించి స్ప్రింగ్‌ల్లా వుఉండుంచుకు కూర్చున్నారు బుల్లెట్, జిమ్మీలు.

ఆ గార్డ్‌లు యిద్దరూ డ్రమ్ములకు మధ్యకి అడు పెట్టగానే మెరుపువేగంతో లేచి బలంగా గుద్దారు వా మెడమీద. జివ్వుమన్నాయి గార్డ్‌ల మెడ నరాలు. కను ముందు రంగు రంగుల నక్షత్రాలు ప్రత్యక్షం అయ్యాయి..

మెడ ఎముకలు విరిగిపోయినంత బాధతో బిగ్గరగా అరవాలని యింత లావున తెరిచిన నోళ్ళను తెరిచినట్లే స్పృహతప్పి నేలకూలిపోయారు.

ఆలస్యం చేయకుండా ఆ యిద్దర్నీ ఎత్తి ఖాళీ డ్రమ్ములలోకి చేర్చాడు బుల్లెట్.

ఆ తరువాత డ్రమ్ముల చాటునుండి పాకుతూ ట్రాన్స్‌ఫారం దగ్గరకివెళ్ళాడు జిమ్మీతో పాటు.

రెండే రెండు నిముషాలలో ట్రాన్స్‌ఫార్మర్‌ను పనికిరాకుండా చేసాడు బుల్లెట్. ఫ్యూజ్ కారియర్‌లను పగలగొట్టి ఎస్టేట్ అంతటినీ అంధకారంలో ముంచేసాడు.

ఆ ట్రాన్స్‌ఫారంను బాగుచేయాలంటే ఎంతలేదన్నా మూడు గంటల టైం పడుతుంది.

ఈలోగా తన పని పూర్తి చేసుకోవాలి!

కనులు చికిలించుకుంటూ గోడవున్స్‌కి వెళ్ళే గేటు వైపు చూసాడు బుల్లెట్.



కదలకుండా గేటు దగ్గరే నిలబడి వున్నారు ఆ యిద్దరు గార్డ్‌లు. కరెంట్ పోవటంతో తమకు సంబంధంలేదన్నట్లు సిన్సియర్‌గా నిర్వర్తిస్తున్నారు తమ డ్యూటీని.

నిశ్శబ్దంగా అడుగలు వేసుకుంటూ చెరో పక్క నుండీ వారి వెనక్కి చేరుకున్నారు బుల్లెట్, జిమ్మీలు... రెండే రెండు దెబ్బల్లో ఆ యిద్దర్నీ స్పృహ తప్పించి పక్కకి లాగేసారు.

లోపలికి వెళ్ళటానికి లైన్ క్లియర్ అయింది.

చీకటి ఆ యిద్దరికీ రక్షణ కవచం అయింది.

వేగంగా అడుగులు వేసుకుంటూ గోడవున్స్‌ను సమీపించారు యిద్దరూ... తన హస్త లాఘవంతో గోడవున్స్‌కి వేయబడిన తాళాలను తెరచి జిమ్మీతో పాటు లోపలికి పోయాడు బుల్లెట్.

# 14

విశాలమయిన సినిమా థియేటర్‌లా వున్న ఆ గొడవున్ చుట్టూ నీట్‌గా పేర్చబడి వున్నాయి పెద్ద పెద్ద చెక్క పెట్టెలు. వాటికి పక్కనే వున్నాయి గోనెలో నీట్‌గా పేక్ చేయబడిన బండిల్స్.

జపాన్‌కి చెందిన ఒక షూ కంపెనీ ట్రేడ్‌మార్క్ ముద్రించబడి వుంది వాటి మీద.

''నేను చెప్పలేదూ!... అస్రామ్‌కి ఇంపోర్టెడ్ బిజినెస్‌లు చాలా వున్నాయి!'' అంటూ ఇంకా ఏదో చెప్పబోయింది జిమ్మీ.

ఆమెను కామ్‌గా వుండమని సైగ చేసాడు బుల్లెట్.

చెక్కపెట్టెల్ని సమీపించి... అందుబాటులో కనిపించిన ఒక యినుపచువ్వనం అందుకుని ఒక చెక్కపెట్టెను ఓపెన్ చేసాడు. అట్టపెట్టెల్లో పేర్చబడిన ఖరీదయిన లేటెస్ట్ మోడల్ షూస్ కనిపించాయి అతనికి.

''నువ్వు ఎంతవెదికినా యిక్కడ యివి తప్ప యింకేమీ కనిపించవు... నేను ముందే చెప్పానుగా! డూప్లికేట్ మెడిసన్స్ తయారు చేయాల్సిన అవసరం అస్రామ్‌ఖాన్‌కి లేదు!'' బుల్లెట్ ముఖంలోకి అసహనంగా చూస్తూ మరోసారి మెల్లగా తన అభిప్రాయాన్ని బయటపెట్టింది జిమ్మీ.

ఆమె అభిప్రాయాన్ని అవగింజంత కూడా పట్టించుకోలేదు.

అట్టపెట్టెలో వున్న షూను ఒకదాన్ని బయటకి లాగి అటూ ఇటూ త్రిప్పి పరిశీలిస్తూ హీల్‌భాగాన్ని పక్కకి జరిపాడు.

అతడి ప్రయత్నం వృధా కాలేదు!

జరపగానే పక్కకి జరిగింది ఆ షూ హీల్.



దాని అడుగున వున్న డొల్లలోంచి బయట పడ్డాయి పాలిథిన్ బేగ్‌లో పేక్ చేయబడిన 'ఫోర్స్-బి' కాప్సుల్స్.

నరాల బలహీనతను తగ్గించేందుకు ఉపయోగించే మెడిసన్స్ అది... సామాన్య పౌరులు కూడా ఉపయోగించటానికి వీలయిన ఖరీదులో వుండే కాప్సూల్స్...

వాటిని డూప్లికేట్ చేయటం ద్వారా... ఏ రకమయిన వ్యాధిని ప్రజలకు కలిగించాలనుకున్నాడో అస్రామ్.

బుల్లెట్ చేతులలోని కాప్సూల్స్‌నం చూసి విపరీతమయిన ఆశ్చర్యంతో యింత లావున నోరు తెరిచింది జిమ్మీ. ప్రభుత్వంలో తనకున్న పలుకుబడిని ఆధారం చేసుకుని అస్రాన్ ఎంతటి నీచానికి పాల్పడ్డాడో అప్పుడు అర్థమయింది ఆమెకి.

అదే సమయంలో వున్నట్టుండి వినిపించింది లారీ అలికిడి.

ఉలికి పడ్డారు బుల్లెట్, జిమ్మీలు.

ఆలస్యం చేయకుండా జిమ్మీని ఒక చెక్కపెట్టె చాటుకు నెట్టి తను మరో చెక్కపెట్టె వెనక్కి దూకాడు బుల్లెట్.

అతను చూస్తుండగానే గోడవున్ కార్నర్‌లోవున్న ఒక చెక్కపెట్టె దానంతట అదే పక్కకి జరిగింది... పసుపు రంగు ఫైలు నొకదాన్ని పుచ్చుకుని అండర్ గ్రౌండ్‌లోంచి బయటకి వచ్చాడు ఒక సూట్‌వాలా చేతులలోని ఫైలును

ఓపెన్ చేసి పరిశీలిస్తూ ఎం(ట్రన్స్ వైపు కాకుండా గోడవున్‌లో మరో వైపున వున్న ద్వారంకేసి అడుగులు వేయటం ప్రారంభించాడు.

ఆ గొడవున్‌లోంచి అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్ళేందుకు మార్గం ఒకటి వుందని తెలియజేసినందుకు వెంటనే అతన్ని వెనక్కి పిలిచి అభినందించాలన్న కోరిక ఒకటి అమిత వేగంతో అడుగుపెట్టింది బుల్లెట్ అంతరంగంలోకి.

ఏదో ఆలోచన వచ్చి కలవరపడిపోతూ అతని ముఖంలోకి చూసింది జిమ్మీ.

''మునిగిపోయాం గోపీ! అతను బయటకి వెళ్ళాడంటే నిలువునా మునిగిపోతాయి మన కొంపలు.... ఉద్ధరం పట్టుబడి ఈ ఎస్టేట్‌లోనే కాపురం పెట్టాల్సి వస్తుంది!'' అని హెచ్చరించింది గాభరాగా.

ఆ మాట వింటూనే ఝల్లుమంది బుల్లెట్ గుండె.

నిజమే!

అతను బయటకి వెళ్ళటం అంటూ జరిగితే అట్టర్ ప్ అవుతాయి తమ ప్రయత్నాలు. మెడిసన్స్ తయారు యబడుతున్న లాబొరేటరీ, ఫ్యాక్టరీలను గురించి లుసుకునే అవకాశాలు శాశ్వతంగా దూరం ఖుపోతాయి.

అటువంటి ఆలోచన రాగానే అరక్షణం కూడా స్యం చేయలేదు బుల్లెట్.



''ఎక్కడికి పోతున్నావు బ్రదర్! బయటకి వెళ్ళాలనుకుంటున్నావా!'' అంటూ చెక్క పెట్టెనుంచి ఇవతలకి వచ్చి నాలుగు అంగల్లో ఆ వ్యక్తి సమీపానికి పోయాడు.

''ఏ యే ఊరికి ఎంత సరుకు పంపాలో లిస్టు తయారయింది... బాస్‌ని కలుసుకొని సంతకం తీసుకోవాలి!'' అన్నాడు ఆ సూట్ వాలా.

అంటూనే సడన్‌గా ఏదో అనుమానం వచ్చినట్టు చివ్వున వెనుదిరిగాడు.

ఎదురుగా కనిపించిన బుల్లెట్‌ను గమనిస్తూనే ఈడ్చి ముఖంమీద గుద్దినట్టు అదిరిపడ్డాడు అతను.

''హేయ్! హూ ఆర్ యూ? లోపలికి ఎలా వచ్చావు?'' అంటూ గాభరాగా ప్రశ్నించాడు.

''చెప్పమంటావా బ్రదర్! నేను లోపలకి ఎలా వచ్చానో నిజంగానే చెప్పమంటావా?'' అన్నాడు బుల్లెట్.

అంటూనే మెరుపులా కదిలి... శక్తినంతా పిడికిల్లో యిముడ్చుకుని బలంగా కొట్టాడు అతని ముఖంమీద.

'ఫట్' మంటూ వెలువడింది ఒక శబ్దం.

అదిరిపోయింది ఆ వ్యక్తి ముఖం.

వెర్రిగా అరిచాడు అతను.

గుద్దు వెంటనే వెనక్కి తూలి నాలుగు అడుగుల అవతల పడ్డాడు.

జారిపోయింది అతని చేతులలోని ఫైలు.

ముక్కు దూలం అదిరి రక్తం పెదవుల మీదకి జారటం ప్రారంభించింది.

బాధతో విలవిలలాడుతూ ... బిగ్గరగా అరుస్తూ తన సహచరులను పిలిచే ఉద్దేశంతో యింత లావున నోరు తెరిచాడు ఆ వ్యక్తి.

మరోసారి అరిచే అవకాశాన్ని అతనికి యివ్వలేదు బుల్లెట్.

ఒక్క గంతలో అతన్ని సమీపించి... చేతిని కత్తిలా బిగించి అతని మెడమీద కొట్టి స్పృహ తప్పించాడు. ఆ తరువాత అతన్ని గన్నీ సాంపిల్స్ చాటున ఈడ్చి చేతులు దులుపుకున్నాడు.

అతని చర్యలను గమనించిన జిమ్మీ శరీరం అప్రయత్నంగా జలదరించింది.

నసీమా అన్న మాటలలో అతిశయోక్తి లేదు....

మృదువుగా, ముచ్చటగా మాట్లాడే అతనిలో కావల్సినంత కరకుదనం, కాఠిన్యం వున్నాయి అనిపించింది.

అక్కడ నుండి అండర్‌గ్రౌండ్‌లోకి పోతూ కనిపించాయి మెలికలు తిరుగుతున్న మెట్లు. ఆ మెట్ల మీదుగా అండర్ గ్రౌండ్‌లో వున్న విశాలమయిన హాలులోకి అడుగుపెట్టారు బుల్లెట్, జిమ్మీలు.



బుల్లెట్ ఊహించినట్టు లాబొరేటరీలాంటి దేమీ లేదక్కడ. గొడవున్ మాదిరిగానే రకరకాల ట్రేడ్‌మార్క్‌లతో వున్న చెక్కపెట్టెలు కనిపించాయి.

"మైగాడ్! ఈ అస్రామ్‌ఖాన్ అల్జీరియా దేశాన్ని నామరూపాలు లేకుండా చేయడానికి కంకణం కట్టుకున్న ట్టున్నాడు గోపీ! లేకపోతే యింత భారీ ఎత్తున డూప్లికేట్ మందులు ఎందుకు తయారు చేయిస్తాడు?" ఆశ్చర్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతూ అంది జిమ్మీ.

చిన్నగా తలపంకించాడు బుల్లెట్.

"డోన్ట్ వర్రీ జిమ్మీ డియర్! మానవ నాశనాన్ని కోరేవాళ్ళు ఎవరయినా సరే ఎంతోకాలం ఈ భూమ్మీద మనుగడ సాగించలేరు! అస్రామ్ పథకాలను ఎలా త్రిప్పికొట్టాలో నాకు తెలుసు!" అన్నాడు.

అదే సమయంలో చెక్కపెట్టెలను పేక్ చేయటంలో బిజీగా వున్న వ్యక్తులలో ఒక వ్యక్తి యథాలాపంగా తలత్రిప్పి చూసాడు మెట్లవేపు.

చూస్తూనే చటుక్కున లేచి నిలబడి "ఎవరు? ఎవరు మీరు?" అంటూ అరిచాడు.

అతని అరుపులను విన్న మరుక్షణంలో గాభరాపడుతూ లేచారు మిగతా వ్యక్తులు... "పట్టు కోండి... ముందు ఆ యిద్దర్నీ పట్టి బంధించం!" అని ఒకరినొకరు హెచ్చరించుకోవటం ప్రారంభించారు.

చివ్వున వెనుదిరిగాడు బుల్లెట్.

''కమాన్ జిమ్మీ డియర్... లెటజ్ వెకేట్ దిస్ ప్లేస్ యిమిడియట్లీ!'' అంటూ ఆమె చేయి అందుకుని తిరుగుడు మెట్ల మీద పైకి ఎక్కటం ప్రారంభించాడు.

''పారిపోతున్నారు...! పట్టుకోండి వాళ్ళని! వీలుకాకపోతే కాల్చిపారేయండి!'' ఖంగ్‌మంటున్న కంఠంతో ఆర్డర్స్ జారీ చేసాడు ఒక వ్యక్తి. అతని ఆదేశాలను వెంటనే అమలు జరిపారు మిగతా వ్యక్తులు.

రైఫిల్స్ అందుకొని ''షూట్ దెమ్... కిల్ దెమ్!'' అని అరుస్తూ వరసపెట్టి ప్రయోగించటం ప్రారంభించారు.

ధన్... ధన్... ధన్... మంటూ వికృతంగా గర్జిస్తున్న రైఫిల్స్ మ్రోతలతో దద్దరిల్లిపోతోంది అండర్‌గ్రౌండ్.

అమిత వేగంతో మెట్లు ఎక్కుతూ జిమ్మీతో పాటు పైకి చేరుకున్నాడు బుల్లెట్.

వెంటనే షూ హీల్ అడుగునుంచి బయటకి తీసాడు నాలుగు మెటల్ కాప్సూల్స్‌ని... వాటిని ఒక పక్కకి వున్న బుడిపెలను గట్టిగా అదిమి అండర్‌గ్రౌండ్‌లోకి విసిరి, జిమ్మీ చేయిపుచ్చుకుని గోడవున్ లోంచి బయటకి పరుగుదీసాడు.

అతను గోడవున్ బయటకి చేరుకుంటూండగా వికృతమయిన శబ్దాలను సృష్టిస్తూ ప్రేలిపోయాయి మెటల్ కాప్సూల్స్.



భూకంపం వస్తున్నట్టు దద్దరిల్లిపోయింది గోడవున్. దానిని అనుకుని వున్న గోడవున్‌లు కూడా కంపించిపోయాయి.

ఆ అదుటుకు ఎత్తివిసిరేసిన గడ్డిబొమ్మల్లా గాలిలోకి లేచి... వందగజాల దూరంలో చెరోపక్కా నేల మీద పడిపోయారు బుల్లెట్, జిమ్మీలు.

బుల్లెట్ అనుకున్నట్టే జరిగింది

కంటికి కనిపించని రాక్షస పాదం ఏదో బలంగా అణగద్రొక్కుతున్నట్టు గోడవున్స్ అన్నీ అండర్‌గ్రౌండ్‌లోకి దిగిపోయాయి. ఆ డూప్లికేట్ మందుల స్టాక్ మొత్తం నామరూపాలు లేకుండా పోయింది. నల్లటి పొగలతో పాటు ఘాటయిన మందుల వాసన గాలిలో వ్యాపించటం ప్రారంభించింది.

దుస్తులకు తగిలిన దుమ్మును దులుపుకుంటూ జిమ్మీతో పాటు లేచి నిలుచున్నాడు బుల్లెట్.

అస్రాన్‌ఖాన్ ఊహించని దెబ్బ అది.

దాని నుండి తేరుకోటానికి అతనికి కొంత టైం పడుతుంది.

ఈలోగా లేబొరేటరీ ఎక్కడుందో కనిపెట్టగలిగితే తను వచ్చిన పని పూర్తి అవుతుంది... అని తనలో తానే అనుకున్నాడు బుల్లెట్.

అదే సమయంలో... గోలగోలగా అరుస్తూ ఎస్టేట్

భవంతులులోంచి బయటపడి ఆయుధాలతో పరుగున అటు రావటం ప్రారంభించారు కొంతమంది గార్డులు.

అరక్షణం కూడా ఆలస్యం చేయకుండా అక్కడ్నుంచి కదిలాడు బుల్లెట్.

జీమ్మీ జేయి పుచ్చుకుని వేగంగా పరుగులు దీస్తూ పోయి ఒక లారీ ఎక్కి స్టార్ట్ చేసాడు. మరుక్షణంలో వికృతమయిన యింజన్ మ్రోతలను వెలువరిస్తూ ముందుకు దూకింది లారీ... పరుగు పరుగున వస్తున్న గార్డ్‌లను చెల్లాచెదరుగా చేస్తూ ఫ్లవర్ గార్డెన్ మీదుగా ఆ ఆవరణలోనుండి బయటకి దూసుకుపోయాడు.

# 15

"మీరే!... ఈ అనర్థానికంతటికీ మీరే కారణం? మీ అసమర్థత వల్లనే కోట్ల విలువ చేసే మెడిసన్స్ మట్టిపాలు అయ్యాయి! ఇండియా నుంచి వచ్చిన ఆ ఏజెంట్‌కి మన రహస్యాలు తెలిసిపోయాయి!" పట్టరాని ఆగ్రహంతో వూగిపోతూ తన అనుచరుల మీద విరుచుకు పడ్డాడు అస్రామ్‌ఖాన్.

సమాధానం చెప్పకుండా తలలు దించుకున్నారు ఎదురుగా నిలబడిన అతని అనుచరులు అందరూ.

నోరు తెరిచి ఏదో ఒకటి చెప్పదలుచుకుంటే ఏం జరుగుతుందో వాళ్ళకి బాగా తెలుసు.



సమర్థులను ఎంతగా మెచ్చుకుంటాడో అసమర్థులను అంతగా చీదరించుకుంటాడు అస్రామ్. చేతగాని వాళ్ళని వదిలించుకుని వెంటనే చేతులు దులుపుకుంటాడు.

వదిలించుకోవటం అంటే కామ్‌గా ఖతం చేయటం అన్నమాట. "చెప్పండి! యిలా ఎందుకు జరిగిందో సమాధానం చెప్పండి!" అని అరిచాడు అస్రామ్ మరోసారి.

అప్పటికీ నోరు మెదపలేదు అతని అనుచరులు.

వాళ్ళ అవస్థను గమనించి వెంటనే కలుగ చేసుకున్నాడు ఒక పక్కగా కూర్చున్న మిస్టర్ టైగర్.

"టేకిట్ ఈజీ మిస్టర్ అస్రామ్! జరిగిన దారుణానికి ఆ డర్టీ బుల్లెట్ ట్రిక్సే కారణం గానీ... మీ వాళ్ళ అసమర్థత మాత్రం కాదు! నీకు కలిగిన ఈ నష్టాన్ని పూడ్చటం ఎలాగో నాకు తెలుసు! జరిగిందాన్ని మరిచిపో! మీ వాళ్ళకు ధైర్యం నూరిపోసి కర్తవ్యాన్ని వివరించు!" అన్నాడు.

గంభీరంగా తలపంకించాడు అస్రామ్‌ఖాన్.

"నేను చెప్పేది జాగ్రత్తగా వినండి! జరిగిన భారీనష్టాన్ని గురించి తలుచుకుంటూ మనం కృంగిపోవాల్సిన అవసరం ఎంతమాత్రం లేదు... ఈ నష్టం సముద్రంలో నీటి బిందువులాంటిది... నాశనం చేయబడిన మెడిసన్స్ స్థానంలో తయారు కావటానికి యింకో పదిహేను రోజులు పడుతుంది. ఆ తరువాత అల్జీరియా అంతటా ప్రజలను రెచ్చగొట్టి ప్రభుత్వం మీదకి ఉసిగొల్పవలసి వుంది,

ఈలోగా ఎలాగయినా ఆ బుల్లెట్‌ను మీరు బంధించాలి... లేదా చంపి శవాన్నయినా తీసుకురావాలి! దట్ ఈజ్ వెరీ ఇంపార్టెంట్!'' అన్నాడు.

''అలాగే బాస్... మీరు చెప్పినట్టే చేస్తాం! మా ప్రాణాలు ధారబోసి అయినా అ బుల్లెట్‌ను బంధిస్తాం! పెడరెక్కలు విరిచి కట్టి మీ పాదాల ముందు పడవేస్తాం!'' మాట్లాడే అవకాశం లభించటంతో ఉత్సాహంగా అన్నాడు ఒక వ్యక్తి.

''గుడ్!... వెళ్ళండి! అందరూ వెళ్ళండి! బుల్లెట్నీ అతని వెంట వున్న అమ్మాయినీ బంధిచటమో హతమార్చటమో చేసిన తరువాత నా ముందుకు రండి! అంతవరకూ మీ ముఖాలు నాకు చూపించవద్దు!'' అంటూ స్ట్రిక్ట్‌గా ఆర్డర్స్ జారీ చేసాడు అస్రామ్‌ఖాన్.

''యస్ బాస్...!'' అంటూ వంగి వంగి సలాములు చేస్తూ ఆ హాల్లోంచి బయటకి వెళ్ళిపోయారు అస్రామ్ అనుచరులు అందరూ.

''వెల్ మై డియర్ ఫ్రెండ్! యిక్కడి వ్యవహారాలను నీ అనుచరులు చూసుకుంటారు! యిక మన పనుల్లో మనం బిజీగా వుంటే బాగుంటుంది!'' అన్నాడు టైగర్.

తలపంకించాడు అస్రామ్‌ఖాన్.

ఆ మరుక్షణంలో యిద్దరూ లేచి ఆ హాలుకి మరోవైపున వున్న ద్వారం గుండా బయటకి నడిచారు.



# 16

అస్రామ్‌ఖాన్ ఎస్టేట్ భవంతులకు నాలుగు ఫర్లాంగుల దూరంలో రోడ్ ప్రక్కన వున్న గుబురు పొదలు వెనుక మాటు వేసారు బుల్లెట్, జిమ్మీలు.

రెండు రోజులుగా అక్కడ్నుంచి అవతలకి కదలకుండా ఓపిగ్గా నిరీక్షించ సాగాడు బుల్లెట్. జిమ్మీ మాత్రం ఒకసారి టౌన్‌లోకి వెళ్ళి తమకు అవసరం అయిన ఒక స్పోర్ట్స్ కారునూ రెండు రోజులకు సరిపడే రెడీమేడ్ ఫుడ్స్‌ను తీసుకుని వచ్చింది.

బుల్లెట్ అంచనా ప్రకారం ఎస్టేట్ భవంతుల నుండి ఏ వాహనం బయటికి వచ్చినా ఆ రోడ్ మీదిగానే రావాలి! అక్కడికి మరో ఫర్లాంగ్ దూరంలో వుంది నాలుగు రోడ్ల జంక్షన్... సిటీలోంచి బయట పడి ఎక్కడికి వెళ్ళాలన్నా ఖచ్చితంగా ఆ జంక్షన్ టచ్ చేయాలి.

అంతకు మించి మరో మార్గం లేదు.

అస్రామ్ ఖాన్ భవంతిలోనే వుండి వుంటే ఏదో ఒక సమయంలో అటురాక తప్పదు... తన కంట పడక తప్పదు. అందుకే విసుగునూ, అసహనాన్ని లెక్క చేయకుండా ఓపిగ్గా అక్కడ నిరీక్షిస్తున్నాడు బుల్లెట్.

రెండో రోజు చీకటి పడుతుండగా ఫలించింది అతని నిరీక్షణ.

సముద్రపుటలల మీద వుయ్యాల వూగుతున్న ఓడలాంటి ఒక క్రీమ్ కలర్ పెద్ద కారులో అటు వచ్చాడు అస్రామ్‌ఖాన్.

బైనాక్యులర్స్‌లో చూస్తున్న బుల్లెట్‌కి అతని పక్కనే కూర్చుని వుండి కనిపించాడు టైగర్.

డూప్లికేట్ మెడిసన్స్ తయారు చేస్తున్న అస్రామ్ ఆలోచనల వెనుక ఎవరి హస్తంవుందో అప్పుడు స్పష్టంగా అర్థం అయింది అతనికి.

బుల్లెట్ చూస్తుండగానే ఆ ప్రదేశాన్ని దాటి అవతలికి దూసుకుపోయింది ఆ కారు.

వెంటనే లేచాడు బుల్లెట్.

"కమాన్ జిమ్మీ డియర్! స్టార్ట్ ది కార్!" అంటూ స్పోర్ట్స్ కారులో కూర్చున్న జిమ్మీని హెచ్చరించి ఆమె పక్కన కూర్చున్నాడు.

ఆలస్యం చేయకుండా కారును స్టార్ట్ చేసి ముందుకి పరుగులు దీయించింది జిమ్మీ.

సరిగ్గా పది నిముషాల తరువాత కనిపించింది నాలుగు రోడ్ల జంక్షన్‌ను దాటి ముందుకు పోతున్న అస్రామ్ కారు... అది తమ దృష్టిపథం నుండి దూరం కాకుండా జాగ్రత్తగా డిస్టెన్స్ మెయిన్‌టెయిన్ చేస్తూ ఆ కారును అనుసరించటం ప్రారంభించింది జిమ్మీ.

ఎంతో దూరం ప్రయాణించలేదు అస్రామ్ కారు.



అల్జీర్ పట్టణానికి యిరవై మైళ్ళ దూరంలో వున్న ఒక చెట్ల తోపులో ప్రవేశించి, దానికి అవతల వున్న ఒక మైదానంలోకి పోయి ఆగింది.

చెట్లతోపుకి యివతలే కారును ఆపించి క్రిందకు దిగాడు బుల్లెట్. జిమ్మీతో పాటు చెట్ల తోపులో ప్రవేశించి ముందుకు వెళ్ళాడు.

అతను మైదానంలో అడుగు పెట్టేసరికే అక్కడ ఆగివున్న ఒక హెలికాప్టర్‌లో ఎక్కాడు అస్రామ్‌ఖాన్, టైగర్‌లు.

నేల మీది యిసుకనూ, రాళ్ళనూ చెల్లాచెదురు చేస్తూ గాలిలోకి లేచి ఏటవాలుగా పక్కకి తిరిగి ఒక దిశలో ఎగురుతూ పోయి చూస్తుండగానే కనుమరుగయిపోయింది.

అసహనంగా తల విదిలించింది జిమ్మీ.

"డామిట్! యింత దూరం అనుసరించి వచ్చి కూడా ప్రయోజనం లేకుండా పోయింది గోపీ! రెండు రోజులుగా మనం పడిన శ్రమ క్షణంలో వృధా అయిపోయింది. అస్రామ్ ఎక్కడికి వెళ్ళాడో తెలుసుకోవటం ఎలా? యిప్పుడు మనకి ఏదీ దారి?" అంది.

చిన్నగా నవ్వాడు బుల్లెట్.

"లేదు డియర్! మన శ్రమ వృధా కాలేదు! అస్రామ్ ఎక్కడికి వెళ్ళాడో మరికాసేపట్లో మనకి తెలియబోతోంది!" అన్నాడు.

ఆశ్చర్యంగా చూసింది అతని ముఖంలోకి జీమ్మీ.

"ఎలా?" అని అడిగింది.

సిగరెట్ వెలిగించుకున్నాడు బుల్లెట్. గట్టిగా దమ్ము లాగుతూ పొగను గాలిలోకి వదులుతూ "అటు చూడు!" అన్నాడు.

అతను చూడమన్న వైపు తల త్రిప్పి చూసిన మరుక్షణంలో చిరునవ్వు ప్రత్యక్షం అయింది జీమ్మీ పెదవుల మీద.

తల ఎత్తి హెలికాప్టర్ వెళ్ళిన వైపే చూస్తూ కనిపించాడు... కారులో అబ్రామ్‌ను, టైగర్‌ను అక్కడికి తీసుకువచ్చిన డ్రెయివర్... హెలికాప్టర్ కనుమరుగయిన తరువాత సిగరెట్ వెలిగించుకుని కారును అనుకొని నుంచున్నాడు అతను.

జీమ్మీతో పాటు నిశ్శబ్దంగా వెనుక నుండి అతన్ని సమీపించాడు బుల్లెట్.

అతని చేతివాటాన్ని చవి చూస్తూనే విలవిల లాడిపోయాడు ఆ డ్రయివరు...

ప్రాణభయంతో తనకు తెలిసిన నిజాలను బయటపెట్టేశాడు.

ఓరాన్ గ్రామానికి యిరవై అయిదు మైళ్ళ దూరంలో ఒక చిట్టడివిని అనుకుని విస్తరించి వున్నాయి డోరియా కొండ గుట్టలు. అక్కడ అన్నిటికంటే ఎత్తుగా వున్న ఒక



కొండ మీద వుందట పురాతన కాలంనాటి ఒక భవంతి. తరచూ అక్కడికి వెళ్ళి వస్తుంటాడట అబ్రామ్.

అతను చెప్పింది శ్రద్ధగా విని తల పంకించాడు బుల్లెట్.

"ఓరాన్ విలేజ్ యిక్కడికి ఎంత దూరం వుంది జీమ్మీ!" అని అడిగాడు.

"నాలుగు వందల మైళ్ళ దూరం వుంటుంది!" అంది జీమ్మీ.

జీమ్మీకి సైగ చేస్తూ ఒకే ఒక దెబ్బలో డ్రయివర్ని స్పృహ తప్పించాడు బుల్లెట్...

అతన్ని అలాగే భుజానికి ఎత్తుకుని, చెట్ల తోపుకి అవతల వున్న స్పోర్ట్స్ కారులోకి చేర్చాడు. ఈలోగా అబ్రామ్‌కారు యింజన్స్ చెడగొట్టి అతని దగ్గరకు వచ్చింది జీమ్మీ!

ఈసారి స్పోర్ట్స్ కారును డ్రయివ్ చేసే బాధ్యతను బుల్లెట్ తీసుకున్నాడు.

కారును స్టార్ట్ చేసి మాగ్జిమమ్ స్పీడ్‌లో ముందుకు పరుగులు దీయంచటం ప్రారంభించాడు. రెండు వందల మైళ్ళ దూరాన్ని అధిగమించిన తరువాత... ఒక నిర్జన ప్రదేశంలో కారును ఆపి, డ్రయివర్ చెవి క్రింది నరాన్ని ఒక దాన్ని ప్రెస్ చేసాడు బుల్లెట్...

చిన్న జర్క్ యిచ్చి కళ్ళు తెరిచాడు డ్రయివర్... ఆ వెంటనే స్పృహ తప్పి తలవాల్చేసాడు.

ఏనుగులు ఎక్కి తొక్కినా నలభై ఎనిమిదిగంటల దాకా అతను స్పృహలోకి రాడని నిశ్చయించుకుని అతన్ని ఆ నిర్జన ప్రదేశంలో వదిలి, ఓరాన్ విలేజ్ వైపు పరుగులు దీయించాడు స్పోర్ట్స్ కారును.

# 17

అస్రామ్ కారు డ్రయివర్ చెప్పిన వివరాలలో ఆవ గింజంత అబద్ధం కూడా లేదని రుజువయింది. చిట్టడివిని దాటిన మరుక్షణంలోనే దర్శనం యిచ్చాయి బుల్లెట్, జిమ్మీలకు డోరియా కొండలు, ఒక కొండ మీద నుండి కనిపించింది శిధిలమయిన కోట.

స్పోర్ట్స్ కారును అడవిలో వదిలి కాలినడకన అక్కడికి చేరారు యిద్దరూ.

''యిప్పుడేం చేద్దాం గోపీ!'' కొండ గుట్టల కేసి చూస్తూ అడిగింది జిమ్మీ.

సమాధానం చెప్పలేదు బుల్లెట్.

సిగరెట్ కాలుస్తూ శరవేగంతో ఆలోచిస్తున్నాడు అతను.

అస్రామ్ లేబొరేటరీస్ వెదుక్కుంటూ చేరవలసిన చోటుకి చేరుకున్నారు తాము యిద్దరూ... యిక ఆ లేబొరేటరీస్‌ని నాశనం చేయటం ఒక్కటే మిగిలి వుంది, ఆ పనిని త్వరగా పూర్తి చేయాలి.



కాలుస్తున్న సిగరెట్‌ను చివరి దమ్ములాగి అవతలికి విసిరేసాడు బుల్లెట్.

''లుక్ జిమ్మీ డియర్! నువ్వు పోయి కారులో కూర్చో! నేను ఆ రాతి కోటలోకి పోయి పని పూర్తి చేసుకుని వస్తాను!'' అన్నాడు.

పెదవులు బిగించి గుర్రుగా అతని ముఖంలోకి చూసింది జిమ్మీ.

''సారీ..! యింత దూరం వచ్చిన తరువాత మా అన్నయ్యను చంపిన వాళ్ళ అంతు తేల్చుకోకుండా యిక్కడే కాలక్షేపం చేయటం యిష్టం లేదు నాకు! నేనూ వస్తాను! కమాన్!'' అంటూ అతనికంటే ముందుగా అడుగులు వేయటం ప్రారంభించింది కొండ గుట్టల కేసి.

జిమ్మీ మొండి పట్టుదలను గురించి అప్పటికే అనుభవం అయింది బుల్లెట్‌కి.

ఆమెకు నచ్చచెప్పటం అంటే కాలాన్ని వృధా చేయటమే అవుతుందని గ్రహించి... మారు మాట్లాడకుండా ఆమెను అనుసరించాడు.

కొండ దిగువున ఎలాంటి కాపలాలేదు...

పైకి ఎక్కటం కూడా పెద్ద కష్టం అనిపించలేదు బుల్లెట్‌కి.

అయినా, జిమ్మీతో పాటు పైకి ఎక్కుతుండగానే అనుమానం ఒకటి వచ్చింది అతనికి.

యింత దూరాన స్థావరం ఏర్పాటు చేసుకున్న అస్రామ్ సెక్యూరిటీని ఎందుకని నిర్లక్ష్యం చేసినట్టు, అతను కొండలు వున్నా ఎలాంటి కాపలా ఏర్పాట్లు చేయకపోవటానికి కారణం ఏమయివుంటుంది?

కాపలా లేదని ఎందుకు అనుకోవాలి?

తమ కంటికి కనిపించిన విధంగా శత్రువులు పొంచి వున్నారేమో? తనలో తానే అనుకున్నాడు బుల్లెట్.

యింకా పూర్తి కాలేదు అతను అనుకోవటం.

ఉన్నట్టుండి బుర బురమంటూ వినిపించటం ప్రారంభించాయి వికృతమయిన శబ్దాలు.

తల ఎత్తి పైకి చూస్తూ ఈడ్చి ముఖం మీద గుద్దినట్టు అదిరిపడ్డాడు బుల్లెట్.

కొండ పై భాగం నుండి వికృతమయిన శబ్దాలను సృష్టిస్తూ వేగంగా దొర్లుకుంటూ వచ్చేస్తున్నాయి పెద్ద పెద్ద బండరాళ్ళు.

వాటి క్రింద పడితే చపాతీల మాదిరి కొండను అంటుకు పోతామన్న ఆలోచన రాగానే అప్రయత్నంగా జలదరించటం ప్రారంభించింది బుల్లెట్ శరీరం.

''గెట్ బేక్ జిమ్మీ... గెట్ బేక్... జంప్ అవుట్ ఫ్రం దేర్!'' అని అరిచి జిమ్మీని హెచ్చరిస్తూ అమిత వేగంతో పక్కకి దూకి, కొండ పగుళ్ళ మధ్య నుండి పెరిగిన ఒక



చెట్టు వెనక బోర్లా పడిపోయాడు బుల్లెట్.

దొర్లుకుంటూ వస్తున్న బండరాళ్ళను అప్పటికే గమనించింది జిమ్మీ.

బుల్లెట్ హెచ్చరిస్తుండగా ఎగిరి ప్రక్కకి దూకింది.

వాళ్ళని దాటుకుంటూ కొండ దిగువకి దొర్లిపోయాయి రాళ్ళు.

అదే సమయంలో నీలిరంగు యూనిఫారాలు ధరించిన గార్డ్‌లు కొందరు బండరాళ్ళ చాటునుంచి యివతలికి వచ్చి రైఫిల్స్‌తో జిమ్మీని చుట్టుముట్టారు.

పైకి లేవబోతున్న బుల్లెట్ తల మీద రైఫిల్‌తో బలంగా కొట్టాడు ఒక గార్డు.

చివ్వుమన్నాయి బుల్లెట్ తలనరాలు.

కనుల ముందర ఇంద్రధనస్సులు ప్రత్యక్షం అవుతున్నట్టు అనిపిస్తుండగా వెంటనే స్పృహ తప్పిపోయింది బుల్లెట్‌కి.

★ ★ ★

''వెల్ మిస్టర్ బుల్లెట్! ఎవరు ఎన్ని ఆటంకాలు కల్పించినా... లక్ష్య పెట్టకుండా నువ్వు యిక్కడికి వస్తావని నాకు తెలుసు! అందుకే నీ కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నాను!''

స్పృహలోకి వచ్చిన బుల్లెట్ బాధగా నొసలు చిట్లిస్తూ కనులు తెరుస్తుండగా ఖంగ్ మంటూ వినవచ్చింది ఒక కంఠం.

ఆ కంఠం టైగర్‌ది* అని గుర్తుపట్టాడు బుల్లెట్.

అతని పక్కన కూర్చుని వున్నాడు ఎర్రగా, ఎత్తుగా వున్న అస్రామ్‌ఖాన్.

''మిస్టర్ టైగర్! నేనంటే నీకు ఎందుకంత భయం?'' అన్నాడు నవ్వుతూ.

ముఖం చిట్లిస్తూ గుర్రుగా చూసాడు అతనివంక టైగర్.

''భయం కాదు! అసహ్యం! నాలాంటి ఎందరో మేధావుల కలలను నాశనం చేసిన దుర్మార్గుడివి నువ్వు. ప్రపంచ దేశాలలో సుస్థిరతను నెలకొల్పటానికి మేము సాగిస్తున్న ప్రయత్నాలను అడుగు అడుగునా కాలరాస్తున్న కిరాతకుడివి...!'' అన్నాడు కసిగా.

బుల్లెట్ ఏదో అనబోతుండగా కల్పించుకున్నాడు అస్రామ్‌ఖాన్.

''మిస్టర్ టైగర్! కిల్ హిమ్... యితన్ని వెంటనే చంపెయ్!'' అన్నాడు.

---

* మిస్టర్ టైగర్‌ని గురించి 'ఎంటర్ ది టైగర్' అనే పుస్తకంలో వివరించబడింది. ఈ పుస్తకం వచ్చే నెలలో విడుదల కాబోతోంది.



తల అడ్డంగా త్రిప్పాడు టైగర్.

''నో! మై డియర్ ఫ్రెండ్! కొన్ని కోట్ల విలువ చేసే ప్రాణం యితనిది... యితన్ని ప్రాణాలతో అప్పగిస్తే అ అయిదువందల కోట్ల అమెరికన్ డాలర్స్‌ని కోబ్రాస్ గాంగ్ నుంచి బహుమతిగా పొందవచ్చు! ఆ ధనంతో మన కార్యక్రమాలను మరింత త్వరగా పూర్తి చేయవచ్చు!'' అన్నాడు.

అస్రామ్‌ఖాన్ యింకేమీ మాట్లాడలేదు.

ఉన్నట్టుండి పక పక నవ్వటం ప్రారంభించాడు బుల్లెట్.

''ఎందుకు... ఎందుకా నవ్వు?'' కనుబొమలు సీరియస్‌గా ముడివేస్తూ అడిగాడు టైగర్.

''నవ్వకుండా ఎలా వుండమంటావు మిస్టర్ టైగర్! అస్రామ్‌ను బుట్టలో వేయగలిగినందుకు నువ్వూ, ఏదో కొన్ని డూప్లికేట్ మందులు తయారు చేయించటం వల్ల అస్రామ్‌ఖాన్ గొప్పవాళ్ళమై పోయామని విర్రవీగుతుంటే నవ్వకుండా వుండలేకపోతున్నాను! ఈ మందుల తయారీ వల్ల మీరు సాధించేదేమిటో నాకు అర్థం కావటం లేదు!'' అన్నాడు నవ్వుతూనే. వింటూనే కోపంతో ఎర్రబడి పోయింది అస్రామ్‌ఖాన్ ముఖం.

పళ్ళు పటపట కొరుకుతూ నిప్పులు చెరుగుతున్నట్టున్న కళ్ళతో సూటిగా అతని ముఖంలోకి చూసాడతను.

''నువ్వు పొరబడుతున్నావు మిస్టర్ బుల్లెట్! నా సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేసి మాట్లాడుతున్నావు. నేను తయారు చేయిస్తున్నవి కొద్దిపాటి మందులు కావు... అల్జీర్స్ పట్టణంలోనే కాక ఈ దేశమంతటా అలజడులను లేవనెత్తే మందులు. నా అంచనా పొరపాటు కాకుండా వుంటే మరో పదిహేను రోజుల తరువాత అంటే దేశాన్ని విప్లవ జ్వాలలు చుట్టుముండతాయి... ప్రజలే తిరుగుబాటు చేసి ప్రభుత్వాన్ని గద్దెదింపటానికి ప్రయత్నిస్తారు... ఆ సమయంలో వెనక నుండి అనుచరులు ప్రభుత్వాన్ని చావు దెబ్బకొడతారు.... నెల రోజుల తరువాత అల్జీరియా దేశాధికారం నా హస్తగతం అవుతుంది... ఈ దేశానికి నేనే సర్వాధికారిని అవుతాను... నా శక్తిని తెలుసుకుని ప్రపంచం మొత్తం నాకు దాసోహం అంటుంది!'' అన్నాడు ఆవేశంగా.

''యింపాజిబుల్!'' అన్నాడు బుల్లెట్ కేర్‌లెస్‌గా.

''సంభవమో అసంభవమో నీ కళ్లతో నువ్వు చూద్దువుగాని... నాతోరా!'' అంటూ టైగర్‌తో పాటుగా లేచి, తన అనుచరులకు ఏదో సైగలు చేసి ఆ హాలు లోంచి బయటకి నడిచాడు అస్రామ్‌ఖాన్.

బ్లూ కలర్ యూనిఫారాలు ధరించిన గార్డులు అరడజను మంది మెషిన్‌గన్స్‌తో కవర్ చేస్తుండగా జిమ్మీతో పాటుగా వాళ్ళని అనుసరిస్తూ బయటకి నడిచాడు బుల్లెట్.



# 18

''చూడు మిస్టర్ బుల్లెట్! ఈ దేశాన్ని హస్తగతం చేసుకోవటం నాకు సాధ్యమో అసాధ్యమో నీ కళ్ళతో నువ్వే చూడు...!'' విశాలమయిన ఫ్యాక్టరీ లోపలికి అడుగుపెడుతూ గర్వంగా అన్నాడు అస్రామ్‌ఖాన్.

చిన్నగా తలపంకిస్తూ చుట్టూ చూసాడు బుల్లెట్.

చూసిన తరువాత అనిపించింది అతనికి అస్రామ్‌ఖాన్ మాటలలో ఆవగింజంత కూడా అతిశయోక్తి లేదని.

హెవీ కెపాసిటీ గల మెషినరీతో నడుపబడుతున్న కెమికల్ ఫ్యాక్టరీ అది... అధునాతనమైన యంత్రాలతో పాటు వందల సంఖ్యల్లో వున్న వర్కర్స్ నిర్విరామంగా పనిచేస్తున్నారు అక్కడ.

తక్కువ ధరలో సామాన్యులకు సంయితం అందుబాటులో వుండే రకరకాల టాబ్లెట్స్... కాప్సూల్స్, ఇంజెక్షన్స్, టానిక్స్ మొదలయిన మెడిసన్స్ తయారు చేయబడుతున్నాయి. అవన్నీ మార్కెట్‌లోకి విడుదలయితే మారణ హోమం తప్పదు... విప్లవం రాకమానదు.

బుల్లెట్ ముఖంలో రంగులు మారుతున్న భావాలను ఓరకంట గమనించి.... గర్వంగా నవ్వుతూ అక్కడ నుండి బుల్లెట్‌ను విశాలమయిన తన లేబొరేటరీలోకి తీసుకుపోయాడు అస్రామ్‌ఖాన్.

ఆ లేబొరేటరీలోకి అడుగుపెడుతూనే మరింత ఆశ్చర్యానికి గురి అయ్యాడు బుల్లెట్.

అత్యంత అధునాతనమయిన ప్రయోగపరికరాలతో నిండి వున్నట్టు బ్రహ్మాండమయిన లేబొరేటరీ అది, మొత్తం పాతిక మంది సైంటిస్ట్‌లు... తమ అసిస్టెంట్‌తో పాటు వంచిన తలల ఎత్తకుండా పని చేస్తున్నారు. ప్రతి ఒరిజినల్ మెడిసన్‌కి డూప్లికేట్ మెడిసన్‌ని రూపొందించటంలో తలమానికం అయి వున్నారు.

రంగు రంగుల అనేక ద్రవాలు, పొడుగాటి గాజు గొట్టాల ద్వారా ప్రవహిస్తూ ఒక్కో పాత్రలో ఒక్కో విధంగా రూపాంతరం చెందుతోంది.

అవే డూప్లికేట్ మెడిసన్స్ తయారీకి మూలాధారం.

"యిప్పుడు చెప్పు మిస్టర్ బుల్లెట్! ఈ దేశాన్ని హస్తగతం చేసుకోవటం నాకు అసాధ్యం అంటావా?" వికృతమయిన చిరునవ్వుతో అడిగాడు అస్రామ్.

"సాధ్యమే! ఈ లేబొరేటరీ ప్రేలిపోకుండా వుంటే!" అందామని నోటి చివరి దాకా వచ్చిన మాటలను ఆఖరి క్షణంలో అతి ప్రయత్నం మీద అదుపు చేసుకున్నాడు బుల్లెట్.

అస్రామ్‌ఖాన్‌ని మాటల్లో పెట్టి దెబ్బతీసే అవకాశం ఏదయినా లభిస్తుందేమోనని డెస్పరేట్‌గా చుట్టూ చూసాడు.



అతడి ఆలోచనలను పసిగట్టి క్రూరంగా నవ్వాడు అస్రామ్‌ఖాన్.

"వృథా ఆలోచనలు మానుకోవటం మంచిది మిస్టర్ బుల్లెట్! నీ గురించి టైగర్ నాతో అంతా చెప్పాడు. ఆవేశంతో నీతో ముఖాముఖీ తలపడి అతను గతంలో చేసిన పొరపాటు నేను చేయను...

మరో యిరవై నాలుగు గంటల్లో కోబ్రాస్ గాంగ్ ప్రతనిధులను యిక్కడికి రప్పించి, వాళ్ళకు నిన్ను సజీవంగా అప్పగించి చేతులు దులుపుకుంటాను...

అంతవరకూ నీ ప్రియురాలు జిమ్మీతో పాటు రెస్ట్ తీసుకో! అంటూ కనుసైగలతో గార్డులను హెచ్చరించి, టైగర్‌తో పాటు అక్కడి నుండి అవతలికి వెళ్ళిపోయాడు.

రెప్పవాల్చకుండా చూపులన్నీ తల మీదనే కేంద్రీకరించి మెషిన్ గన్స్‌తో కవర్ చేస్తున్న గార్డ్‌ల బారినుండి తప్పించుకోవటం ఎలాగో అర్థం కాలేదు బుల్లెట్‌కి.

"మూవ్...!" మెషిన్ గన్ బేరల్ వెనుక నుండి అతని వెన్ను మీద పొడుస్తూ హెచ్చరించాడు ఒక గార్డ్.

ఏదో ఒకటి చేసి ఆ గార్డ్‌ల కాన్సన్‌ట్రేషన్ డైవర్ట్ చేసేందుకు తగిన ఉపాయాన్ని గురించి ఆలోచిస్తూ జిమ్మీతో పాటు బయటకి నడిచాడు బుల్లెట్.

సరిగ్గా అయిదు నిముషాల తరువాత విశాలమయిన కారిడార్ గుండా నడుస్తుండగా వచ్చింది..

బుల్లెట్‌కి మెరుపులాంటి ఆలోచన ఒకటి.

ఆలస్యం చేయకుండా తన ఆలోచనను ఆచరణలో పెట్టేసాడు అతను.

ముందుకు నడుస్తూనే కను చివరల నుండి జిమ్మీ వైపు చూసి ఏవో సైగలు చేసాడు బుల్లెట్.

ఆ సైగలను అర్థం చేసుకుంటూనే... కెవ్వున అరిచింది జిమ్మీ... భరించలేని నొప్పితో బాధపడిపోతున్నట్టు గుండెలను రెండు చేతులతో అదుముకుంటూ నేలమీద పడి విలవిల కొట్టుకోవటం ప్రారంభించింది.

ఆ గార్డ్‌ల కాన్‌సన్‌ట్రేషన్ డైవర్ట్ చేయటానికి బుల్లెట్ వేసిన ఎత్తు సక్సెస్ అయింది.

జిమ్మీ అరుపు వింటూనే కంగారు పడిపోయారు ఆ గార్డ్‌లు.

అడుగులు ముందుకు వేయటం మాని "ఏం జరిగింది... ఈమెకు ఏమయింది?" అని ఒకరినొకరు ప్రశ్నించుకుంటూ ఆమె చుట్టూ చేరిపోయారు.

"నేను చెబుతాను బ్రదర్! ఆమె ఎందుకలా పడిపోయిందో నేను వివరిస్తాను!" అన్నాడు బుల్లెట్.

అప్పుడు గుర్తువచ్చింది ఆ గార్డ్‌లకు అతన్ని గురించి మరిచిపోయామన్న సంగతి.



గుర్తు వచ్చిన మరుక్షణమే చివ్వున అతని కేసి తిరిగారు మెషిన్ గన్స్‌తో కవర్ చేసేందుకు.

మెరుపులా కదిలాడు బుల్లెట్.

పిడికిళ్ళు బిగించి బలంగా గుద్దాడు యిద్దరి ముఖాల మీద.

వెర్రిగా అరిచారు ఆ యిద్దరూ. చేతులలోని మెషిన్ గన్స్ జారిపోతుండగా వెనక్కి తూలి వెల్లకిలా పడిపోయారు.

గాభరా పడుతూ మెషిన్ గన్స్ ఎయిమ్ చేయబోయారు మిగతా నలుగురూ.

వారి ప్రయత్నం నెరవేరక ముందే పాదాలను నేలకు తన్ని మెరుపులా లేచి నిలబడింది జిమ్మీ... అదే వేగంతో బలంగా పొడిచింది యిద్దరి ముఖాల మీద.

ఈలోగా మిగతా యిద్దర్నీ పడగొట్టి ఒక మెషన్ గన్‌ని స్వాధీనం చేసుకున్నాడు బుల్లెట్.

'గెట్ రెడీ జిమ్మీ డియర్! దయా దాక్షిణ్యాలను గురించి మరిచిపో... దారుణంగా చంపబడిన ఫాజిల్ చావును గుర్తు చేసుకో... ఎదురుపడిన వాళ్ళను ఏరిపారెయ్...!" అంటూ మెషిన్ గన్ ఫైరింగ్ ఓపెన్ చేసాడు.

దడ్... దడ్... దడ్... మంటూ వికృతంగా గర్జించింది అతని చేతులలోని మెషిన్ గన్.

హృదయ విదారకంగా అరుస్తూ నేలకు ఒరిగిపోయారు ఆ గార్డ్‌లు. రక్తపు మడుగలలో పడి గిలగిల తన్నుకుంటూ ప్రాణాలు వదిలేసారు.

''కమాన్ జిమ్మీ! ఐ వాంట్ సమ్ ఎవ్యూని యేషన్...!'' అంటూ ఒక దిశలో పరుగు దీసాడు బుల్లెట్.

క్రింద పడి వున్న మెషీన్ గన్‌ని ఒక దానిని అందుకుని, మరో దిశలో ముందుకు పరుగులు దీసింది జిమ్మీ.... ఎదురుపడిన గార్డ్‌లను ఎదురుపడినట్టే మెషీన్ గన్‌తో నేల కూలుస్తూ ఎవ్యూనియేషన్ స్టాల్ వుంచిన గదికోసం అన్వేషించటం ప్రారంభించింది.

# 19

''తప్పించుకున్నారు... శత్రువులు తప్పించుకున్నారు! చంపండి! ఆ దుర్మార్గుల్ని కాల్చి చంపండి! అతన్ని శవంగా మార్చిన వాళ్ళకి విలువయిన బహుమతులు యిస్తాను!''

జిమ్మీ మొదలు పెట్టిన మారణ కాండ స్థావరంలో విపరీతమయిన అలజడినీ, బీభత్సాన్ని సృష్టిస్తుండగా పిచ్చిపట్టినట్టు అరుస్తూ లౌడ్ స్పీకర్‌లో అనౌన్స్ చేయటం ప్రారంభించాడు అస్రామ్‌ఖాన్.

రకరకాల ఆయుధాలతో కారిడార్స్‌లో పరుగులు దీస్తూ బుల్లెట్, జిమ్మీల కోసం అన్వేషించటం ప్రారంభించారు అస్రామ్‌ఖాన్ అనుచరులు.



అదే సమయంలో లేబొరేటరీలో అడుగుపెట్టాడు బుల్లెట్.

''సారీ జెంటిల్మెన్! లేబొరేటరీని నాశనం చేయ బోతున్నాను... ప్రాణాల మీద ఆశ వుంటే వెంటనే బయటకి రండి! నాతో సహకరించి, మీ ప్రాణాలు కాపాడుకోండి!'' అంటూ అనౌన్స్ చేసాడు.

చివ్వున వెనుదిరిగారు యిద్దరు సైంటిస్ట్‌లు.

''మైగాడ్... నువ్వా! నువ్వెలా వచ్చావు యిక్కడికి!... అవుట్.... గెట్ అవుట్!'' అని అరుస్తూ గాజు జాడీ నొకదాన్ని అందుకుని... పొగలు వెలువరిస్తున్న యాసిడ్‌ని బుల్లెట్ మీదకి విసిరాడు ఒక సైంటిస్ట్.

అతని ప్రయత్నాన్ని గమనిస్తూనే పక్కకి దూకబోయాడు బుల్లెట్.

అరక్షణం ఆలస్యం జరిగిపోయింది.

అప్పటికే కొంత యాసిడ్ అతని భుజం మీద పడింది.

భగ్గున మండింది బుల్లెట్ భుజం.

ఎర్రగా కాల్చిన యినుపచువ్వతో పొడిచినట్టు బొబ్బలెక్కిపోయింది భుజం మీది చర్మం. అమిత వేగంతో అతని చర్మాన్ని కరిగించటం ప్రారంభించింది యాసిడ్.

చిక్కటి రక్తం సుడులు తిరుగుతూ వెలుపలికి తన్నుకు రావటం ప్రారంభించింది భుజం నుండి.

''లేబొరేటరీని నాశనం చేయటానికి వచ్చాడు ఆ దుర్మార్గుడు! ... కిల్‌హిమ్! యాసిడ్ పోసి మాడ్చి మసి చేయండి అతన్ని!... తన సహచర సైంటిస్ట్‌లను హెచ్చరిస్తూ మరో గాజుజాడీని అందుకోబోయాడు ఆ సైంటిస్ట్.

అందుకునే అవకాశాన్ని అతనికి వదిలిపెట్టలేదు బుల్లెట్.

బాధను పంటి బిగువున భరిస్తూ... మెషిన్ గన్‌కి పని కల్పించాడు.

దడ్... దడ్... దడ్.. మంటూ భయంకరంగా గర్జించటం ప్రారంభించింది మెషిన్‌గన్... తోరణంలా ఒక దాని వెనుక ఒకటి దూసుకుంటూ పోయాయి గుళ్ళు.

బుల్లెట్ మీదికి దండెత్తబోతున్న సైంటిస్ట్‌లు అందరూ హృదయ విదారకమయిన ఆర్తనాదాలను వెలువరిస్తూ.... నేలకూపోయారు.

సరిగ్గా మరో పదినిముషాలు తరువాత సర్వనాశనం అయిపోయింది లాబొరేటరీ... ఎర్రటి మంటలు నాల్కలు విరజాస్తూ ధ్వంసం చేయటం ప్రారంభించాయి లాబ్‌లో వున్న ఫర్నీచర్‌ని. బయటకి వచ్చిన బుల్లెట్‌కి ఒక కారిడార్ మలుపులో ఎదురయింది జిమ్మీ.

''జిమ్మీ! నువ్వు పోయి స్థావరం మొత్తాన్ని నేలమట్టం చేసేందుకు ఏర్పాటు చెయ్యి! టైగర్, అస్రామ్‌ఖాన్‌ల



సంగతి నేను చూస్తాను!'' అంటూ ఆమెను హెచ్చరించి, అవతలికి పోబోతూ ఆమె జేబుల వంక చూసాడు బుల్లెట్.

ఎమ్యూనియేషన్ గదిలో నుండి సొంతం చేసుకున్న గ్రనేడ్లు కిక్కిరిసివున్నాయి. ఆమె జేబుల నిండా, భుజానికి వ్రేలాడుతున్న మరో సంచి నిండుగా వున్నాయి గ్రనేడ్లు.

ఆమె మార్షల్ ఆర్ట్స్ తెలిసిన ఫైటింగ్ లేడీ మాత్రమే కాదు...

శత్రువులు పాలిట డేంజర్ లేడీ..

ఆమె ప్రవహాదానికే ప్రవహాదం అనుకుంటూ అస్రామ్‌ఖాన్‌ని వెదుకుతూ పరుగుదీసాడు బుల్లెట్.

వరస పెట్టి బాంబులను విసురుతూ స్థావరంలోని ఒక్కొక్క గదినే విధ్వంసం చేయటం ప్రారంభించింది జిమ్మీ. బుల్లెట్ చెవులు చిల్లులు పడేలా బాంబు ప్రేలుళ్ళు వినవస్తూనే వున్నాయి.

టైగర్‌గానీ, అస్రామ్ గానీ స్థావరంలో ఎక్కడా కనిపించలేదు. స్థావరం అంతటా తిరుగుతున్న బుల్లెట్‌కి ఉన్నట్టుండి గుర్తువచ్చింది హెలికాప్టర్.

వెంటనే స్థావరంలోంచి బయట పడికొండ గుట్ట మీదకి చేరుకున్నాడు అతను.

కనులు చికిలించుకుని చుట్టూ చూసిన అతనికి కొండదిగి రాళ్ళ గుట్టల మధ్యగా పరుగులు తీస్తూ కనిపించారు టైగర్, అస్రామ్‌ఖాన్‌లు.

మెషిన్‌గన్‌తో పాటు కొండ మీద నుండి జర్రున జారుతూ క్రిందకి చేరుకున్నాడు బుల్లెట్. పాదాలు నేలను తాకిన మరుక్షణంలో ఆ యుద్ధర్నీ వెంటాడటం ప్రారంభించాడు.

రెండు ఫర్లాంగుల దూరం పరుగుదీసిన తరువాత... ఒక చోట విస్తరించి వున్న గుబురు పొదల మధ్యన వున్న హెలికాప్టర్ అతని దృష్టిని ఆకర్షించింది.

అతను ఆ ప్రదేశాన్ని సమీపిస్తుండగా ధన్... ధన్... మంటూ వినిపించాయి రివాల్వర్ మ్రోతలు... ఆ వెంటనే వచ్చింది హృదయ విదారకమయిన ఆర్తనాదం.

ఏం జరిగిందో వూహించటానికి ప్రయత్నిస్తూ ఆ ప్రదేశానికి చేరుకున్న బుల్లెట్‌కి కనిపించాడు. రక్తపు మడుగులో విల విల తన్నుకుంటున్న అస్రామ్‌ఖాన్, సరిగ్గా అప్పుడే గాలిలోకి లేస్తూ కనిపించింది టైగర్ ఎక్కిన హెలికాప్టర్.

తన పథకం సర్వనాశనం అయిందని గ్రహించి పలాయనం చిత్తగిస్తున్నాడు టైగర్... అస్రామ్ అవసరం యిక తనకు లేదని గ్రహించి నిర్దాక్షిణ్యంగా అతన్ని వదిలించు కున్నాడు టైగర్.

పిశాచిలా వికృతంగా నవ్వుతూ హెలికాప్టర్‌లో నుండి బుల్లెట్ మీద రివాల్వర్ ప్రయోగించటం ప్రారంభించాడు టైగర్.



దూసుకు వస్తున్న గుళ్ళ బారి నుండి తప్పించుకుంటూ మెషిన్‌గన్‌ని అవతలికి విసిరేసాడు బుల్లెట్.

ఫాంటు బెల్టు పొరల మధ్య నుండి బయటకి తీసాడు ఒక మెటల్ డిస్క్‌ని... దాని మధ్యన వున్న బుడిపెను గట్టిగా అదిమి, శక్తినంతా చేతిలో కేంద్రీకరించుకుని బలంగా విసిరాడు ఆ డిస్క్‌ని హెలికాప్టర్ కేసి.

సుదర్శన చక్రంలా గిర్రున తిరుగుతూ గాలిని చీల్చుకుంటూ సూటిగా పోయి హెలికాప్టర్‌లో పడింది ఆ డిస్క్.

తుక్కు తుక్కయిపోయింది హెలికాప్టర్. టైగర్, హెలికాప్టర్ పైలెట్‌లు వెలువరించిన హృదయం విదారకమయిన ఆర్తనాదాలు ఆ శబ్దాలతో పాటు కలిసి దారుణంగా ప్రతిధ్వనించాయి.

చిన్నగా నిట్టూరుస్తూ వెనుదిరిగాడు బుల్లెట్.

అదే సమయంలో ప్రళయ భీకర ధన్వులతో ప్రకంపించిపోయాయి పరిసరాలు.

ఆందోళన పడుతూ ఒక పొదచాటుకు దూకి, బోర్లా పడుకుని స్థావరం వున్న కొండ వైపు దృష్టి సారించాడు బుల్లెట్.

లావాను విరజిమ్ముతూ అగ్ని పర్వతంలా కనిపించింది ఆ కొండ. పురాతన రాజకోట నామరూపాలు లేకుండా

పోయింది. అతను చూస్తుండగానే నేలమట్టం అయిపోయింది.

'సందేహం లేదు... యిదంతా ఆ డేంజర్ లేడీ చేసిన పనే! యింతకూ ఏమయింది జిమ్మీ!' తనలో తానే అనుకుంటూ పొదల చాటునుండి లేచి కొండకేసి పరుగుదీసాడు బుల్లెట్.

అరఫర్లాంగ్ దూరాన్ని కూడా అధిగమించకముందే ఎదురయింది జిమ్మీ... నల్లబడిపోయిన ముఖంతో, మట్టి కొట్టుకుపోయిన దుస్తులతో నిజంగానే డెవిల్‌లా కనిపించింది ఆ డేంజర్ లేడీ... బుల్లెట్‌ను గమనిస్తూనే సుడిగాలిలా దూసుకువచ్చి అతన్ని చుట్టేసింది బలంగా.

ఆమె తన ముఖం మీద అదే పనిగా కురిపిస్తున్న ముద్దుల వర్షంలో తడిసి ముద్దయిపోయాడు సీక్రెట్ ఏజెంట్ మిస్టర్ బుల్లెట్.

# THE END


ఈ నవలతో విడుదలలు...

1. ఫైనల్ ఫైట్
రచన : పానుగంటి
2. బ్లూ - బుల్స్ &
3. డ్రగ్ డెవిల్స్
రచన: భువనచంద్ర
4. ముద్దుల మరదలు
రచన: శివకుమార్
5. మహేంద్రజాలం
రచన: కిరణ్‌కుమారి
6. భూతాల రాజు - ప్రేతాల రాణి
రచన: శ్రీపతి దత్తాత్రేయ శర్మ
7. మంత్రసిద్ధుడు - ప్రళయ రుద్రుడు
రచన: శీతంరాజు

వివరాలకు:

విజయలక్ష్మి పబ్లికేషన్స్

36, రైల్వేబార్డర్ రోడ్, కోడంబాకం, మద్రాసు-24